

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 276 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, జనవరి, 8, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## ప్రణబ్ సమాధి స్థలానికి కేంద్రం ఆమోదం



### మోదీకి షర్మిష్ట కృతజ్ఞతలు

న్యూఢిల్లీ,,జనవరి,07: దివంగత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ సమాధి ఏర్పాటుకు అవసరమైన స్థలం కేటాయింపునకు కేంద్రం మంగళవారంనాడు ఆమోదం తెలిపింది. ఇందుకోసం రాజ్‌ఘాట్ ఆవరణలోని 'రాష్ట్రీయ స్మృతి' కాంప్లెక్స్‌లో ఒక స్థలాన్ని కేటాయించింది. కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ప్రణబ్ ముఖర్జీ కుమార్తె షర్మిష్ట ముఖర్జీ సంతోషం వ్యక్తం చేశారు. ప్రణబ్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ గౌరవాన్ని చాటుకున్నారని ప్రశంసించారబాబా (ప్రణబ్) స్మారకం ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి గాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాను. స్వయంగా మేము కోరకపోయినా ఆయన స్మారకం ఏర్పాటు చేయా లనే ఆలోచన చేయడం ఆయన పట్ల ఉన్న గౌరవాన్ని చాటుతుంది.

## కేటీఆర్‌కు షాక్‌ల మీద షాక్‌లు..

**కెటిఆర్ హద్దులు దాటారు - నిధుల దుర్వినియోగం కూడా జరిగింది - హైకోర్టు**

**హైదరాబాద్, జనవరి,07, తెలంగాణ పత్రిక :** ఈ ఫార్ములా కార్ రేస్ వ్యవహారంలో హెచ్ఎండిఎ పరిధికి మించి డబ్బు బదిలీ చేసిందని హైకోర్టు అభిప్రాయపడింది.. కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ జరగాలని హైకోర్టు సూచించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేసిన నేపథ్యంలో జడ్జి లక్ష్మణ్ తన ఆర్డర్ కాపీలో సంచలన అంశాలు ప్రస్తావించారు. కేటీఆర్ ఆదేశాలతోనే చెల్లింపులు జరిగాయని అంటున్నారని, చెల్లింపులతో ఎవరు లబ్ధి పొందారో తెలియాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు తగిన సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుపై ఏసీబీ ఆధారాలు సేకరించాలని, ఫార్ములా ఈ-రేస్ కేసులో మేం ఇప్పుడే జోక్యం చేసుకోమని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఈ-రేస్ వ్యవహారంలో ఏం జరిగిందో దర్యాప్తులో తేలుతుందని, ఈ తీర్పు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌కు మాత్రమే వర్తిస్తుం



దనిహైకోర్టు వెల్లడించింది.లావాదేవీలపై విచారణజరగాలి కేటీఆర్ ఆదేశాలతోనే బదిలీ జరిగిందంటున్నారు.చెల్లింపులతో ఎవరు లబ్ధి పొందారన్నది తెలియాలి ఒప్పంద సంస్థలకే లబ్ధి చేకూర్చారు ఎఫ్ఐర్ను కొట్టేసేది కొన్నిసంద ర్భాల్లోనేదర్యాప్తు అన్యాయంగా ఉంటేనే అది సాధ్యం పోలీస్ అధికారాలను హరిం చలేం ఏసీబీ ఆరోపణలపై మేం విచారణ చేయాలనుకోవడం లేదు. ప్రజా ధనానికి మంత్రులు ట్రస్టీలుగా పనిచేయరన్న కేటీఆర్ న్యాయవాది తీవ్రంగా విభేదించిన ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వ ఆస్తులకు మంత్రులు బాధ్యులుగా ఉండాలని వ్యాఖ్య పలు కేసుల్లో సుప్రీమ్ తీర్పులను పేర్కొన్నన్యాయమూర్తి ఉత్తమ పాలన అందించే బాధ్యత మంత్రిపైనే ఉంటుందని స్పష్టీకరణనాట్టు అరెస్ట్ ఉత్తర్వులు కోరిన కేటీఆర్ న్యాయవాది ఈ సమయంలో అలాంటి ఉత్తర్వులివ్వలేమన్న హైకోర్టు

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన ఈసీ




న్యూఢిల్లీ,,జనవరి,07: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు -2025 షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో ఎన్నికలను నిర్వహించనున్నట్టు తెలిపింది. ఫలితాలు ఫిబ్రవరి 8న వెలువడుతాయని పేర్కొంది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆ వివరాలను వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడు తుంది. జనవరి 17వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 18న నామినేషన్ల పరిశీలనఉంటుంది, 20వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. ఢిల్లీలో 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారని, వీరిలో 83.49 లక్షల పురుష ఓటర్లు, 71.74 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, ఐదోసారి ఓటింగ్‌లో పాల్గొంటున్న వారు 2.08 లక్షల మంది ఉన్నారని చెప్పారు. 25.89 లక్షల మంది యువ ఓటర్లు (20-29) ఉన్నట్టు తెలిపారు. ఢిల్లీలో13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిర్దిష్ట గ్రూపులను టార్గెట్ చేసుకుని ఓటర్ల జాబితాలో వారి పేర్లు తొలగించడం, కొందరి పేర్లు చేర్చడం జరిగిందని కొందరు (రాజకీయ పార్టీలు) చేస్తున్న దుష్ప్రచారాన్ని రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు.

## మరో ఇద్దరు చిన్నారులకు పాజిటివ్..!

**భారత్‌లో క్రమంగా పెరుగుతున్న హెచ్ఎమ్‌పీవీ కేసులు..?**

న్యూఢిల్లీ,,జనవరి,07: చైనాలో వేగంగా వ్యాపిస్తున్న హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ కేసులు భారత్‌లోనూ క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే కర్ణాటక రాజధాని బెంగళూరులో రెండు, అహ్మదాబాద్‌లో ఒకటి, చెన్నైలో మరో రెండు కేసులు వెలుగు చేసిన విషయం తెలిసిందే. తాజాగా



మహారాష్ట్ర నాగ్‌పూర్ లో మరో రెండు కేసులు నమోదయ్యాయి. ఏడు, 14 ఏళ్ల చిన్నారులకు హెచ్ఎమ్‌పీవీ పాజిటివ్‌గా తేలింది. జనవరి 3వ తేదీన చిన్నారులకు జ్వరం, దగ్గు రావడంతో నగరంలోని రాందాస్‌పే ట్‌లో గల ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షలు నిర్వహించగా.. ఇద్దరికీ హెచ్ఎమ్‌పీవీ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. ప్రస్తుతం ఆ ఇద్దరు పిల్లలకు ఆసుపత్రిలోని ప్రత్యేక వార్డులో చికిత్స అందిస్తున్నారు. తాజా కేసులతో కలిపి భారత్‌లో మొత్తం హెచ్ఎమ్‌పీవీ కేసుల సంఖ్య ఏడుకు పెరిగింది. ఈ ఏడు పాజిటివ్ కేసుల్లో బాధితులంతా చిన్నారులే కావడం గమనార్హం. దీంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. హెచ్ఎంపీవీ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఎదురయ్యే వైద్యపరమైన సవాళ్లను ఎదుర్కొనేం దుకు సిద్ధంగా ఉండేందుకు కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ ప్రభుత్వాలు సోమవారం మార్గదర్శకాలను జారీ చేశాయి.

## టిబెట్‌ను వణికించిన భారీ భూకంపం..

**100 మందికిపైగా మృతి..**

న్యూఢిల్లీ,,జనవరి,07: హిమాలయ దేశం నేపాల్‌ను వరుస భూకంపాలు వణికించాయి. మంగళవారం ఉదయం 7.1తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. ఆ తర్వాత స్వల్ప తీవ్రతతో మరో రెండుసార్లు ప్రకంపణలు వచ్చాయి. టిబెట్ కేంద్రంగా సంభవించిన ఈ భూకంపం ధాటికి భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. నేపాల్‌తోపాటు చైనా, భారత్‌లోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఈ భూకంపం ధాటికి కనీసం 100 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియాను ఊటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. అదే సంఖ్యలో ప్రజలు గాయపడినట్లు పేర్కొంది.చైనాకు చెందిన మానిటరింగ్ ఏజెన్సీ మాత్రం భూకంప తీవ్రతను 6.8గా పేర్కొన్నది. టిబెల్ రాజధాని లాసాకు సుమారు 380 కిలోమీటర్ల దూరంలో భూమి కంపించినట్లు తెలుస్తోంది. టిబెట్‌లో రెండో అతిపెద్ద నగరమైన షిజాంగ్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది.






## అడవి తల్లి వద్ద ఆదివాసులకు అవమానం..!

- గిరిజన ఇలవేల్పుల తల్లి ఆలయానికి చైర్మన్ గిరిజనేతరులా ?
- ప్రభుత్వం పరుచుకున్న ఆలయంలో అడవి బిడ్డలకు దక్కని చోటు!
- చట్టాలు తెలిసిన వారే తూట్లు పొడుస్తున్నారంటూ హేతువులు
- ఏళ్ల తరబడి ఏజెన్సీలోని గిరిజనులకు దక్కని గౌరవాలు
- కమిటీలు నియమించటంపై ఆగ్రహిస్తున్న ఆదివాస బిడ్డలు
- తక్షణమే రద్దు చేయాలంటూ నిరసన తెలుపుతున్న వైనం
- పిసా చట్టం 1/70 యాక్టును సైతం గౌరవించని ప్రజాప్రతినిధులు

**అశ్వారావుపేట టౌన్ జనవరి 7 (తెలంగాణ పత్రిక)** తెలంగాణ రాష్ట్రంలో ఏళ్ల తరబడి ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధికి దూరంగా నివసిస్తున్న గిరిజనులకు అన్ని రకాలుగా ఇబ్బందులు గురవుతూనే ఉన్నారు. ఎస్టీ రిజర్వేషన్ అయిన ప్రజాప్రతినిధులు ఎస్టీ వారు అయినప్పటికీ రాజకీయాలకు కట్టుబడి ఉండటమే తప్ప గిరిజనులకు మేలు చేసిన సందర్భంగా కనిపించిన దాఖలాలు లేవు. పేరుకే గిరిజన బిడ్డలు అభివృద్ధికి మాత్రం ఆబట్టి దూరం ఉన్నట్లు వారు ప్రతి సందర్భంలోనూ వెనకబడి ఉంటారన్నదే నగ్న సత్యం. అటువంటి సందర్భాలలో ఏజెన్సీ ప్రాంతాల్లో అడవులలో వెలిసిన ఆలయాలను ప్రభుత్వం గుర్తింపు పొందినప్పటికీ సంతోషపడుతున్న అడవి బిడ్డలకు ఆలయాల నియమకాలలో అవమానాలు ఎదురవుతున్నాయి. దీనికి ఏజెన్సీ ప్రాంతంలో వాల్టా చట్టం మరియు 1/70యాక్టు కు సైతం తూట్లు పొడుస్తున్నారన్నది ఆలయ కమిటీ నియమకాలలో తేటతెలమవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల పరిధిలోని వినాయక పురం సమీపంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవస్థానం నందు శ్రీయుత కమిషనర్ దేవాదాయ శాఖ హైదరాబాద్ వారు ఈనెల ఆరవ తారీకు కమిటీ నియమించటం అందరికి తెలిసిన విషయమే ఇటువంటి కమిటీలోని గిరిజనేతరాల ను నియమించటంపై అశ్వరావుపేట మరియు దమ్మపేట మండలాలకు చెందిన తుడుం దెబ్బ సభ్యులు నూతన కమిటీని వెంటనే రద్దు చేయాలంటూ అశ్వరావుపేట మండలంలోని వినాయకపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఆలయం సమీపంలో నిరసనలు చేయటం మండలంలో చర్చిని యంసంగా మారింది. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గిరిజన బిడ్డ అయి ఉన్నప్పటికీ కమిటీలోని ఏ ఒక్క వ్యక్తిని సైతం కమిటీ మెంబర్ గా తీసుకో పోవడం దురదృష్టకరంగా ఉందని

ఈ కమిటీని నియమించే ముందు స్థానిక గిరిజన బిడ్డల వద్ద నుండి ఎలాంటి నిర్ణయాలను సేకరించలేదని నచ్చిన రీతిలో ఇష్టానుసారంగా కమిటీని నియమించడం జరిగిందని ఇటువంటి కమిటీ కేవలం పదవి అలంకరణ ప్రయాణానికి మాత్రమే ఉంటుందని తుడుం దెబ్బ నాయకులు హెచ్చరించడం జరిగింది. నిజానికి ఆలయం సంరక్షణ అంతా కార్యనిర్వహణ అధికారి అయిన సూర్య ప్రకాష్ రావు నిర్వహించడం జరుగుతున్న మాట వాస్తవమేనని ఏజెన్సీలోని అడవి బిడ్డల విలువేల్పుల తల్లి అయిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారు ఆలయాన్ని గిరిజనేతరుల చేతుల్లో పెట్టడం దురదృష్టకరంగా మారిందంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రాతినిత్యం ఊహిస్తున్న ప్రజాప్రతినిధి తక్షణమే స్పందించాలని ఆలయ పై ఏర్పాటు చేసిన కమిటీని వెంటనే రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టాలని మండల తుడుం దెబ్బ నాయకులు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండలం దమ్మపేట మండల తుడుం దెబ్బ నాయకులు పాల్గొన్నారు



## వేములవాడ: ప్రైవేట్ ఆసుపత్రిలో తనిఖీలు చేపట్టిన జిల్లా వైద్యాధికారి



వేములవాడ, డిసెంబర్ 07తెలంగాణ దినపత్రిక :రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని చాణక్య నర్సింగ్ హోమ్లో జిల్లా ఇన్చార్జి వైద్యాధికారి రజిత, వేములవాడ పట్టణ సీఐ శ్రీనివాస్ మంగళవారం తనిఖీలు చేపట్టారు. హాస్పిటల్ లోని అన్ని విభాగాలను పరిశీలించారు. హాస్పిటల్లో సరైన వసతులు లేవని నిర్వాహకులపై అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉందని అధికారులు పేర్కొనడం తో నిర్వాహకులు ఆందోళనకు గురయ్యారు.

## వేములవాడ: అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపిన బీఆర్ఎస్ నేతలు



వేములవాడ, డిసెంబర్ 07తెలంగాణ దినపత్రిక :వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నేతలు మంగళవారం అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. నేతలు ఏనుగు మనోహర్ రెడ్డి, నిమ్మశెట్టి విజయ్ లు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దొంగ హామీలతో గద్దెనెక్కారని మండ పడ్డారు. రైతులను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## లక్ష డబ్బులు వెయ్యి గొంతులు మహా ప్రదర్శన విజయవంతం చేయాలి



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 07 :ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి7న లక్ష డబ్బులు వెయ్యి గొంతులు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కవులు,రచయితలు, కళాకారులు,గాయకులు,డప్పు కళాకారులు,మేధావులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు ఈ సభకు హుజూర్ నగర్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేరీగా మట్టపల్లి ఆధ్వర్యంలో బయలుదేరిన ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మార్పీఎస్అనుబంధ సంఘ నాయకులు ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ,ఎంజెఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ,హుజూర్ నగర్ నియోజకవర్గం ఎంజెఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ మాదిగ తదితరులు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మర్రి నిరంజన్ రెడ్డి



ఆదిభట్ల మున్సిపాలిటీ జనవరి 07 (తెలంగాణ పత్రిక): –ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో సుమారు 75 లక్షల రూపాయలతో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్డు పనులను ఆదిభట్ల మున్సిపాలిటీ ఛైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పరిశీలించారు.నాణ్యతను పాటించాలని అధికారులను కోరారు,అభివృద్ధి లక్ష్యంగా అనునిత్యం శ్రమిస్తూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కష్టపడుతూ సత్వరమే సమస్యలను పరిష్కరిస్తున్న ఆదిభట్ల మున్సిపాలిటీ ఛైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆధిపత్య పోరుకై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గీయుల ఘర్షణ..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 07నిజామాబాద్ పార్లమెంట్ కార్యకర్తల సమీక్ష సమావేశంలో జగిత్యాల నియోజకవర్గ కార్యకర్తలు మాట మాట అనుకోని నెట్టుకోవడంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రసంగంలో ఎమ్మెల్యే సంజయ్ కండువా కప్పుకోలేని అనడంతో ఆగ్రహించిన సంజయ్ వర్గీయులు జీవన్ రెడ్డి ప్రసంగం అనంతరం బయటకు వచ్చి ఎమ్మెల్యే అనుచరులతో గొడవపడ్డారు. ఈ వివాదాన్ని గమనించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ తమ కార్యకర్తలను శాంతింపజేసి సభ హాల్లోకి తీసుకెళ్లింది.

# బదంగ్ పేట్ 28వ డివిజన్ లోని కాలనీల్లో డ్రైనేజ్ సమస్యలపై సూర్ణగంటి అర్జున్ చర్యలు





తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో :బదంగ్ పేట్ 28వ డివిజన్ లోని శ్రీకృష్ణ కాలనీ, మాతృశ్రీ నగర్ కాలనీ, జనప్రియ కాలనీ లో మిగిలిన డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించేందుకు బదంగ్ పేట్ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ కాలనీవాసులను అడిగి తెలుసుకొని, కావలసిన బడ్జెట్ ఎస్టిమేట్ ని సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, "అడుగని అభివృద్ధి కార్యక్ర మాలు చేస్తున్న కార్పొరేటర్ ఉండడం మాకు ఎంతో అదృష్టం. వారి సేవ లను ఎల్లప్పుడూ మేము కచ్చితంగా మద్దతిస్తాం'' అని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, ఆమడపురం రాజు గౌడ్ గిరి, ఫరీద్, శేఖర్, రవి కాంత్ రెడ్డి, ప్రసాద్, అనిల్, శర్మ, సాయి తేజ, గోపాల్, చారి మరియు ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ చర్యలు, కాలనీల్లో మిగిలిన డ్రైనేజ్ సమస్యలను తీర్చేందుకు మౌలిక వసతులను అందించే కీలక అడుగులు వేయడమే కాకుండా, స్థానిక ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు అనుకూలంగా మారనున్నాయి.

## షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

### - చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో "శ్రీను నాయక్" ఫిర్యాదు- సీఐ విజయ్ కుమార్ కు ఫిర్యాదు పత్రం అందజేత

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో : షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై గంతల నాగరాజు, బూర్గుల రమేష్ అనే వ్యక్తులు సోషల్ మీడియా ద్వారా ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గౌరవం, మర్యాదలకు భంగం కలిగించే విధంగా అసత్య ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం జిల్లా చైర్మన్ శ్రీను నాయక్ ఫిర్యాదు చేశారు. శ్రీను నాయక్ మాట్లాడుతూ, ఈ సంఘటనతో సంబంధం ఉన్న నకిలీ మీడియా ముసుగులో తప్పుడు వార్తలు ప్రచురిస్తూ, అభివృద్ధి చేస్తున్న నాయకులపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వారు దీని వెనుక ఉన్న వ్యక్తులను కూడా గుర్తించి వారిపై విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, కూటమి గా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు క్యాంపు కార్యాలయంపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## 2023-24 సంవత్సరం రబీ కాలానికి సి.ఏం.ఆర్. త్వరగా సరఫరా చేయాలి

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7:మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం రబీ కాలానికి సంబంధించిన సి.ఏం.ఆర్. (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యానికి అనుగుణంగా మిల్లర్లు సరఫరా చేయలేదని, ఈ నెల 25 లోగా నిర్ణయించిన కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సరఫరా చేయని పక్షంలో సదరు రైస్ మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆయా రైస్ మిల్లులను తనిఖీ చేసి స్టాక్ లను పరిశీలించాలని తెలిపారు. సి.ఏం.ఆర్. త్వరితగతిన సరఫరా చేయాలని అన్నారు. గత ఖరీఫ్ లో సి.ఏం.ఆర్. సరఫరాలపై కలెక్టర్ వాకబు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయించిన తేదీ లోగా సి.ఏం.ఆర్. సరఫరా చేయని మిల్లర్లకు నోటీసులు జరీచేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు మిల్లర్లు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, మిల్లర్లు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### ద్విచ్రవాహన దారులకు అవగాహన కల్పించిన ఎస్ఐ ముత్తయ్య దిశానిర్దేశం

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోకవర్గ ఇన్చార్జి జనవరి 07సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశానుసారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని భద్రతా నియమాలను పాటించకపోవడం వల్లే తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం హుజూర్ నగర్ కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా తమ వాహనం యొక్క ఆర్సీ మరియు లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారుడ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్లలో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. టూ వీలర్స్ నడిపే వాహనదారులకు హెల్మెట్ ఒక రక్షణ కవచమని



వివరించారు ఈ సందర్భంగా హెల్మెట్ తప్పక దరిస్తామని ద్విచక్ర వాహన దారులతో ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, ఉపేందర్, జహీర్, కాశయ్యలు పాల్గొన్నారు

## కనకగిరి గుట్టలను పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

చంద్రుగొండ మండలం జనవరి 07 ( తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలోని కనకగిరి గుట్టలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం పర్యటించారు. కనకగిరి అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి చంద్రుగొండ బ్యాంబు క్లస్టర్ ప్రతినిధులు మరియు గ్రామస్తులతో భేటీ అవ్వడం జరిగింది. ఈనెల 11 తారీకున హైదరాబాద్ నుండి కొంతమంది ముఖ్య అతిథులు ఈ పర్యాటక కేంద్రాన్ని సందర్శించడానికి వస్తున్న సందర్భంగా పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే రాబోయే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఇచ్చుట పర్యాటక కేంద్రంగా చేయాల్సిందిగా కోరుతూ, పర్యాటకులకు భోజనం మరియు వసతి గురించి చర్చించడం జరిగింది. అలాగే అక్కడ ఉన్న బ్యాంబో క్లస్టర్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మార్వో , ఎంపీడీవో




అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ,బ్యాంబో క్లస్టర్ చైర్మన్ , బ్యాంబో సభ్యులు మరియు బెండాలపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేతేపల్లి: సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన



తెలంగాణ పత్రిక : పానుగల్ మండలం ప్రతినిధి జనవరి 7: పాన్ గల్ మండల పరిధిలోని కేతేపల్లి గ్రామానికి చెందిన నలుగురికి సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యెన్నం నరసింహారెడ్డి, జూపల్లి యువసేన %డ% కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణు, ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర లబ్ధిదారులకు అందజేశారు. గడమల మద్దిలేటికి రూ.35,000 కేతూరి వెంకటస్వామికి 9000 రూపాయలు మామిళ్ళపల్లి శివారెడ్డికి 16,500 రూపాయలు బాబి రెడ్డికి 11,500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు వారు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి జూపల్లి కృష్ణారావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వార్డు మెంబర్ వెంకటేష్, రాజు గౌడ్ , వెంకటస్వామి, ఎల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసైన వ్యక్తి అదృశ్యం



శంషాబాద్ ప్రతినిధి, జనవరి 07, తెలంగాణ పత్రిక: మద్యానికి బానిసైనా వ్యక్తి అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం పెద్ద గోల్కొండ గ్రామంలో మూడు సంవత్సరాల నుండి అద్దె ఇంట్లో ఉంటున్న దూడల సాయిలు గౌడ్(55) బాగా మద్యానికి బానిస కావడంతో అతని కుమారుడు అతని మందలించడంతో గత శుక్రవారం నాడు మధ్యానం 03గంటల సమయంలో దూడల సాయిలు గౌడ్ కుటుంబ సభ్యులకు తెలియజేయకుండా ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో సాయిలు కుటుంబ సభ్యులు శంషాబాద్ పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. సాయిలు గౌడ్ కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో,బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు . తప్పిపోయిన వ్యక్తి ఎత్తు: 5.0 అడుగులు ఎత్తు, రంగు: చామనచాయా, అతను తెలుగు మరియు హిందీ భాషలు మాట్లాడతాడని, బ్లూ కలర్ జాకెట్, బ్లాక్ కలర్ ప్యాంట్ ధరించి వున్నాడని , అతని ఎడమ చేతిపై చిరంజీవి అని ఒక టాటూను కలిగి ఉన్నాడని తెలిపారు. ఇట్టి విషయమై కేసు నమోదు కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

### కాంగ్రెస్ పార్టీవి అన్ని అబద్ధపు హామీలే. -ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి. -ఉమ్మడి మండలాల్లో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన



తెలంగాణ పత్రిక కోటగిరి/పోతంగల్ జనవరి 07:కాంగ్రెస్ పార్టీ అన్ని అబద్ధాపు హామీలే అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జుబెర్ అన్నారు. కోటగిరి పోతంగల్ మండలాల్లో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదికి రైతు బంధుఎకరానికి 15000 ఇస్తానని హామీ ఇచ్చి 12,000 ఇస్తే ఊరుకునేది లేదని ఆగ్రామ్ వ్యక్తం చేశారు. వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ ఫారుక్ పొతంగల్ సుధాం నవీన్ సమీర్ మోచి గణేష్, రాము, సురేష్, ఆరిఫ్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ప్రమాదాల నివారణపై ఐఓసీఎల్ మాక్ డ్రిల్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 07(తెలంగాణ పత్రిక ): ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని కాసరబాద సమీపంలో ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డీఎస్పీ రవి, జిల్లా అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డిలు హాజరై మాక్ డ్రిల్ను పరిశీలించి మాట్లాడారు. ఆయిల్ పైప్ లైన్లు వెళ్లే గ్రామాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిబ్బంది ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రతి సంవత్సరం ఆయిల్ పైప్లైన్ వెళ్లే గ్రామాల ప్రజలకు, సిబ్బందికి అవగాహన కల్పించడం అవసరమన్నారు. ఐఓసీఎల్ ఇంచార్జ్ గోపాలకృష్ణ మూర్తి కూన మాట్లాడుతూ పారాదీప్–హైద్రాబాద్ పైప్లైన్ పరిధిలో ఎలాంటి ప్రవమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. సజాగ్ ప్రహరీ ప్రోత్సాహక పథకంపై వివరించారు. పైప్ లైన్ దొంగతనాలు, ఇతర నేర కార్యకలాపాలను నివారిం చేందుకు కృషి చేసిన సిబ్బందికి రివార్డులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, ఐఓసీఎల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అంతులేని వియత్నాం యుద్ధం

వియత్నాం యుద్ధం 1955 నుండి 1975 వరకు ఇరవయ్యేళ్ల పాటు కొనసాగింది. చరిత్రలో ఇంతటి విపత్కర అధ్యాయం పట్ల పశ్చాత్తాపం గాని, చేసిన దుర్మార్గం ఒప్పుకోలు ప్రకటనగానీ మనకు కానరాదు. ఈ యుద్ధం మానవ సమాజం మీదా, పర్యావరణం మీదా లోతైన గాయం మిగిల్చింది. ఇది మిగిలిన యుద్ధాల వంటి యుద్ధం కాదు. ఒక దేశం మీదో ఆ దేశ ప్రజానీకం మీదో, వాళ్లదైన చిన్న ప్రపంచం మీదో సామ్రాజ్యవాద శక్తులు నిరంతరాయంగా, నిర్దయగా చేసిన అమానవీయ, అమానుష యుద్ధం. ఈ యుద్ధం మాటున చేసిన విధ్వంసం, ప్రజానీకానికి మిగిల్చిన బాధ, వేదన కొన్ని దశాబ్దాలుగా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. ఈ యుద్ధానికి ఉన్న చారిత్రక మూలాలు, ఈ యుద్ధం మూలంగా జరిగిన పర్యావరణ విధ్వంసం వియత్నాం ప్రజానీకాన్ని ప్రపంచ ప్రజానీకాన్ని పీడకలలా వెంటాడుతూనే ఉన్నాయి. వలస పాలనను వ్యతిరేకిస్తూ వియత్నమిన్ శక్తుల పోరాటాన్ని అణిచివేయాలని ప్రయత్నిస్తున్న ఫ్రాన్స్‌కు అమెరికా బలమైన తోడుగా నిలిచింది. అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ 1954లో వియత్నాంలో నెలకొన్న పరిస్థితులు, దక్షిణాసియాకు మధ్య ఉన్న బాదరాయణ సంబంధం గురించి వివరిస్తూ ఒక దేశంలో (వియత్నాం) కమ్యూనిజం విజయం సాధిస్తే చుట్టుపక్కల దేశాలన్నీ అదే మార్గం పడతాయన్న ఆందోళన వ్యక్తం చేశాడు. అమెరికా అండదండగా నిలబడిన ఫ్రాన్స్‌ను హోచిమిన్ నాయకత్వాన వియత్నమిన్ శక్తులు 1954లో డియన్ బియన్ ఫు దగ్గర పరాజయం పాల్జేశాయి. వియత్నాం నుండి ఫ్రాన్స్ సైన్యం వైదొలగింది. వియత్నాం స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నది. అయితే ఈ స్వాతంత్ర్యం అట్టే కాలం నిలవలేదు. దోపిడీ శక్తులు జెనీవా ఒప్పందం పేరిట వియత్నాం దేశాన్ని కమ్యూనిస్టు పార్టీ జయించు కున్న ఉత్తర వియత్నాం, కమ్యూనిస్టు వ్యతిరేక దక్షిణ వియత్నాంగా రెండుగా విభజించాయి. అమెరికా సామ్రాజ్యవాద దాహంతో వియత్నాం అంతర్గత వ్యవహారాలలో తలదూర్చింది. ఉత్తర వియత్నాంలో ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వం దక్షిణాసియా ఖండంలో పశ్చిమ దేశాల ఆధిపత్యానికి సవాలుగా నిలుస్తుందని అమెరికా భావించింది. 1964లో టోన్‌కిన్ జల సంధిలో చోటు చేసుకున్నదని చెబుతున్న నావికాదళ స్వల్ప ఘర్షణను సాకుగా తీసుకుని అమెరికా అధ్యక్షుడు లిండన్ బి జాన్సన్ అమెరికన్ కాంగ్రెస్ అనుమతి లేకుండా ఏకపక్షంగా వియత్నాంపై సైనిక చర్యకు పిలుపునిచ్చాడు. అధునిక యుద్ధ చరిత్రలో అత్యంత పాశవికమైన యుద్ధానికి అలా అంకురార్పణ జరిగింది. 1965 నుండి 1973 వరకు అమెరికా 50 లక్షల మందికి పైగా సైన్యాన్ని వియత్నాం యుద్ధంలో మోహరించింది. అమెరికా వియత్నాంలో అంగుళం భూభాగాన్ని కూడా వదిలి పెట్టకుండా వైమానిక దాడుల ద్వారా బాంబుల వర్షం కురిపించింది. రసాయన యుద్ధానికి పాల్పడింది. అయితే అమెరికాలో ఈ యుద్ధానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చెలరేగాయి. అమెరికా దుర్మార్గ వైఖరికి వ్యతిరేకంగా అంతర్జాతీయ సమాజం తీసుకు వచ్చిన ఒత్తిడి, దేశీయంగా ఉధృతమైన నిరసనోద్యమాల నేపథ్యంలో అమెరికా వియత్నాం నుండి తన సైన్యాన్ని ఉపసంహరించుకుంటూ 1973లో పారిస్‌లో ఒక శాంతి ఒప్పందం మీద సంతకాలు చేసింది. అమెరికా వియత్నాం మీద బాంబు దాడులు చేసి విచక్షణా రహిత విధ్వంసానికి పాల్పడింది. కొత్తగా వెలుగు చూసిన రహస్య నివేదికలు ఈ బాంబు దాడుల వెనుక ఉన్న భయంకరమైన చేదు నిజాలను వెల్లడిస్తున్నాయి. వియత్నాం, లావోస్, కంబోడియాల మీద అమెరికా 130 లక్షల టన్నుల బాంబులు కురిపించింది. రెండవ ప్రపంచ యుద్ధంలో కురిపించిన మొత్తం బాంబుల పరిమాణం వియత్నాం మీద అమెరికా కురిపించిన బాంబులతో పోలిస్తే ఏ మూలకీ లెక్కలోకి రావు. క్యాయాంగ్ ట్రై ప్రావిన్స్‌లోను, వియత్నాం, లావోస్, కంబోడియాల ఉమ్మడి సరిహద్దు ట్రై ప్రాంతంలోనూ దాదాపు 50,000 భారీ గోతులు ఉన్నట్లు కనుగొన్నారు. ఇవి కేవలం గోతులే కాదు. వీటి నిండా ఇంకా పేలని మందుగుండు పదార్థాలు నిండి ఉన్నాయని తేల్చి చెప్పారు. వియత్నాం యుద్ధం ముగిసి ఇప్పటికి యాభై ఏళ్లు కావస్తున్నది. ఈ రోజుకీ వియత్నాం గడ్డ మీద 6,00,000 టన్నుల పేలని మందు గుండు నిల్వలున్నాయి. యుద్ధం ముగిసినా ఈ పేలుడు పదార్థాల మూలంగా ఇప్పటి వరకూ లక్ష మంది సాధారణ పౌరులు దుర్మరణం పాలయ్యారని వియత్నాం ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. వీటి మూలంగా ఈ రోజుకీ స్థానికులు భయం భయంగా దినదినగండంగా బతుకులు వెళ్లదీస్తున్నారు. మానవ జీవితాలంటే అమెరికా సామ్రాజ్యవాదానికి ఏ మాత్రం లెక్కలేదని వియత్నాంపై అది కురిపించిన బాంబులు తెలియచేస్తుంటే 'ఏజెంట్ ఆరెంజ్' పేరిట అది చేపట్టిన రసాయన యుద్ధం దాని రాక్షసత్వాన్ని వెల్లడిస్తుంది. 1962–1971 మధ్య కాలంలో అమెరికన్ సైన్యం వియత్నాం, తూర్పు లావోస్, కంబోడియాలోని కొన్ని ప్రాంతాలపై 750 లక్షల లీటర్ల విష రసాయనాలు విరజిమ్మింది. 1967–69 మధ్య కాలంలో ఈ విష రసాయనాలను అత్యధిక స్థాయిలో వినియోగిరచింది. సామూహిక విధ్వంసక ఆయుధాలలో రసాయన యుద్ధం అనేది మానవులు సృష్టించిన అత్యంత కిరాతక యుద్ధ క్రీడగా నిలుస్తుంది. ఈ రసాయన యుద్ధం ద్వారా వియత్నాంలో పంటలను, అడవులను దుంప నాశనం చేసింది అమెరికా. పర్యావరణ దృష్ట్యా చూస్తే ఇది మానవ ప్రేరేపిత ఉత్పాతం. 30 లక్షల హెక్టార్ల పచ్చని అడవులు బీళ్లుగా మారాయి. జీవ వైవిధ్యం ఘోరంగా దెబ్బతిని పోయింది. పర్యావరణానికి తీరని విపత్తు దాపురించింది. 'ఏజెంట్ ఆరెంజ్' రసాయనాల విష ప్రభావాలతో దాదాపు 30 లక్షల మంది వియత్నమీయులు అనారోగ్యం పాలైతే మరో పది లక్షల మంది అంగ వైకల్యానికి లోనయ్యారని అధికారికంగా లెక్కించారు. యుద్ధానంతరం జన్మించిన తరం పిల్లలకు తాము ఎందుకు జన్యుపరమైన లోపాలతో వికారంగా ఉన్నామో తెలియదు. యుద్ధం పేరిట వియాత్నాంలో అమెరికా సృష్టించిన విధ్వంసంతో పోలిస్తే అది చెల్లించిన పరిహారం హాస్యాస్పదంగా అనిపిస్తుం ది. యుద్ధం మూలంగా వియత్నాం ఆర్థిక వ్యవస్థ ఘోరంగా దెబ్బతిని పోయింది. సాగుకి లాయకీ అయిన భూములు బాంబుల మూలంగా ధ్వంసం కావడం, లేదంటే ఏజెంట్ ఆరెంజ్ రసాయనాల మూలంగా దెబ్బతిని పోవడమో జరిగింది. దీనితో సాగు దెబ్బ తినిపోయి గ్రామీణ ప్రాంత ప్రజానీకం పేదరికంలోకి కూరుకుపోయారు. క్షుద్బాధ పట్టి పీడించింది. అటవీ ఉత్పత్తుల మీద ఆధారపడి జీవించే లక్షలాది మంది ప్రజానీకం కూడా జీవనోపాధి కోల్పోయి అదే దైన్యానికి లోనయ్యారు. నదులు, నీళ్ల చెలమలు, బావులు విష రసాయనాల ప్రభావంతో ప్రజల దాహార్తిని తీర్చడానికి పనికి రాకుండా పోయాయి. గత్యంతరం లేక అదే నీటిని వాడుకున్న జనం రోగాల పాలయ్యారు. సామాజిక జన జీవితం అస్తవ్యస్థం అయిపోయింది. మరణాలు, విస్థాపనలు, యుద్ధం మూలాన ఏర్పడిన మానసిక సమస్యలతో కుటుంబాలకు కుటుంబాలే విచ్ఛిన్నమై పోయాయి.

# కామారెడ్డి నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు

## చైర్మన్ లక్ష్మా గౌడ్, వైస్ చైర్మన్ బ్రహ్మానంద రెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7: కామారెడ్డి పట్టణం లో గాంధీగంజ్ లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణ లో నూతనంగా నియామకమైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..! కొత్తగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాను పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చి పదవులు ఇచ్చి గౌరవిస్తాం ఈ ప్రాంతంలోని రైతులకు మౌలిక సౌకర్యాలను మెరుగుపరచడానికి మరియు రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి ప్రభుత్వ నిధులను మంజూరు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం రైతుల రుణమాఫీ ఎన్ని కష్టాలు వచ్చినా అమలు చేసి తీరుతాం సంక్రాంతి నుండి రైతు భరోసా కూడా అందియ్యబోతున్నాం కేటీఆర్ ముఖ్యమంత్రిని అగౌరపరిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబద్దాలతో బదనాం చేయాలనుకుంటున్నాడు తన అవినీతి బయటపడకుండా తప్పించుకునే ప్రయత్నం చేయగా కోర్టు తన తీర్పుతో కేటీఆర్ కు బుద్ధి చెప్పింది. సిబిఐ ఈడీ విచారణకు హాజరుకావాలని తెలిపిందని అన్నారు.ఇల్లు లేని అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే ప్రయత్నం చేస్తున్నాం ఈనెల 28 నుండి కొత్త రేషన్ కార్డులు అర్హులకు మంజూరు చేయబోతున్నాం అన్నారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..! పదవులు అలంకార ప్రాయం కావద్దు రైతుల శ్రేయస్సు కోసం కష్టపడాలి.రైతుల సమస్యల పరిష్కారం దిశగా ఎదగాలి కరీంనగర్ లో ముల్కనూర్ సోసిటీని పాలకవర్గం సందర్శించాలి.అక్కడి విధానాలను అమలు చేయాలి ప్రతిపక్షాలు రకరకాల విమర్శలు చేస్తున్నాయి. అబద్దాన్ని వందసార్లు చెప్తే నిజమని నమ్మే ప్రమాదం ఉంది.నాటి పాలకులు చేసిన 8 లక్షల కోట్ల అప్పు ఫలితంగా నూటికి 10 శాతం వడ్డీ చొప్పున 6500 కోట్లు నెలకు వడ్డీ కడుతున్నాం వెళ్లే ముందు 40 వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. దుర్భర పరిస్థితుల్లో కూడా ప్రతి మాట నిలబెట్టుకుంటున్నాం ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. నాడు దండిగా ఆదాయం ఉండి కూడా కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదు ప్రజాస్వామ్యాన్ని పాతర వేశారు.నాడు ప్రగతి భవన్ వెళ్ళడానికి వెళ్తే గేట్లు బంద్ చేసేవారు.విగ్రహాలు పెట్టడం గొప్ప కాదు వాళ్ళను గౌరవించుకోవడం గొప్ప అంబెడ్కర్ కు ఒక్కరోజైనా దండ వేయలేదు కామారెడ్డి పెద్ద చెరువుకు సంబంధించి టూరిజంగా మార్చేలా అభివృద్ధి చేస్తా విద్యార్థుల ఆటపాటలు, నైపుణ్యం పెంపొందించేందుకు 50 లక్షలు మంజూరు చేస్తాను ఈ సందర్భంగా సురేష్ షెట్కర్ మాట్లాడుతూ..! ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదు ఏపీలో కాంగ్రెస్ కు నష్టం కలుగుతోందని తెలిసి కూడా నాడు సోనియాగాంధీ హైదరాబాద్



రాజధానిగా తెలంగాణ ఇచ్చారు ఫలితంగా వచ్చే ఆదాయంతో తెలంగాణ ధనిక రాష్ట్రంగా మారింది.ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా కేసీఆర్ తీర్చిదిద్దారు.తెలంగాణ ఇచ్చిన ప్రధాని మన్మోహన్ సింగ్ లాంటి గొప్ప వ్యక్తి చనిపోతే కేసీఆర్ ఎందుకు పోలేదు కెసిఆర్ కుటుంబానికి తెలంగాణను దోపిడీ చేయడం తప్ప తెలంగాణ ఇచ్చిన వాళ్లను గౌరవించడం రాదు. కామారెడ్డి మార్కెట్ కమిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 9 కోట్లతో చంద్రయన్ పల్లి మంజూరు చేసిన- ఎమ్మెల్యే

### - గ్రామానికి ఉన్న ఏకైక సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి- ఎమ్మెల్యేకి ధన్యవాదములు తెలిపిన మండల నాయకులు

తెలంగాణ పత్రిక చారకొండ,కల్వకుర్తి నియోజకవర్గం లో చారకొండ మండలంలోని చంద్రాయన్ పల్లి ఆయా చారకొండ మరియు బైరాపూర్ నుండి గోకారం వరకు 9 కోట్లతో బీటీ రోడ్డును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంజూరు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ సాంబయ్య గౌడ్ మండల నాయకులతో పాటు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాధగొని సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన చంద్రాయన్ పల్లి గ్రామానికి తెలంగాణ వచ్చిన తర్వాత కానీ పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి చంద్రాయన్ పల్లి గ్రామానికి రోడ్డును వేయలేకపోయారు, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దృష్టికి చాలా సార్లు తీసుకెళ్లిన నిమ్మకు నెరటుగా ఉండి పట్టించుకోలేదు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే చంద్రాయన్ పల్లి మీదుగా గోకారం, బైలాపూర్ లకు 9 కోట్లతో బీటీ రోడ్లు మంజూరు చేయడం ఎంతో సంతోషంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. అలాగే ప్రజలకు రవణ సమస్య తీవ్రంగా ఉండటం వల్ల ప్రజలకు ఆ ఇబ్బంది కలగనివ్వకుండా బీటీ రోడ్డును మంజూరు చేయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చంద్రాయన్ పల్లి గ్రామం తరపున చారకొండ మండల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎన్నో సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్నందుకు ముందు ముందు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆసరా పింఛన్లు పెంపు ఇలాగే చెప్పుకుంటూ పోతే 6 గ్యారంటీలో పాటు రెండు లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం .మన ప్రాంత ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి కల్వకుర్తి, అచ్చంపేట ప్రత్యేక దృష్టి ఉన్నందుకు రాబోయే మిగతా ఐదు



సంవత్సరాలలో మన ప్రాంత అభివృద్ధి కి ఎంతో ముందుకు వెళుతుందని నమ్మకం ఉందంటూ ఆయన అన్నారు. చారకొండ మండలానికి మండలం అభివృద్ధికి ఇద్దరు ఎమ్మెల్యే ఆశీర్వాదం ఉండడం ఎంతో సంతోషకరం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రెండు నియోజకవర్గాలకు పనిచేసే ఎమ్మెల్యేలు ఉన్నందుకు చారకొండ మండలం అదృష్టంగా భావించొచ్చు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్మి కింది బాలరాం గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గ్యార మహేందర్,చారకొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ గౌడ్,మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,చంద్రాయన పల్లి మాజీ ఉపసర్పంచ్ సొప్పరి పర్వతాలు,మాజీ ఎంపీటీసీ లు గ్యార లక్ష్మణ్,నరసింహారెడ్డి, చంద్రాయన పల్లి గ్రామ పార్టీ కోశాధికారి కొమ్మ గోని బాలస్వామి గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువ నాయకులు చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తులు మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ చించివేత

### ఆగ్రహించిన ఎమ్మార్పీఎస్-గంభీరావుపేట పట్టణ బంద్ కి పిలుపు సహకరించాలని విజ్ఞప్తి





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 7 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో నూతన సంవత్సర సంక్రాంతి మరియు ఉగాది శుభాకాంక్షలతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దుకాణాల సముదాయం పై భాగాన ఫ్లెక్సీని ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీ ని చించివేశారని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద ఆందోళన చేశారు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై శ్రీకాంత్ ఆందోళనకారులను చదరగొట్టి దుండగులను పట్టుకొని చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన విరమిస్తూ రేపు గంభీరావుపేట పట్టణ కేంద్రాన్ని బందుగా పాటించాలని స్థానిక వ్యాపారస్తులను కుల బాంధవులను ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు

# కొడిమ్యాల మండల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం

### ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి,నరేందర్ రెడ్డి





కొడిమ్యాల జనవరి 07. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలో వీఎన్ఆర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి, ఉట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా మంగళవారం కొడిమ్యాల మండల వివిధ గ్రామాల పట్టభద్రులు, అభిమానులు150 బైక్ లతో పూడూరు నుండి ప్రధానదారి మీదుగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పూడూరు గ్రామం నుండి బైకు నడుపుతూ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.పూడూర్ గ్రామం నుండి అప్పారావుపేట, ఎక్స్ రోడ్ వద్ద చెప్యాల కుల సంఘాల సభ్యులు, అభిమానులు నరేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ప్రధాన రహదారి వెంట పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో వచ్చి కొడిమ్యాల బస్టాండ్ చౌరస్తా లోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి స్వామి వివేకానంద, ఛత్రపతి శివాజీ విగ్రహానికి అలాగే చాకలి ఐలమ్మ విగ్రహానికి, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి తదుపరి జస్టిస్ కుమారయ్య కళ్యాణ మండపంలో భారీ ఎత్తున సమావేశం జరిపారు.ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి ముందుగా సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అన్ని పార్టీలకతీతంగా నాయకులందరినీ, అన్ని కులాల అధ్యక్షులను శాలువాలతో సన్మానించారు.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్సీ గెలిచిన తర్వాత మండల కేంద్రానికి సంబంధించిన పనులను చేస్తానని కొడిమ్యాల మండలాన్ని దత్తత తీసుకుంటానని అన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులకు 20% డిస్కౌంట్ ఇస్తానని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు 10% డిస్కౌంట్ ఇస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో 1983 సంవత్సరం నరేందర్ రెడ్డి తో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు స్నేహితులు,గ్రాడ్యుయేట్ విద్యార్థులు,వివిధ కుల సంఘాల సభ్యులు,పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### - రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు- కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు

కొండపాక, జనవరి 07, (తెలంగాణ పత్రిక):రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, రైతులకు అండగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తోందని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన కొండపాక మండలంలోని వెలికట్ట ఎక్స్ రోడ్డులో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల పంట రుణాలు మాఫీ చేసి అన్నదాతలకు అండగా నిలిచిందని వాసరి లింగారావు స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, గాస్ సబ్సిడీ కింద రూ 500 కే గ్యాస్ సిలిండర్ వంటి హామీలను అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో అర్హులైన రైతులు అందరికీ సంక్రాంతి కానుకగా రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం అందజేస్తుందని తెలిపారు. పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో చేసిందన్నారు. రైతులు పండించిన సన్నరకం వరి ధాన్యానికి రూ 500 బోనస్ అందించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల గొప్పగా మార్చిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం దివాలా తీయించిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చక్కబెడుతూ అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు నచ్చిన ప్రజా రంజక పాలన చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు.



# పిర్యాదు చేసి 3 నెలలు గడిచిపోయిన ఆర్టీసీ కామారెడ్డి డిపో మేనేజర్ చర్యలు తీసుకోవడం లేదు?

## ప్రజాసంఘాల నాయకులు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7:ఆర్టీసీకార్మికులపై, కిందిస్తాయి ఉద్యోగుల పొరపాట్లపై డిపోస్పేర్ లో పెట్టి, అఘామేఘాలమీద విచారణ చేపట్టి చర్యలు చేపడుతున్న ఆర్టీసీయాజమాన్యం అధికారుల అవినీతిపై తుతూ మంత్రంగా విచారణ జరిపి ఆటకెక్కించడం శోచనీయం అని ప్రజా సంఘాల నాయకులు వి.ల్. నర్సింహారెడ్డి లాయర్, జి. జగన్నాథం లాయర్, .సిద్దిరాములు లాయర్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కొన్ని రోజుల క్రితం బిక్నూర్ బంకోలో టాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల జరిగిన దానికి అట్టి బంకులో పనిచేసిన ఉద్యోగిని ప్రాతమిక విచారణ జరిపినట్లు దానిపై ఎంక్వయిరీ ఫైండింగ్స్ నాలుగు రోజుల క్రితమే కామారెడ్డి డిపోకు పంపినట్లు తెలిసింది. అట్టి ఎంక్వయిరీ ఫైండింగ్స్ ను అధికారులు తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు కార్మికులద్వారా తెలిసిందనీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఆ బంకులో పనిచేసే ఉద్యోగిపై నేరం మోపి నష్ట పరిహారాన్ని రాబట్టే ప్రయత్నం జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు.కావున పై అధికారులు ఫైడింగ్స్ ను తారుమారు చేయకుండా చూడాలనీ, కామారెడ్డి డిపో మేనేజర్ కార్మికులను ఇష్టరాజ్యంగా దూశించడం, ప్రమోషన్ పొందిన కార్మికులతో (ఏ బి సి లతో ) డిపో కార్యాలయం కు కావాలసిన కుర్చీలు కొనిపించడం, బోర్ రిపేర్ ఖర్చులకు ఉద్యోగులనుండి వసూల్ చేయడం.18000 రూపాయలు విలువ చేసే ప్రొజెక్టర్ కెమెరా 3 ఏ డి సి లచే కొనిపించడం, అధికారి అడిగినవి కొనివ్వక పోతే రిటైర్ అవుతున్న ఉద్యోగికి సన్మానం చేయకుండా సాక్షాత్తు ఎండీ ఆదేశాలను దిక్కరించడం చేశారనీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికులను వేధింపులు గురిచేయడం,అవినీతి ఆరోపణలపై సాక్షాత్తు ఎండీ కి 3 నెలల క్రితమే పిర్యాదు చేయడమైనది. నిజామాబాద్, కరీంనగర్, హెడ్ ఆఫీస్ నుండి ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు వచ్చి డిపోలో కార్మికులనూ, ఉద్యోగులను విచారించడం జరిగిందన్నారు. చివరికి మమ్ములను కూడా విచారించడం జరిగిందనీ, మావద్ద వున్నా కొన్ని ఆధార లను కూడా అందచేయడం జరిగింది. 3నెలలు గడిచినప్పటికి డిపోమేనేజర్ పై చర్యలు తీసుకోకపోవడం విచారకారం. డిపోమేనేజర్ ను లీవ్ మీద పంపి విచారణ చేయమని కోరినప్పటికి ఆలా చేయకుండా, అదే కార్మికులు, ఉద్యోగుల పొరపాటు జరిగిన వేంటేనే విధులకు దూరంగా ఉంచి (డిపో స్పేర్ ) కిందిస్తాయి ఉద్యోగులపట్ల చర్యలకు ఉపక్రమించడం చూస్తుంటే ఆర్టీసీలో అధికార్లకు ఒకనీతీ, కార్మికులకు ఇంకోనీతా అని ప్రశ్నిస్తున్నాం. ఆర్టీసీ నియమ నిబంధనలు, రెగ్యులషన్స్ అందరికి ఒక్కటే ఐనప్పుడు అధికార్లపై చర్యలకు ఎందుకు వెనుకడుతున్నట్లు ?ఇందులో మతలబు ఏమిటి ? యాజమాన్యం ఉన్నతాధికారులు స్పందించి ప్రకటించాలి. లేనిచో మేము చట్టపరంగా పోవడానికి వెనుకడం. అని ప్రకటనలో తెలిపారు.

# హామీలపై నిలదీసినందుకే కేటీఆర్ పై కేసులు

## భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం.



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 07,(తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కుట్ర పూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు. కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఏనాడో కేటీఆర్ వెల్లడించారని తెలిపారు. ఉద్యమంలో ఇలాంటి కేసులను ఎన్నో చూసి వచ్చారని, రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడేవాళ్లు ఎవరూ లేరన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన కేటీఆర్ పేరును జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి చేయని తప్పును జరిగినట్లుగా చూపించే ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. ఫార్ములా ఈ రేసు కేసులో నయా పైసా అవినీతి జరగలేదని కేటీఆర్ పలు సార్లు చెప్పారన్నారు. గ్రీన్ కో కంపెనీకి ప్రభుత్వం నుంచి ఎలాంటి సొమ్ము వెళ్లలేదని, రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కేసును పెడుతున్నారని కేటీఆర్ చెప్పారని గుర్తు చేశారు. విచారణను ఎదుర్కోవడానికి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో భారాస నేతలపై కేసులను మరిన్ని పెట్టినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కేసులు పెట్టి వేధింపులకు గురి చేసేలా కుట్రలు పన్నుతున్నారని రవీందర్ యాదవ్ మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అడిగినందుకే జీర్ణించుకోలేక కాంగ్రెస్ కేసులతో ఇబ్బందులు పెట్టే వ్యవహారాలను చేస్తుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. రేవంత్ ప్రభుత్వంపై జనం తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. భారాస కార్యకర్తలు అధైర్య పడొద్దని, పోరాటానికి సిద్ధంగా ఉండాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు..

# ఈత చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి..



హుజురాబాద్ జనవరి 07 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గత నెల 28వ తేదీన ఆకుల కొమురయ్య అనే ఆ సామి ఈత చెట్లను దౌర్జన్యంగా తొలగించాడు.గీతా కార్మికుల జీవనోపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈత చెట్లను పెంచాలని అధికారికంగా కార్యక్రమాలు చేపట్టి మొక్కలు నాటుతున్నప్పటికీ వాటిని పట్టించుకున్న పాపాన పోవడమే కాకుండా ఈత చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని గీతా కార్మికులు గత 12 రోజుల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి చూపడం పట్ల గీతా కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు గీతా కార్మికులు మాట్లాడుతూ గత నెల 28వ తేదీన చెట్లను తొలగించిన ఆకుల కొమురయ్య పై ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పరిశీలనకు మాత్రం రాకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఇదే విషయం గురించి ఎక్సైజ్ సిఐని కలిసేందుకు కార్యాలయం కు వెళ్లగా అక్కడ విధులలో ఉన్న ఎస్సై సౌమ్య గీతా కార్మికులకు సంబంధించిన సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరి వహిస్తూ వాటి వల్ల ఏమీ ఉపయోగం అంటూ మాట్లాడుతూ కార్మికులను కించపరిచే విధంగా మాట్లాడిందని వారు పేర్కొన్నారు. బాధితులకు అండగా ఉండాల్సిన ఎక్సైజ్ అధికారులే దౌర్జన్యంగా వాటి తొలగించిన వారికి వత్తాసు పలుకుతూ మామూళ్లకు తలగుతున్నారని పలువురు గీతా కార్మికులు ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# డిప్యూటీ సీఎం శ్రీ బట్టి విక్రమార్కని కలిసిన అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 7 (తెలంగాణ పత్రిక)అన్నపురెడ్డిపల్లి : డిప్యూటీ సీఎం ను కలిసిన కాంగ్రెస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షులు వనమా గాంధీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలో వున్న సమస్యలను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి వివరించడం జరిగింది అని అశ్వారావుపేట నియోజకవర్గనికి ఎక్కువ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి నూతన మండలం అయిన అన్నపురెడ్డిపల్లి మండలానికి ఎక్కువ వచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది. డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించడం జరిగింది అని మండల అభివృద్ధి కోసం ఎప్పుడు అయిన వచ్చి కలవ వచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్ యాదవ్, యాదాల వెంకన్న ,వేముల కోటేశ్వరరావు , చల్లా పుల్లయ్య మాధవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఆప్త గ్లోబల్ కాన్ఫరెన్స్ లో లయన్స్ అశోక్



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 7: హైదరాబాద్ హైటెక్స్ లో జరిగిన అమెరికా ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన ఆప్త బిజినెస్ గ్లోబల్ కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన కేసముద్రం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఆప్త ఆహ్వానం మేరకు మామిడి అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంగళవారం అశోక్ మాట్లాడుతూ..ఎంచుకున్న రంగాలలో ఎలా ఉన్నతికి చేరుకోవాలో ప్రముఖులు మెలకువలు చెప్పారన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి,మెగాస్టార్ చిరంజీవి,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో సహా వ్యాపార దిగ్గజాలు హాజరైన సెమినార్ లో పాల్గొనే అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# అవగాహనతో ఒక ప్రాణమైన మనం కాపాడుకోగలగాలి

## -డ్రైవర్ల అతి వేగంతోనే అధిక ప్రమాదాలు -మద్యం సేవించి స్టీరింగ్ పట్టుకోవద్దు -క్యాబ్ డ్రైవర్లకు రోడ్డు రవాణా జాగ్రత్తలపై అవగాహన కల్పించిన ఆర్టీవో సురేష్ రెడ్డి





సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 07(తెలంగాణ పత్రిక ):రోడ్డు రవాణా జాగ్రత్తలపై అవగాహన పెంచుకొని ఒక ప్రాణమైన మనం కాపాడుకోగలగాలని జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారి సురేష్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ఫోర్ వీలర్ లైట్ మోటార్ వెహికల్ యూనియన్ ఆధ్వర్యంలో హైటెక్ బస్టాండ్ వద్ద, ఐఎన్ టి యుసి సూర్యాపేట లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద వేరు వేరుగా క్యాబ్ డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని డబ్ల్యూహెచ్వో ద్వారా తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆ మరణాలను నివారించేందుకు రోడ్డు భద్రత వారోత్సవాలను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రంలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోగా 6 లక్షల మంది వికలాంగులుగా మిగిలారని వీరంతా 35 సంవత్సరాల యువకులేనని అన్నారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని నడపవద్దని ఎక్కువగా ప్రమాదాలు అతివేగంతోనే జరుగుతాయని మద్యం సేవించి డ్రైవర్లు స్టీరింగ్ ముట్టుకోవద్దన్నారు. రోడ్ సిగ్నల్స్ ను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఎం వి ఐ జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా డ్రైవర్లకు ఓపిక ఉండాలని వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. వాహనాలు నడిపే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అరిగిన టైర్లతో వాహనాన్ని నడిపితే రోడ్డు ప్రయాణంలో పగిలే ప్రమాదం ఉందని దాంతో పెను ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. ముందుగా వాహనం ఎక్కి స్టీరింగ్ పట్టుకున్న వెంటనే సెంటర్ మిర్రర్ ను సరి చేసుకుంటే సైడ్ మిర్రర్స్ పై కాన్సన్ట్రేషన్ పెట్టకుండా వెనుక నుంచి వచ్చే వాహనాలు అన్ని కనిపిస్తాయని తెలిపారు. అలాగే వాహనాలకు సంబంధించి లోబీం ఐబీమ్ ను సమయానుకూలంగా వేసుకోవాలని లాంగ్ డ్రైవ్ చేసినప్పుడు ప్రతి రెండు గంటలకు ఒకసారి విశ్రాంతి తీసుకోవాలన్నారు. నిద్రమత్తులో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లో డ్రైవింగ్ చేయవద్దని నిద్రమత్తు పెను ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. జ్జు బాయ్ ని పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించి రోడ్డు నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేశారు. ఫోర్ వీలర్ లైట్ మోటర్ వెహికల్ యూనియన్ అధ్యక్షులు మరికంటి అంబేద్కర్, ఐ ఎన్ టి యు సి సూర్యపేట లైట్ మోటర్ వెహికల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు కాసాని పాపన్న గౌడ్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సతీష్ కుమార్, విక్రమ్ కుమార్, తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పెరుమాళ్ళ ప్రవీణ్, జంగం మహేష్, షారూక్, ముజ్జు బాయ్, కప్పల ఉపేందర్, బాలు నాయక్, కోడి సైదులు, బడుగుల చంద్రశేఖర్, మొండి కత్తి వెంకన్న, ఫోర్ వీలర్ లైట్ మోటార్ వెహికల్ యూనియన్ నాయకులు వీరన్న, ప్రసాద్, పిల్లల శ్రీను, సంతు, వెంకన్న, యుగేందర్, ఉదయ్ రెడ్డి, అంబేద్కర్ తో పాటు క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఆర్థిక సంక్షోభంలోను ప్రజా ప్రభుత్వంలో అర్హులకు ఆగని పథకాలు

## ఒకే రోజు 1.50 కోట్ల చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి బ్యూరో : షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గత పదేళ్లలో రాష్ట్రం అప్పులో ఉబీలో నెట్టి, దివాళా తీసిందని మండిపడ్డారు. మంగళవారం, ఆయన క్యాంపు కార్యాలయంలో కేశంపేట్ మరియు కొందుర్గ్ మండలాలకు సంబందించిన 136 మందికి ?1,36,15,776 విలువైన కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను, అలాగే 30 మందికి ?13,93,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి లబ్దిదారులకు సమానమైన లబ్ధి చేకూరుస్తారని తెలిపారు. గత ప్రభుత్వంలో పథకాలు తమ రాజకీయ లబ్ది కోసం అమలు చేసినట్టు పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ఒకే రోజు దాదాపు 1.50 కోట్ల పైచిలుకు చెక్కులను పంపిణీ చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల్లో ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దని సభ ముఖంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్దిదారుల కుటుంబ సభ్యులు, అధికారుల సహా అనేక మంది పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా వరికుప్పల తిరుమలేష్





రంగారెడ్డి జనవరి 07 (తెలంగాణ పత్రిక):-రంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా యాచారం మండలం మాల్ గ్రామానికి చెందిన వరికుప్పల తిరుమలేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం భారతీయ వడ్డెర సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా వడ్డెర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య మాట్లాడుతూ,దేశంలో అధిక శాతం వడ్డెర కులస్తులు వివిధ రాష్ట్రాల్లో ఎస్సీ,ఎస్టీలుగా ఉన్నారని,తెలుగు రాష్ట్రాలలో మాత్రం వడ్డెర కులాన్ని బీసీ జాబితాలో చేర్చి వడ్డెర కులానికి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా భారతీయ వడ్డెర సమాజ సేవ సంఘం జాతీయ అధ్యక్షులు వెంకటేష్ మౌర్య ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల వారు ఎలాగైతే వారి సత్తాను చాటి వారి రిజర్వేషన్లు సాదించుకున్నారో,అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోను వడ్డెర కుల సత్తాను చాటి వడ్డెర కులస్తులకు దక్కవలసిన ఎస్టి రిజర్వేషన్ను వడ్డెర కుల ఐక్యమత్యంతో సాధించుకుందామని అన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా వరికుప్పల తిరుమలేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వరికుప్పల తిరుమలేష్ మాట్లాడుతూ వడ్డెరుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ య్నొక్క కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కొమ్మరాజుల శేఖర్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రూప మహేశ్వరి,రంగారెడ్డి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాల దాడి హేయమైన చర్య

## - బిజెపి నేత తోడుపునూరి వెంకటేశం.



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 07 (తెలంగాణ పత్రిక): బిజెపి ప్రధాన కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తొడుపునూరి వెంకటేశం మండి పడ్డారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రోజు రోజుకు కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితి మీరిపోతున్నాయని ధ్వజమెత్తారు. బిజెపి పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి చేయడానికి పునుకున్నారంటే కాంగ్రెస్ ఎంతకీ బరి తెగించిందో అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను హామలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ ను బిజెపి నిలదీస్తుంటే మిగుండు పడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, పరిపాలన చేత కాగా అల్లరల్లు సృష్టించాలని ఉద్దేశ్యమా? ప్రశాంతంగా ఉన్న తెలంగాణను ఏం చెయ్యాలని అనుకుంటారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదారాబాద్ లో శాంతి భద్రతల కాపాడాల్సిన ప్రభుత్వమే అశాంతి చెలరేగేలా దాడులు సంస్కృతికి తెర లేపిందని దుయ్యబట్టారు. బిజెపి తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందని హెచ్చరించారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతె బిజెపి శ్రేణులు చూస్తూ ఊర్కోరనినే విషయం సిఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు గ్రహించాలన్నారు.

## నిరసనల పేరుతో దాడి చేయడం హేయం..




### - బిజెపి కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల తిరుపతి రెడ్డి

నంగునూరు, జనవరి 7 (తెలంగాణ పత్రిక):నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లతో దాడి చేసి బిజెపి కార్యకర్తలను గాయ పరచడం సరైంది కాదని బిజెపి కిషాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసు తనంతో కాంగ్రెస్ పార్టీ ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేక కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరించడం సరికాదని.పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ముకాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. లేనిచో జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు.

# దళిత ప్రధానోపాధ్యాయులు రాములపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయండి

### - రాచకొండ సిపికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం.

దుబ్బాక ప్రతినిధి, జనవరి07(తెలంగాణ పత్రిక):తుక్కుగూడ దళిత ప్రధానోపాధ్యా యులు రాములుపై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకట య్య రాచకొండ పోలీస్ కమిషనర్ ను ఆదేశించారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ దళిత ప్రధానోపాధ్యాయులు రాము లుపై జరిగిన దాడిపై మంగళవారం తుక్కుగూడ జిల్లా పరిషత్ పాఠశా లలో విచారణ జరిపారు.దాడికి గురైన ప్రధానోపాధ్యాయులు రాము లును దాడి వివరాలను అడిగి తెలు సుకున్నారు.స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య రాచకొండ కమిషనర్ సుధీర్ కు ఫోన్ చేసి దళిత ప్రధానో పాధ్యాయుడు రాములుపై దాడి చేసిన నిందితులు ఎంతటి వారైన తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆదేశించారు.నిందితు లను అరెస్ట్ చేస్తామని తెలిపారు. పోలీస్ కమిషనర్ వెంటనె స్పందించి మహేశ్వరం ఎసిపి లక్ష్మి కాంతరెడ్డికి ఫోన్ చేసి నిందితులను అరెస్ట్ చేయాలని అదేశించారు.అయ్యప్ప స్వాముల ముసుగులో జరిగిన దాడి అనిపలువురు ఉపా %శ్రీ%ధ్యాయులు కమిషన్ చైర్మన్ కు వివరించారు. లెక్కలు అడిగిన సందర్భంలో అందరి పిల్లలను అడిగినట్లె మాల వేసుకున్న విద్యార్థిని అడుగుతున్న సమయంలో విద్యార్థిని లేపె క్రమం లో మొకాలు విపుకు తాకినదని కావాలని ఉద్దేశ్య పూర్వకంగా తాకించలేదని వివరించారు. మూకుమ్మడిగా దాడి చేసి కొట్టి బట్టలు చింపేసి అవమానపర్చారని హత్యాయత్నం చేశారని ఉపాధ్యా యులు




అవేదన వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకొ వాలని వివిధ ఉపాధ్యాయ, దళిత సంఘాలు డిమాండ్ చేశాయి.మతం ముసుగులో దాడికి పాల్పడ్డ విహెచ్ పి, భజరంగ దళ్ దుండగు లను కఠినంగా శిక్షించాలని యుటిప్ జిల్లా నాయకులు గొపాల్ నాయక్, బిటిఎఫ్ నాయకులు యాదయ్య, బిటిఎనాయకులు చైతన్య , డిబిఎఫ్ నాయకులు పి.శంకర్, పులి కల్పన, పౌర హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ లక్ష్మణ్ లు విన్నవించారు. పాఠశాలలో మతపరమైన కార్యకాలపాలు చెపట్టకుండా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.దాడి సిగ్గుచేటుప్రతి ఘటించండి మతం ముసుగులో ఉపాధ్యాయులపై దాడులు చేయ డం సిగ్గుచేటని ఇటువంటి దాడు లను సహించేది లేదని దాడులను ప్రతిఘటించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.అంబేద్కర్ అందించిన ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొ వాలన్నారు.విద్యా బుద్దులు నేర్పె ఉపాధ్యాయులకే భద్రత కరువ




వ్వడం తగదన్నారు.ముఖ్యమంత్రి, డిజిపిల దృష్టికి తీసుకవెళ్తామని దైర్యంగా వుండాలని ప్రధానోపా ధ్యాయుడు రాములుకు మనొదైర్యం కల్పించారు.కమిషన్ అండగా వుంటదని హమి ఇచ్చారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 07 పట్టణంలో ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన కొత్తూరి స్వామి కుటుంబాన్ని చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశానుసారం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డితో కలసి పరామర్శించి ఐదు వేయిల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్ధం తిరుపతి, గుర్రం రమేష్,రాజేందర్ రెడ్డి,గుంటి మల్లయ్య,కడారి శంకర్, మావురపు రాములు,కనుమల్ల రాజశేఖర్,యామతిరుపతి, పాలురి ప్రసాద్, బొడిగె తిరుపతి, అజయ్ బాబు,రాజేందర్,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పై మాట తప్పిన రేవంత్ సర్కారు...

### - బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదేశానుసారం
### - నంగునూరు లో నిరసన వ్యక్తం చేసిన రైతులు, బిఆర్ఎస్ నేతలు...

నంగునూరు, జనవరి 7 (తెలంగాణ పత్రిక):రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రైతులకు రూ.15,000లు రూపాయలు ఇస్తా అని చెప్పి గద్దెనెక్కిన రేవంత్ సర్కారు మాట తప్పి రైతులను మోసం చేసిందని బి ఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మంగళవారం నంగునూరులో రైతులు, బిఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పటికి కూడా గ్రామంలో ఎక్కడ కూడా 100శాతం రుణ మాఫీ కాలేదన్నారు. రైతులు పండించిన పది పంటలకు బోనస్ రూ.500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఒక్క వరికి మాత్రమే అందులో సన్న వడ్లకు మాత్రమే 500 బోనస్ ఇస్తానని చెప్పడం రైతులను మరింత మోసం చేయడమే అని చెప్పారు. తెలంగాణలో ఎక్కడ సన్న వడ్లు రైతులు పండించరు, పండవు అని తెలిసి సన్న వడ్లకు రూ.500



బోనస్ ఇస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పంటకు సంవత్సరానికి రూ.15,000 రూపాయలు రైతు భరోసా ఇస్తామని చెప్పి సంవత్సర కాలంలో ఇప్పటికి ఒక్క పంటకు డబ్బులు ఇవ్వకుండా ఇప్పుడు సంవత్సరానికి 12000 రూపాయల రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో బి ఆర్ ఎస్ నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి, రాగుల



సారయ్య, కూతురు రాజిరెడ్డి, తాళ్లపల్లి వీరయ్య గౌడ్, సంగు పురేందర్, అనగోని పరశురాములు, కరెడ్ల లక్ష్మారెడ్డి, రంగు రాజు, రఘుపతి, మల్యాల నర్సింలు, మయోజు చక్రపాణి, వర్ధోలు వేణు చక్రవర్తి, వీర్యా నాయక్, ఆకుబత్తిని రాము, బొల్లు తిరుపతి, రేకులపల్లి వెంకట్ రెడ్డి, రచ్చ సిద్దు, బొంగోని శ్రీనివాస్, బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడు మృతికి ఆర్థిక సాయం



### - ఆర్థిక సాయం అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7:మంగళవారం కామారెడ్డి పరిధిలోని అశోక్ నగర్ కి చెందిన వయసు 55 సం" మున్సిపల్ వాటర్ సప్లై కార్మికుడు పనిచేస్తున్న మొహమ్మద్ హసన్ షరీఫ్ మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తుండగా హార్ట్బ్రాక్ రావడం వల్ల చనిపోవడంతో వెంటనే ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా వారి ఇంటికి వెళ్లి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి చావు ఖర్చుల నిమిత్తం 10000.రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఈ కార్యక్రమంలో,మున్సిపల్ ఎస్సై, నగేష్, యూనియన్ లీడర్ ప్రభువు, రాజనర్సు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జీపు జాతను, అమరవీరుల జ్యోతి యాత్రను జయప్రదం చేయండి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 07 (తెలంగాణ పత్రిక): సిపిఎం రాష్ట్ర మహాసభల జయప్రదానికి జరిగే జీపు జాతను, అమరవీరుల జ్యోతి యాత్రను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా జరిగే జీపు జాతను ఈనెల 19వ తేదీ న సిద్దిపేట పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం నుండి ప్రారంభించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలను గ్రామాలలో ప్రచారం చేస్తూ 25న సంగారెడ్డి పట్టణంలో జరిగే భారీ బహిరంగ జరిగే నాటికి సంగారెడ్డికి చేరుకుంటుందని, ఈనెల 24వ తేదీన బైరాన్ పల్లి బురుజు నుండి అమరవీరుల జ్యోతి యాత్ర ప్రారంభించి 25న సంగారెడ్డిలో జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎంపీ బృందాకరత్ ని అందించడం జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు తెలిపారు. ఈ సందర్భంగా చుక్కారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో సిపిఎం ప్రజల పక్షాన అనేక పోరాటాల నిర్వహిస్తూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తుందని అనేక విజయాలు పోరాటాల ద్వారా సాధించిందని ఆ పోరాటాలను సమీక్షించమని ప్రజలను సమస్యల నుండి విముక్తి చేయడానికి ఉద్యమాలు రూపొందించడానికి రాష్ట్ర నాలుగవ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రత్యామ్నాయ రాజకీయాలను ప్రజల ముందు ఉంచడానికి సిపిఎం మహాసభలు వేదిక కానున్నాయని... పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కార్పొరేట్ అనుకూల విధానాలపై రానున్న కాలంలో ప్రజల్ని సమీకరించి ప్రజాస్వామ్య, లౌకిక తత్వ, రాజ్యాంగ పరిరక్షణ కోసం, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యామ్నాయాలను ప్రజల ముందు ఉంచడానికి సిపిఎం మహాసభలు వేదిక కానున్నాయని ఆ నేపథ్యంలోని నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కేంద్రమైన బైరాన్ పెల్లి బురుజు నుండి అమరవీరుల జ్యోతి యాత్రను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం




చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సంద బోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగర్ వెంకట్ మావో, బద్దిపడి కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, అమ్ముల బాల నరసయ్య, బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, సింగిరెడ్డి నవీన, జాలిగపు శిరీష, దాసరి ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్బంగా ఉచిత కంటి పరీక్షలు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7: కామారెడ్డి రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవలలో భాగంగా సోమవారం ఆర్టిఏ ఆఫీస్, నరసన్నపల్లి నందు ఊచిత కంటి పరీక్షలు మరియు రక్త దాన శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి అవగాహనా కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస రెడ్డి ప్రసంగిస్తూ కంటి పరీక్షలు విధిగా చేసుకోవాలి అని కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్లు మరియు సాధారణ పౌరులని ఉద్దేశిస్తూ ప్రసంగించారు.ఇ కార్యక్రమంలో ఉత్సాహంగా పదుల సంఖ్యలో కంటి పరీక్షలు చేయించుకున్నారు మరియు రక్త దానం చేసినవారికి ప్రశంస పత్రాలు అందచేశారు.మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి, కార్యక్రమ నిర్వహణకి సహకరించిన వైద్య బృందానికి మరియు రవాణా శాఖ సిబ్బంది కి ధన్యవాదములు తెలిపారుమోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ అఫ్రోజుద్దీన్, రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అభ్యుదయ పాఠశాల,దోమకొండ లో అవగాహనా కలిపించారు మరియు






ఆటో డ్రైవర్స్ విధివిధనలు , నియమాలతో కూడిన ప్రతిజ్ఞ చేయించారు.రవాణా శాఖ అవగాహనా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న తిరునిచూసి పలువురు ప్రజాప్రతినిధులు మరియు పౌరులు హర్షించారు.

# బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలి...



**- తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన మండల ఓబీసీ నాయకులు**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం జనవరి 7 (తెలంగాణ పత్రిక):ఎన్నికలకు ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని మండల బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఓబీసీ సంఘం మండల అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో లోకేశ్వరం తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మోతీరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని ఆ హామీని తక్షణమే అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువనేత ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాజీరావు బోస్లే, బిజెపి జిల్లా కార్యదర్శి నల్లా రమేష్,బిజెపి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, మండల కార్యదర్శి ఒద్నాల మురళి, మహిళా మోర్చా నాయకురాలు హీనా ఫిర్దోస్, ఎస్సీ మోర్చా నాయకుడు సరిల్ మరియు మండల బిజెపి యువ నాయకులు దుషముడి సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

# కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి...

**-రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7:మంగళవారం బాన్సువాడ మున్సిపల్ ప్రాంతంలో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో మంచినీటి సరఫరా పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,50 సంవత్సరాలకు సరిపడే త్రాగునీటి సౌకర్యాల పనులు చేపట్టడం అభినంద నీయమన్నారు. గడచిన 4 ఎండ్లలో ఒక వేయి కోట్ల రూపాయలతో నియోజక వర్గంలో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. నియోజక వర్గంలో 175 కోట్లతో పెదాలకు 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శేట్కర్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో త్రాగునీటి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతం వంద శాతం ఇరిగేషన్ ప్రాంతమని అన్నారు. బాన్సువాడ నియోజక వర్గం శాసన సభ్యులు, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, బాన్సువాడ నియోజకవర్గంలో 70 వేలకు పైగా ఇళ్ల, మున్సిపల్ లో 8900 ఇళ్లు ఉన్నాయని ఆయా గృహాలకు సరిపడా త్రాగునీటి సౌకర్యాలకు గత స్కీమ్ ద్వారా ఉన్నప్పటికీ, పెరుగుతున్న జనాభా, అవసరాల దృష్ట్యా అమృత్ 2 పథకం క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాబోయే తరాల వారికి నీటి ఎద్దడి సమస్యలు లేకుండా ఉండేందుకు పనులను చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఉన్న నీటి ట్యాంకు లకు తోడు మరిన్ని ఎక్కువ సామర్థ్యం గల ట్యాంకుల నిర్మాణాలు చేపట్టనున్నామని తెలిపారు. కోటగల్లి గుట్టమీద 18 లక్షలు లీటర్ల, ఇతర ప్రాంతాల్లో 8 లక్షలు,6 లక్షల, 2 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను నిర్మించనున్నట్లు తెలిపారు. రాబోయే 50 సంవత్సరాల వరకు అవసరమయ్యే నీటి సౌకర్యాలను సమకూరుస్తున్నమని తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గంలో సాగు, త్రాగు నీటి



సమస్యలు తలెత్తకుండా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒకవేయి కోట్లతో ఇరిగేషన్ పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. గరీబోల్లకి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని, త్వరలో ఆ ప్రక్రియ ప్రారంభం చేస్తామని తెలిపారు. ఇళ్ల స్థలాలు లేని పెదాలకు భూములు మంజూరు చేయాలని కోరారు. అంతకు ముందు 40 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రోహిబిష్ అండ్ ఎక్సైజ్ కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు.రోడ్డు సేఫ్టీ



కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీ ను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# హెూలిగొండ ఎస్ఐ యుగంధర్ ఆధ్వర్యంలో వెహికిల్స్ తనిఖీలు



**- హెల్మెట్ తప్పనిసరి ధరించాలి**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 7. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని తొర్రూరు చౌరస్తాలో, వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యుగంధర్ ఆధ్వర్యంలో, అన్ని రకాల వెహికల్స్ లను తనిఖీ చేసినారు, బైక్ నడిపే వ్యక్తి కంపల్సరీ హెల్మెట్ ధరించాలని బండికి సంబంధించిన బండి కాగితాలు లైసెన్సు బండి నడిపే వ్యక్తి వెంట ఉంచుకోవాలని, లేనిచో చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని, ఎవరైనా బైక్ నడిపేవారు రాష్ గా డ్రైవింగ్ చేయవద్దని హెూవర్ టెక్, చేయవద్దని ,ట్రాఫిక్ నియమాలు పాటించాలని, నిబంధనలు పాటించకుంటే కఠిన నిర్ణయాలతో చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని హెచ్చరించినారు,

# కలెక్టర్ ఆదేశించిన కదలరా...!?

**- వాస్తవాలకు దూరంగా తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి సమాధానం..!?**

**- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతారు చేసారా..!?**

**- ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా..!?**





కుకునూరుపల్లి, జనవరి 07, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండల పరిధిలో గల బొబ్బాయి పల్లి గ్రామంలో చెరువు అన్యాక్రాంతంపై తెలంగాణ పత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి కుకునూరుపల్లి మండల తహసీల్దార్ మల్లికార్జునరెడ్డికి గ్రామంలోని 402సర్వే నెంబర్ పై విచారణ జరిపి పూర్తి నివేదిక అందించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే నిర్వహించవల్సిన తహసీల్దార్ గ్రామస్తుల సమక్షంలో సర్వే నిర్వహించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..!?

జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ అనగా జిల్లాకు పాలన అధికారి. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ జిల్లాలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసే క్రమంలో జిల్లా కలెక్టర్ పాత్ర కీలకంగా ఉంటుంది. ఏ శాఖకు సంబంధించిన జిల్లా ఉన్నాతాధికారి అయినా జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటించవల్సిందే. కలెక్టర్ నిర్ణయాలను అమలు చేయవల్సిందే. కొన్ని సందర్భాల్లో ఇరిగిగేషన్ శాఖ అధికారులు మాత్రం జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా పక్కన పెట్టేస్తున్నారు. చెరువులను కాపాడే క్రమంలో రెవిన్యూ శాఖ అధికారుల సూచనలు కూడా నీటి పారుదల శాఖ అధికారులు పాటించకపోవడంతో వ్యవస్థ "ఎవరికి వారే యమున తీరే" అన్న చందంగా మారింది.

## ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా..!?

అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా అంతిమంగా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి. ప్రభుత్వ అధికారికైనా, రాష్ట్ర ముఖ్య మంత్రి అయినా ప్రజల పన్నులతో మాత్రమే ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతారు. ప్రజల పన్నులతో జీతాలు తీసుకునే అధికారులు కొందరు అధికారులు మాత్రం తాము "మోనార్క్" లమనే భ్రమలో ఉద్యోగం చేస్తున్నారు. హైడ్రా విషయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సంచలనం సృష్టించింది. ముఖ్యమంత్రి ఏ ఆదేశం ఇచ్చినా అమలు చేయాల్సిన భాధ్యత అధికారులపై ఉంటుంది. జిల్లా స్థాయిలో మాత్రం నీటి పారుదల శాఖ అధికారులు మాత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుసరిస్తున్న విధానం వేరు, తమ విధానం వేరు అనే రీతిలో వ్యవహారిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి మాత్రం గ్రామ స్థాయిలో ప్రభుత్వ చెరువు, కుంటలను సంరక్షించే బాధ్యత అధికారులపై లేదా..!? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చూడాలి మరి చెరువుల కబ్జా విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారుల తీరు ఈ విధంగా ఉంటే చెరువులను కాపాడాలనే ముఖ్య రేవంత్ రెడ్డి సంకల్పం అలానే ఉండిపోయే ప్రమాదం లేకపోలేదు.

## 402సర్వే నెంబర్ లో ఇప్పుడున్న ప్రభుత్వ భూమి ఎంత..!?

402సర్వే నెంబర్ లో ప్రభుత్వం, రెవిన్యూ శాఖ రికార్డుల ప్రకారం 11.33గుంటల భూమి ఉందని రికార్డులు చెప్తున్నాయి. కానీ అందులో రెండు ఎకరాల వరకు భూమి కబ్జా కాబడిందని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. బహిరంగ విచారణ జరిపి ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రజల నుండి డిమాండ్ వినిపిస్తుంది. రెవిన్యూ శాఖ వద్ద సర్వే జరిపి వివరాలను వెలికి తీసే సాంకేతిక పరిజ్ఞానం, సాంకేతిక పరికరాలు లేవా అని ప్రజల నుండి ఒక ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ప్రజల సమక్షంలో విచారణ జరపడంలో తహసీల్దార్ గారికి ఉన్న అభ్యంతరం ఏంటి..!? అనే ప్రశ్న కూడా వినిపిస్తుంది. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అధికారులు ఇలా వ్యవహరించడం పట్ల దీని వెనకాల ఉన్న బడాబాబులు ఎవరో అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

## లక్షల్లో డబ్బులు చేతులు మారాయా..!?

ధర్మ చెరువు వ్యవహారంలో లక్షల్లో చేతులు మారాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కలెక్టర్ ఆదేశించిన కుకునూరుపల్లి తహసీల్దార్ కదలకపోవడం, సర్వే జరిపామని చెప్పడం, సర్వే జరిపే క్రమంలో ప్రజలకు ఎవరికీ సమాచారం ఇవ్వకపోవడంతో లక్షల్లో డబ్బులు చేతులు మారి ఉండవచ్చునని ప్రజలు చర్చించు కుంటున్నారు. ప్రస్తుత అధికార పార్టీకి సంబదించిన ఒక నాయకుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి దీనికి మధ్యవర్తిత్వం వహించినట్లు ప్రజలు బహిరంగంగానే తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలకే దిక్కులేకుంటే సామాన్య ప్రజలకు న్యాయం చేసేది ఎవరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వాస్తవాలకు దూరంగా తహసీల్దార్ సమాధానం..!?

ధర్మ చెరువు వ్యవహారంలో కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున రెడ్డిని తెలంగాణ పత్రిక ప్రతినిధులు వివరణ కోరగా సర్వే జరిపాము, 20గుంటల వరకు ప్రభుత్వం భూమి అన్యాక్రాంతం జరిగిందని వివరణ ఇచ్చి తర్వాత ఆ సమాధానం దాటవేసే ప్రయత్నం చేయడం గమనార్హం. బొబ్బాయిపల్లి ప్రజలు నుండి రెండు ఎకరాల వరకు అన్యాక్రాంతం జరిగింది అనే ప్రశ్న వినిపిస్తుంది. తహసీల్దార్ 20గుంటలు అని చెప్పి దాని నుండి కూడా దాట వేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇటు ప్రజల వాదనకు, అటు తహసీల్దార్ మాటలకు పొంతన కుదరక పోవడం పలు అనుమానలకు తావిస్తోంది. తహసీల్దార్ నుండి వాస్తవాలను అధికారికంగా తెలుసుకునే ప్రయత్నం చేసేందుకు తెలంగాణ పత్రిక ప్రతినిధి ఫోన్ చేస్తే తహసిల్దారు ఎత్తకపోవడం కూడా పలు అనుమానాలకు దారితీస్తుంది.

# ఎరుకల నరేందర్ హత్య పై అట్రాసిటి కేసు నమోదు చేయండి



**- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కు డివియంసి సభ్యులు పులి కల్పన పిర్యాదు.**

దుబ్బాక ప్రతినిధి, జనవరి07(తెలంగాణ పత్రిక):గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొలక్ పూర్ కు చెందిన ఎరుకల నరేందర్ హత్య కేసులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటి సభ్యులు పులి కల్పన బాధితులతో కలిసి పిర్యాదు చేశారు.కమిషన్ చైర్మన్ కలిసి నరేందర్ హత్యపై చర్చించారు. స్పందించిన చైర్మన్ నగర పోలీస్ కమిషనర్ కు నొటిస్ ఇస్తామని హమి ఇచ్చారని కల్పన తెలిపారు.గత సెప్టెంబరు నెలలో బోలక్ పూర్ కు చెందిన భవన నిర్మాణ కార్మికుడైన నరేందర్ కు బొయగూడ కల్లు దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చెయడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించా డన్నారు.మృతుడు నరేందర్ ఎస్టీ కులానికి చెందినందున హత్య కేసులో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాధితులు విజయలక్ష్మి, శారదలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి...

**- మెప్మా పిడి వేణుమాధవ్..**

హుజురాబాద్ జనవరి 07 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాలలో ఆర్థికంగా బలోపేతం అవుతున్న మహిళలు ఏర్పాటు చేసుకున్న యూనిట్లను మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్, లు సందర్శించారు. మహిళలు నెలకొల్పిన యూనిట్లను పరిశీలించి, యూనిట్ల లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే సదుద్దేశంతో మహిళలు వారు తీసుకున్న మహిళా సంఘాల రుణాల ద్వారా ఒక యూనిట్ ను ఏర్పాటు చేసుకొని, ఆ యూనిట్ నుండి ఆర్థికంగా ఎదగలన్నారు. ముందుగా వీధి వ్యాపారులకు నిర్మించిన వెండింగ్ జోన్స్ ప్రదేశాలను సందర్శించారు. వీధి వ్యాపారుల క్యాంప్ ను పిడి వేణుమాధవ్ సందర్శించారు. వీధి వ్యాపారులు విధిగా లోన్



తీసుకొని కట్టుకోవాలని అన్నారు. వీధి వ్యాపారులు ఋణాలు తీసుకున్న మాదిరిగానే, ఇన్సూరెన్స్ కూడా విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మానస, డి.ఈ.ఓ సతీష్, సి ఎల్ ఆర్ పి లు మంజుల, జ్యోతి, అర్పిలు విజయ, సరళ, అనూష, అభేద భాను, మాలతి, లత, షాహీన్ లతో పలువురు వీధి వ్యాపారులు, మహిళలు పాల్గొన్నారు...

## నేడే మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశం



సిరిసిల్ల, జనవరి 07,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహా శివరాత్రి జాతర 2025 ను పురస్కరించుకొని వచ్చే నెల 25/02/2025 నుంచి 27/02/2025 వరకు (3 రోజుల)పాటు ఉత్సవాల పై ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమావేశం నిర్వహించ నున్నారు. 08/01/2025 రోజున ఉదయం 10:30 గంటలకు రాజన్న దేవస్థానములోని ఓపెన్ స్లాబ్ హాల్లో మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశము నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు

## డాలర్ ఎందుకు బలపడుతోంది?

డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ పడిపోతోందన్న కథనాలు ఇటీవల వార్తాపత్రికల్లో ఎక్కువగా వస్తున్నాయి. ఒక నెల రోజుల క్రితం, నవంబర్ 27 నాటికి డాలర్ విలువ రూ.84.559గా ఉండేది. డిసెంబర్ 29 కల్లా అది రూ.85.5కి పెరిగింది. రూపాయి మారకపు విలువ పడిపోకుండా అరికట్టడానికి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తన విదేశీ మారకపు నిల్వల నుండి డాలర్లను అదనంగా మార్కెట్లోకి విడుదల చేసింది. నవంబర్ 22 నాటికి 657.89 డాలర్ల విదేశీ మారకపు నిల్వలు ఉంటే అది డిసెంబర్ 20 నాటికి 644.39 డాలర్ల కి తగ్గింది. అయినా, రూపాయి విలువ తగ్గిపోవడం ఆగలేదు. రిజర్వు బ్యాంకు గనుక తన డాలరు నిల్వలను అదనంగా మార్కెట్లోకి విడుదల చేయకపోయి వుంటే రూపాయి విలువ ఇంకా తగ్గిపోయి వుండేది.మన దేశ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభుత్వ నియంత్రణ కొనసాగిన కాలంలో రూపాయి-డాలర్ మారకపు విలువ స్థిరంగా ఉండేది. ప్రభుత్వం రూపాయి విలువను తగ్గించినప్పుడు మాత్రమే ఆ మారకపు రేటులో మార్పు జరిగేది. ఆ విధంగా స్థిరంగా మారకపు రేటును కొనసాగించగలడానికి కారణం ప్రభుత్వ నియంత్రణలో విదేశీ మారకపు నిల్వలు ఉండేవి. ఆ విధమైన నియంత్రణ లేకుండా పోయిన తర్వాత (నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన తర్వాత) రూపాయి విలువ దిగజారిపోవడం అనేది మొదలై కొనసాగుతూనే వుంది. 1991లో డాలర్ విలువ రూ.22.74గా ఉండేది. 2014లో మోడీ అధికారం చేపట్టే నాటికి అది రూ.62.33 అయింది. ఇప్పుడు అది రూ.85.5 దాటిపోయింది.అమెరికాలో కన్నా భారతదేశంలో ద్రవ్యోల్బణం రేటు ఎక్కువగా ఉన్నందువలన జరుగుతున్న పరిణామం కాదిది. అక్కడికన్నా ఇక్కడ ద్రవ్యోల్బణం కొంత ఎక్కువ ఉన్నమాట వాస్తవమే కాని, రూపాయి విలువ పతనానికి అది ప్రాథమిక కారణం కాదు. నిజానికి రూపాయి మారకపు రేటు పడిపోవడం వలన మన దేశంలో ద్రవ్యోల్బణం రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉంది. ముడిచమురు తదితర దిగుమతుల ధరలు రూపాయి విలువ పడిపోతున్న కారణంగా పెరిగిపోతున్నాయి. దాని ఫలితంగా అనేక సరుకుల ధరలు పెరుగుతున్నాయి. అది అధిక ద్రవ్యోల్బణానికి దారి తీస్తోంది. రూపాయి విలువ పడిపోవడానికి ప్రాథమిక కారణం ఏదైనప్పటికీ, దాని ఫలితంగా ద్రవ్యోల్బణం పెరగడం గనుక మొదలైతే, అది తిరిగి రూపాయి విలువను మరింత తగ్గించడానికి దారి తీస్తుంది. స్పెక్యులేటర్లు రూపాయి విలువ పడిపోతుందన్న అంచనాతో డాలర్లను ఎక్కువగా కొనుగోలు చేస్తారు గనుక అది రూపాయి విలువను దెబ్బ తీస్తుంది. ఇలా రూపాయి మారకపు విలువ పడిపోవడం, ద్రవ్యోల్బణం పెరిగిపోవడం అనే విష వలయం నడుస్తూ వుంటుంది.ఈ విధంగా డాలర్‌తో పోల్చితే తమ దేశ కరెన్సీ విలువ పడిపోవడం అనే ధోరణి కేవలం మన రూపాయికే పరిమితం అయి లేదు. మూడవ ప్రపంచ దేశాలన్నింటిలోనూ కనిపించే ధోరణి ఇది. అందుకే రూపాయి మారకపు రేటు పడిపోకుండా ఒక స్థిరమైన స్థాయి దగ్గర నిలబెట్టేలా ప్రభుత్వ నియంత్రణ ఉండాలని, అందుకోసం విదేశీ మారకపు నిల్వల మీద, పెట్టుబడుల రాకపోకల మీద ప్రభుత్వ నియంత్రణ ఉంటేనే ఇది సాధ్యపడుతుందని చెప్తున్నాం. ఈ విధంగా చేయడం ప్రభుత్వ నియంత్రణ ఉన్న కాలంలో, అంటే%ా%నయా ఉదారవాద విధానాలను ప్రవేశ పెట్టక పూర్వం సాధ్యపడింది.రూపాయి మారకపు రేటు పడిపోవడం అనేది ఒక్కోసారి వేగంగాను, ఒక్కోసారి కాస్త నెమ్మదిగాను జరుగుతూ వుంటుంది. ఇలా గత కొద్ది వారాలలో రూపాయి విలువ హఠాత్తుగా పడిపోవడం అనేది ఎందుకు జరుగుతోంది? మన దేశపు ద్రవ్యోల్బణ రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉండడమే కారణమని, మన విదేశీ లోటు (ఎగుమతుల విలువ కన్నా దిగుమతుల విలువ పెరిగిపోవడం) పెరిగిపోవడమే కారణమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాని ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల కరెన్సీలతో పోల్చితే డాలర్ విలువ ఎందుకు బలపడుతోంది అన్న అంశం మీద ఎవరూ దృష్టి పెట్టడం లేదు. నిజానికి ఇప్పుడు డాలర్ విలువ ఉన్నంత బలంగా గత దశాబ్ద కాలంలో ఎప్పుడూ లేదు. డాలర్ బలాన్ని సూచించే బ్లూంబెర్గ్ డాలర్ స్పాట్ ఇండెక్స్ ఈ ఏడాది ఏకంగా 7 శాతం పెరిగింది. 2015 తర్వాత డాలర్ విలువ అత్యధికంగా పెరిగింది ఈ సంవత్సరంలోనే.మామూలుగా చూస్తే ఇలా డాలర్ బలపడడం అనేది అంతుపట్టని వ్యవహారంలా కనిపిస్తుంది. ఎందుకంటే ట్రంప్ తాను అధికారం చేపట్టగానే దిగుమతుల మీద ఏ విధంగా సుంకాలను పెంచబోతున్నాడో ఇప్పటికే ప్రకటించాడు. ఇంకోపక్క ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, డబ్ల్యుటివో వంటి వివిధ అంతర్జాతీయ సంస్థలు స్వేచ్ఛా వ్యాపారం గొప్పదనాన్ని శ్లాఘిస్తూ సుంకాలను పెంచడం వంటి చర్యలు ఏ విధంగా తిరోగమన స్వభావాన్ని సూచిస్తాయో చెప్తూ తమ ప్రవచనాలను కొనసాగిస్తున్నాయి.

## చైనా మాంజా వాడకుండా నూలు దారాలనే వాడాలి




హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 7(తెలంగాణ పత్రిక)66 వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో సుమారు 500 పేపర్ కైట్స్ ర్యాలీ విద్యార్థిని విద్యార్థులచే హసన్ పర్తి యందు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు హసన్ పర్తి యందు కాగితపు గాలి పటాలనే వాడాలని చైనా మాంజా వాడకుండా నూలు దారాలనే వాడుతూ సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ప్లాస్టిక్ గాలి పటాలు చైనా మాంజా దారాలతో గాలి పటాలను ఎగురవేయడం ద్వారా పక్షులు జంతువులు చివరికి మనకు కూడా ప్రాణాంతకంగా మారుతుందని ప్లాస్టిక్ మరియు చైనా మాంజా దారాలను వాడొద్దని ఈ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని నినాదాలు చేస్తూ ఊరేగింపు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ పాఠశాల పర్యావరణ మిత్ర ఆధ్వర్యంలో పేపర్ కైట్స్ ర్యాలీ నిర్వహించడం సంతోషకరమని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ హితమైన కాగితం గాలిపటాలను ఎగురవేయడం ద్వారా పక్షులు జంతువులు ఇతర ప్రాణులకు రక్షణ కల్పించినట్లు అవుతుందని అదేవిధంగా విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎవరికి వారు పరిష్కరించుకునే నైపుణ్యాలు సర్వైవికల్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని బోధించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాంకరణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో అనేక పర్యావరణహిత కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ పేపర్ కైట్స్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని మన పాఠశాల నిర్వహిస్తున్న పర్యావరణహిత కార్యక్రమాలకు ఇద్దరు రాష్ట్రపతులు ఇద్దరు గవర్నర్లు కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులచే అధికారులు అనేక స్వచ్ఛంద సంస్థలచే అవార్డులు రివార్డులు సాధించడం జరిగిందని ఇకముందు కూడా పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధము నీటి సంరక్షణ పర్యావరణహిత దీపావళి హోలీ పండుగలను నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులుగా మీరు తమ ఇండ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తద్వారా ఇప్పటినుండే పర్యావరణ పరి రక్షణకు తోడ్పడుతూ రాబోయే తరాలకు మంచి ఆహ్లాద కరమైన ప్రకృతిని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ వెంకట్ ఈ ప్రవీణ్ ఈ వెంకటేశ్వర్లు వై అరుణ సిహెచ్ సుచిత్ర సిహెచ్ సంధ్య జి



సంధ్య సరిత గీత రాధాకుమారి సబిహా ప్రవళిక మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్షా సమావేశం...

పాలకుర్తి జనవరి 07 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యాకేజ్-6 కింద ఉన్న పాలకుర్తి రిజర్వాయర్ చెన్నూరు రిజర్వాయర్ పనుల పురోగతిపై చర్చించారు. అలాగే, పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా సాగునీటి పరిస్థితి, పంటల సాగునీరు అందుబాటుపై అధికారులను ప్రశ్నించారు..పాలకుర్తి రిజర్వాయర్, చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణం, నిర్వహణ, నీటి నిల్వ సామర్థ్యంపై సమగ్రంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్ల పనులు పూర్తికాకపోవడంపై అధికారులను ప్రశ్నించారు.వీటిని నిర్దేశిత గడువులోపు పూర్తి చేసి, సాగునీటి అవసరాలను తీర్చాలని దేశించారు.నియోజకవర్గంలోని ప్రధాన పంటల సాగునీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సాగునీరు నిరంతరంగా అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ఎక్కడైనా నీటి లీకేజులు, కుడిసెనుగుల సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఎక్కడైనా పనుల ప్రగతిలో ఆటంకాలు ఉంటే వాటి పరిష్కారానికి అవసరమైన ఎస్టిమేషన్లు సిద్ధం చేసి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు.నిధుల కేటాయింపు కోసం తగిన ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్థులు, రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. నీటి పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచి రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో ప్రభుత్వం దృష్టి సారిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సాగునీరు మాత్రమే రైతుల ఆర్థిక స్థిరత్వానికి బలమైన ఆధారమని ఆమె వివరించారు. ప్రతి ఒక్కరికి నీటి హక్కు అందేలా, పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పనులు ఆలస్యం కాకుండా, సకాలంలో పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఉద్బోధించారు.ప్రాజెక్టుల పూర్తి స్థాయి అమలు ద్వారా సాగునీటి లబ్ధిదారులు ఎక్కువమందికి చేరేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యాన్ని ఉపయోగకరంగా తీర్చిదిద్దడంలో నూతన సాంకేతికతను ప్రవేశపెట్టాలని ఆమె చెప్పారు.ఇరిగేషన్ శాఖ అధికారులు రిజర్వాయర్ల పనులు, నీటి సరఫరాపై నివేదికలను సమర్పించారు.సాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నీటి పంపిణీలో ఏదైనా సమస్య ఉంటే వాటిని త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.ఈ సమీక్ష రైతుల సమస్యలను అర్థం చేసుకుని, వాటికి



పరిష్కారం చూపడంలో కీలక మైలురాయిగా నిలిచింది.శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి మార్గదర్శకతతో రాబోయే కాలంలో పాలకుర్తి నియోజకవర్గం సాగునీటి కేటాయింపుల్లో అనుకూల మార్పులు చోటు చేసుకుంటా యని ఆశాభావం వ్యక్తం చేశారు.రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ లు, డిఈ లు, ఏఈ లు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి

**- అన్ని పనులు నాణ్యతతో శశ్వతంగా నిలిచే విధంగా ఉండాలి.**

**- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు.**

**మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం (మేడారం) జనవరి07 ములుగు జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 12 నుండి 15వ తేదీ వరకు జరగనున్న మినీ మేడారం జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. జాతర సందర్భంగా జరిగిన చిన్న చిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. రానున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మంగళవారం సాయంకాలం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శభరీష్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న పనుల అంచనా వివరాలను మంత్రికి సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మినీ మేడం జాతరను పురస్కరించుకొని గత పక్షం రోజులుగా భక్తులు రాక పెరిగిపోయిందని, ఫిబ్రవరి మొదటి వారం నుండే భక్తుల తాకిడి అధికం కానున్న సందర్భంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారం జాతరకు వచ్చి అన్ని లింక్ రోడ్లను జనవరి 31 లోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అమ్మవార్ల ను భక్తులు దర్శించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుద్ధ్య లోపం జరగకుండా ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని డిపిఓను ఆదేశించారు. ఐదు రోజులపాటు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతోపాటు, పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు వద్ద మహిళా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం



బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక షెడ్యూల్ ఏర్పాటు చేయాలని, భక్తులకు అవసరమే పనులను త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లా అధికారులు సమర్పించిన అంచనాల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అవసరం కానున్న నిధులను మంజూరు చేయిస్తానని, జాతర విషయంలో జిల్లా యంతరంగంతో పాటు ఐటిడిఏ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారుఈ సమావేశం లో ఎండోమెంట్ ఈ ఓ రాజేందర్, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఏ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తులు మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ చించివేత

**- ఆగ్రహించిన ఎమ్మార్పీఎస్**


**- గంభీరావుపేట పట్టణ బంద్ కి పిలుపు**

**సహకరించాలని విజ్ఞప్తి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 7 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో నూతన సంవత్సర సంక్రాంతి మరియు ఉగాది శుభాకాంక్షలతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దుకాణాల సముదాయం పై భాగాన ఫ్లెక్సీని ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీ ని చించివేశారని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద ఆందోళన చేశారు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై శ్రీకాంత్ ఆందోళనకారులను



చదరగొట్టి దుండగులను పట్టుకొని చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన విరమిస్తూ రేపు గంభీరావుపేట పట్టణ కేంద్రాన్ని బందుగా



పాటించాలని స్థానిక వ్యాపారస్తులను కుల బాంధవులను ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు

## వేములవాడ రాజన్న గుడిలో హుండీ ఆదాయం లెక్కింపు



వేములవాడ జనవరి 07 తెలంగాణ దినపత్రిక వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం హుండీ ఆదాయం లెక్కింపు చేపట్టారు. పోలీసు, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఈవో వినోద్ రెడ్డి సీసీ కెమెరాలో లెక్కింపు ప్రక్రిను పర్యవేక్షిస్తున్నారు. స్వామివారి హుండీ ఆదాయం ప్రతినెల భారీగా వస్తుందని వారు చెప్పారు. హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ జనవరి 07 తెలంగాణ దినపత్రిక వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం గ్రామంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ షాది ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్లకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యేకు అర్బన్ మండల కాంగ్రెస్ నేతలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు.

## శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షున్ని సన్మానించిన కవ్వగుడ గ్రామస్తులు



. శంషాబాద్ ప్రతినిధి,జనవరి 07,తెలంగాణ పత్రిక..శంషాబాద్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మోహన్ రావుకు మంగళవారం నాడు కావ్వగూడ బిఆర్ఎస్ కమిటీ తరుపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాటి మురళీ, కుక్కల రాజు, రోడ్డ రాజు, మామిల కృష్ణ, కంచే జంగయ్య,రొడ్డ రవి,రోడ్డ రాజు, చింత కుంట సాయి గౌడ్, రోడ్డ క్రాంతి కుమార్, కుమార్రిగూడెం నవీన్, మంగళారం అనురాగ్ పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు..

## ఉత్తముడికి విధేయుడిగా ముందుకు సాగుతా....



**- కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు నరసింహరావు**

మఠంపల్లి,జనవరి 7(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి విధేయుడిగా ప్రజలతో మమేకమై ముందుకు సాగుతానని కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాఖం నరసింహరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొని పోయి ప్రభుత్వపరంగా వచ్చిన నిధులతో పనులు పూర్తి చేయించినట్లు అదేవిధంగా తన స్వంత ఖర్చులతో కొన్ని పనులు పూర్తి చేస్తునట్లు తెలిపారు. గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి బ్రహ్మరథం పడుతున్నరని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# మాట తప్పిన సిఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి..

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

కరీంనగర్(తెలంగాణ పత్రిక, జనవరి, 07)కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట మాట మార్చి మోసం చేసిందని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ..ఇప్పటికే ఒక్కో ఎకరానికి రూ. 17,500 బాకీ పడి, ఇప్పుడు సంవత్సరానికి రూ. 12000 మాత్రమే రైతు భరోసా ఇస్తామని మాట తప్పిన రేవంత్ సర్కార్ పై మండిపడ్డ సుంకె రవిశంకర్ రైతులు..కపట కాంగ్రెస్ పాలనలో రోడ్లపైనే న్నదాతలుఇందిరమ్మ రాజ్యంలో యూరియా కొరత – రైతుల కలతతెలంగాణలో మళ్లీ మొదలైన క్యూ లైన్లుచివరకు సవాలక్ష ఆంక్షలతో రైతులు డిక్లరేషన్ ఇవ్వాలని నిబంధన రుణమాఫీ, రైతుభరోసా కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూపులుయూరియా కోసం కాళ్లు లాగుతున్నా తప్పక నిలబడాల్సిన క్యూ లైన్లురైతుభరోసా మీద చర్చ లేదురుణమాఫీ మీద సమీక్ష లేదుసాగునీళ్ల మీద సమీక్ష లేదుకరెంటు సరఫరా మీద సమీక్ష లేదురైతు ఆత్మహత్యల మీద సమీక్ష లేదునువ్వు ఎకరానికి 17500 రూపాయలు ఒక్క రైతుకి అప్పు ఉన్నావ్ అది నువ్వు తిరుస్తావా నిఅయ్య తీరుస్తాడాఈరోజు ఐతే 10,000 నేను వచ్చినకా 15,000 వేస్తాను అని జనం సాక్షిగా మాట్లాడిన నువ్వు నేడు మాట తప్పడం రైతులని ప్రజలని ఆశ్చర్యానికి గురి చేస్తుందిఆనాడు నీ పార్టీ ప్రభుత్వం లోకి రావడానికి ఎన్నో మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలని మభ్యపెట్టి ఓట్లు వేపించుకొనినేడు రైతులని మోసం చేస్తున్న రేవంత్ రెడ్డివెంటనే రాజీనామా చెయ్యాలి.నాడు 5000 బిచ్చం వేస్తున్నావా, నేను అధికారంలోకి వస్తే ఎకరానికి 7500 ఇస్తాను అని మాట్లాడి నేడు 6000 మాత్రమే ఇస్తానుఅని సిగ్గు తప్పి మాట్లాడడం చాలా బాధకరం రైతు రుణమాఫీకి రామ్ రామ్ చెప్పినవ్ 2014 ముందు ఆంధ్ర పాలకుల చేతులో రాష్ట్రం ఉన్నపుడు ఎట్ల ఐతే ఎరువుల కొరత ఉండెనో నేడు మళ్ళీ రాష్ట్రంల ఎరువుల కొరత తెప్పించినావ్ సరే రైతు బందు అయినా మాట ప్రకారం చేస్తావేమో అని చివరి వరకు రైతులు నీ మీద నీ మాట నమ్మకం పెట్టుకుంటే నేడు దాన్ని కూడా వమ్ము చేసినవ్ రైతుల ఆగ్రహాన్ని ఎదురుకోవడానికి సిద్దంగా ఉండు రేవంత్నీ ఈ తప్పుడు పరిపాలనని తిప్పికొడతాం.ఒక్క రైతుకు 17500 అప్పు ఉన్నావ్ రేవంత్ రెడ్డి అవ్వి ఎప్పుడు తిరుస్తావో నువ్వు మాట ఇచ్చినట్టు ఎప్పటి నుండో 15000 ఎప్పటి నుండి ఇస్తావో తెలంగాణా ప్రజానీకానికి సమాధానం చెప్పాలివరంగల్ డిక్లరేషన్ లో ప్రజల సాక్షిగా మాట ఇచ్చి నేడు మాట తప్పడాన్ని ఏం అనాలో కూడా అర్థం కాని పరిస్థితి ఒడ్డెక్కెదాకా ఓడ మల్లనా ఒడ్డెకినాక బోడ మల్లనా అనే సామెత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సరిగ్గా సరిపోతుందిఆనాడు ఏ రైతులని ఐతే ఓట్ల కోసం మోసపూరిత మాటలు చెప్పి నీ వెనక తిప్పుకోని ఓట్లు





వేసినా ఈరోజూ ఇట్ల మోసం చేసినవో ఆ రైతులే ఊర్లోకి వస్తే ఊరికించుకుంటూ కొడుతారు

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**- ప్రధాన కూడళ్లలో, అప్రోచ్ రోడ్డు ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు**

**- ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు**

**- అవసరమైన రహదారులకు రోడ్డు మరమ్మత్తు చర్యలు చేపట్టాలి**

**- రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ**

**- రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలి**

**- రహదారులకు ఇరువైపులా పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలి**

**- రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**



సిరిసిల్ల , జనవరి07,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్ అండ్ బీ రోడ్లు, పంచాయతీ రోడ్ల వద్ద ఉన్న , మున్సిపాలిటీ పరిధిలో గల ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించాలని, రోడ్లమీద వాహనాలు పార్కింగ్ చేయకుండా తగు చర్యలు చేపట్టాలని చూడు అధికారులను ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో, అప్రోచ్ రోడ్డు ల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేనందున అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు పార్కింగ్ స్థలాలు, ఫూట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి సంబధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై వ్యూ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని, అవసరమైన చోట డివైడర్లు స్పీడ్ బ్రేకర్లు,స్పీడ్ కంట్రోల్ లైట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో జంక్షన్ రోడ్ల వద్ద అవసరమైన స్పీడ్ బ్రేకర్, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, సరుకు రవాణా వాహనాలు ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ప్రతి వారం ఒకరు చనిపోతున్నారని, దిని నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచిస్తూ జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే తంగళ్ళపల్లి, తిప్పాపూర్ %శ% రోడ్, గంభీరావుపేట్, కోనరావుపేట ముస్తాబాద్, చందుర్తి, బోయినపల్లి, కోదురుపాక జంక్షన్ వంటి 13 ప్రదేశాల్లో బ్లాక్ స్పాట్ లకు గుర్తించి అక్కడ రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా ప్రమాద నివారణ చర్యలు సూచించే గోడ ప్రతులు, పోస్టర్లను ఆవిష్కరించినారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్ అండ్ బీ. ఈ.ఈ. వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ , మున్సిపల్ కమిషనర్లు, లావణ్య,అన్వేష్, పి.అర్.ఈఈ సుదర్శన్ రెడ్డి , జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పంచాక్షరి, ఆర్.టి.సి. డి.ఎంలు, నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలి...

**- విద్యాలయాల ఆవరణలో స్వచ్ఛత పనులు చేపట్టాలి**

**- ఎంపీడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల, జనవరి07,(తెలంగాణ పత్రిక)ప్రతి గ్రామం శుభ్రంగా ఉండేలా పరిశుభ్రత పనులు చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. స్వచ్ఛత, పరిశుభ్రత తదితర అంశాలపై జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు,ఇతర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నిత్యం ఉదయం 9 గంటలకు కార్యాలయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామంలో ఎక్కడా నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, మురికి కాలువలు లేని చోట కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మించాలని ఆదేశించారు. తాగు నీరు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పైప్ లైన్ లలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే సరి చేయించాలని సూచించారు. ప్రతి రోజూ గ్రామాల్లో సేకరించే చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి, సెగ్రిగేషన్ చేయించాలని పేర్కొన్నారు. కంపోస్టు ఎరువు తయారు చేసి విక్రయించాలని వివరించారు. ఇంకా ఎక్కడైనా వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించుకొని వారు ఉంటే వారికి పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి ఇతర పన్నులు 100 శాతం వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాలయాల పై ప్రత్యేక దృష్టిజిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాలయాలు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాలయాల ఆవరణలో చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని, చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు. ప్రతి విద్యాలయానికి నిత్యం నీరు సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, డీఎల్పీఓ నరేష్, ఎస్బీఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మాస్కు ధరించండి నిర్లక్ష్యం వద్దు...

**- తెలంగాణలో సేమ్ సీన్ రిపీట్ అవుతుందా?**

సిరిసిల్ల, జనవరి 07,(తెలంగాణ పత్రిక)హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. నమస్కారం ముద్దు %–% హ్యాండ్షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొక రికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యం లో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు. మీరు పాటించవలసిన జాగ్రత్తలు 1)ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి. 2)తరుచుగా సబ్బు లేదా శానిటైజర్తో




చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. 3)జన సమూహాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. 4)రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. 5)వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. 6)జలువు, దగ్గు విపరీతంగా ఉంటే.. తప్పనిసరిగా డాక్టర్ను సంప్రదించాలి.

# డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక

మఠంపల్లి, జనవరి7,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం అల్లీపురం గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ నూతనగ్రామ కమిటీ ఎన్నిక గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజీవ్, గౌరవ దారులు లక్ష్మయ్య, విజయ్,నరేందర్,సంజీవ్ రావ్, పెద్ద మాధవరావ్, ఇంజమూరి వెంకటేష్ అధ్యక్షన సోమవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నూకపంగు సుధాకర్,ఉపాధ్యక్షులు గా చిన్నపంగు మనోజ్,ప్రధాన కార్యదర్శి గా పొట్టేపంగు అశోక్,సహాయ కార్యదర్శి గా మేధర వీరబాబు,యన్.థామస్ కోశాధికారి గా చిన్నపంగు చిన్న మల్లేష్,సహాయ కార్యదర్శులుగా ఇరుగు వినోద్,పాతకోటి అఖిల్,నందిపాటి రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమంలో మండల ఎం ఆర్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి చిన్నపంగు మధు, ఎం స్ ఫ్ మండల అధ్యక్షులు బుడిగ అనిల్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమి అప్పగింత

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో అందజేత**

**- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి**

సిరిసిల్ల, జనవరి 07,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన సున్పుల కుమారస్వామి తిరిగి ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన సంచుల కుమారస్వామి గ్రామ సర్వే నెంబర్ 464లో గల 3 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎవరైనా భూ



ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని

కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం కిసాన్ మొదలైన ప్రభుత్వ



పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటిదాకా దాదాపు 250 ఎకరాలు ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# జె సి ఐ ఇండియా ప్రెసిడెంషియల్ శిక్షణ లో 2025 జె సి ఐ ఇందూర్ అధ్యక్షురాలు గౌతమి చంద్రశేఖర్





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి07 తేది 6 జనవరి నుండి 8 వరకు తిరుపతి లో నిర్వహిస్తున్న జె సి ఐ ఇండియా అధ్యక్షులు శిక్షణా శిబిరం లో 2025 జె సి ఐ ఇందూర్ అధ్యక్షురాలు గౌతమి చంద్రశేఖర్ హాజరవుతున్నారు, ఇట్టి శిక్షణ శిబిరం లో రెండు తెలుగు రాష్ట్రాల జోన్ 4, 12, 26 ల 2025 కు ఎన్నుకోపడ్డ అధ్యక్షులకు బాధ్యతల తో కూడిన వివిధ అంశాలపైన పూర్వ జాతీయ అధ్యక్షులు మరియు పూర్వ జాతీయ ఉపా అధ్యక్షులు, నేషనల్ ట్రైమర్స్ అయినటువంటి శిరీష్ దండు, రజిత పూసారల, హర్షవర్ధన్ లు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.కార్యక్రమం లో ముఖ్య అతిథిగా 2025 జాతీయ అధ్యక్షులు అంకుర్ జుంజున్వాల, ఉపాధ్యక్షులు సుమిత్ గోయల్,%ూ= ఒ% మార్కెటింగ్ అధికారి కిరణ్ బంటు, జోన్ 4,12 ,26 అధ్యక్షులు సొంతోష్, చతుర్వేది ఉట్కూరు , భారత్ లు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను సరఫరా చేయాలి...

**- ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి**

**- ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ**

**- నర్సంపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద మహిళల ఆందోళన**

నర్సంపేట జనవరి 7( తెలంగాణ పత్రిక ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను చౌక ధరలకు అందించాలని సంక్రాంతి పండుగకు సన్న బియ్యం సరఫరా చేయాలని ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి తహసిల్దార్ కి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ... గత ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ఆశాజనకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి కి వచ్చాక సకాలంలో అమలు చేయకుండా మోసం చేస్తున్నారని,ఈ క్రమంలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో పేద,మధ్యతరగతి ప్రజానీకం కనీస అవసరాలు తీర్చుకోలేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని, ధరలు నియంత్రిస్తామని, నిత్యవసర వస్తువులను చౌక ధరలకు రేషన్ షాపుల ద్వారా అందిస్తామని, సన్న బియ్యం తక్షణమే అమలు చేస్తామని చెప్పి కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. లేనిపక్షంలో మహిళలను సమీకరించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున



ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డి డబ్ల్యు జిల్లా కమిటీ సభ్యురాలు చొప్పరి పద్మ, మైదం పద్మ, నాయకురాళ్ళు గనిపాక బిందు, విజయ, సమ్మక్క, లక్ష్మి,పుష్ప, జయ,లక్ష్మి, పిట్టల పద్మ, విమల తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ -టిడబ్ల్యూటియు కాగజనగర్ -మండల నూతన కార్యవర్గం ఎన్నిక

కొమురంభీమ్ ఆసిఫాబాద్ కాగజనగర్ 07,తెలంగాణ పత్రిక తెలంగాణ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం కాగజనగర్ - మండల్ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి.రాజేంద్ర ప్రసాద్, రాథోడ్. రవీందర్ తెలిపారు,కాగజనగర్ మండల్ కేంద్రం లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల లో మంగళవారం సర్వ సభ్య సమావేశం జరిగింది,జిల్లా అధ్యక్షులు .రాథోడ్ రవీందర్,రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిడం. ధర్మారావ్. నివేదికను ప్రవేశపెట్టగా చర్చ ఆమోదం అనంతరం ఎన్నికల అధికారి పరిశీలికులు జిల్లా అధ్యక్షులు రాథోడ్. రవీందర్.ముదుబాల. రాజేంద్రప్రసాద్ . నిర్వహణలో 2024 -26 రెండు సంవత్సరాలకు కాగజనగర్ మండల్ నూతన కార్యవర్గాని ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు,మండల్ అధ్యక్షులు,కుంరం. శంకర్ ప్రధాన కార్యదర్శిగాజాదవ్. సాగర్,సంయుక్త కార్యదర్శులుసబ్బానీ. అభినవ్,కుర్సెంగా. శంకర్,అజ్మీరా. రవీందర్, పెందోర్. ప్రేంసాగర్,నైతం. లక్ష్మన్,ఉపాధ్యక్షులు కుంరం. మధుసూదన్ గేడం. చరణ్ దాష్,కోశాధికారి సిడం. ధర్మారావ్,కార్యదర్శులుసిడం. లక్ష్మన్,నాగేష్,ఎర్మా. చందు మహిళా కార్యదర్శులుప్రీతిజాదవ్. కస్తూరిఏకిగ్రివింగా ఎన్నుకోవడం జరిగింది, నూతనంగా ఎన్నుకోబడ్డ మండల కార్యవర్గ సభ్యులును సన్మానించారు,ఎన్నికల అనంతరం జిల్లా అధ్యక్షులు రాథోడ్. రవీందర్ మాట్లాడుతూ విద్యా రంగం ఉపాధ్యాయ సమస్యలపై తెలంగాణా రాష్ట్రట్రైబల్ టీచర్స్ యూనియన్ ప్రాతినిధ్యం చేస్తూ,ఉద్యమ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతుందనితెలంగాణా రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంఘం ఇది మన మాతృ సంస్థ అని గిరిజన సంక్షేమ శాఖలో ప్రాథమిక పాఠశాల ల కు గిరిజన విద్యా వికాస కేంద్రం అని పేరు ను గిరిజన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గా మార్పించిన ఘనత గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం దే నని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,సిఆర్టి (ఉపాధ్యాయ) సమస్యలను ప్రభుత్వం అతి తొందరగా పరిస్కారం చూపాలని. సిఆర్టి ల సమ్మె కాలానికి ఎటువంటి శరతు లేకుండా జీతం ఇవ్వాలని. ఎటువంటి హామీలు అయితే ప్రభుత్వం సోదరులకు ఇచ్చి సమ్మె విరమింప చేయించిందో వాటనింటిని పరిష్కరిస్తూ పనికి తగ్గిన గౌరవ వేతనం ప్రతి నెల ఇచ్చే విధంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము,ప్రభుత్వం ఇచ్చిన ఉపాధ్యాయ హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు,పాత బాకీ డీఏలను వెంటనే ఇవ్వాలి,ఈ కుబేర్ పేరుతో జాప్యం జరుగుతున్న పెండింగ్ బిల్లను మంజూరు చేయాలలని,ఆశ్రమ పాఠశాల లో పని చేస్తున్న ఉపాధ్యాయులు పైనా పని ఒత్తిడి తగ్గించాల్సిందిగా ప్రభుత్వం దృష్టిలో సమస్య తీసుకోని వెళ్లాలని. గిరిజన ప్రాంతం లో ఆంగ్ల మధ్యమంలో పదవ తరగతి లో వంద శాతం రిజెల్ట్ రావాలని ఉన్నత



అధికారులు ఒత్తిడి మానుకోవాలని.ఆశ్రమ పాఠశాల లో ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన మెనూ ఆచరణ సాధ్యం కాదని డైట్ ఛార్జ్ పెంచి నూతన మేనో పైనా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము ఈసందర్భంగా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయసంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు ముదుబాల. రాజేంద్రప్రసాద్ . మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పైనా రాజి లేని పోరాటం చేస్తామని సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తమని చెప్పారు,ఈ కార్యక్రమంలో. నైతం. లక్సమన్, ఆత్రం. గోపాల్,పెందోర్. ప్రేమ సాగర్ కాగజనగర్ మండలం నుంచి వచ్చినా సంఘం భాద్యులు సీనియర్ కార్యకర్తలు, సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మానసిక వ్యాధులు ప్రథమ చికిత్స పై అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 7 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నర్మల గ్రామంలోని గురుకుల సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్లో మంగళవారం రోజున ప్రముఖ సైకియాట్రిస్ట్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో హాస్టల్లోని బాలికలకు మానసిక వ్యాధులు పై మరియు ప్రథమ చికిత్స పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ సిహెచ్ ఓ రమేష్ ప్రిన్సిపాల్ సృజన వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సిపిఐఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

మఠంపల్లి, జనవరి7,(తెలంగాణ పత్రిక) ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్రం 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లకమిటి సభ్యులు భూక్యా పాండు నాయక్,మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి పోరాటాల సారథి కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ ఒకటే అని ఆయన మాట్లాడారు రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న ఇక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరు కెరటం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మాత్రమే అని ఆయన అన్నారు. అంతేకాదు కష్టజీవుల పార్టీ సిపిఎం తెలంగాణ నాలుగో రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 25-28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయి.కాబట్టి తెలంగాణ ఏర్పాటు శతాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీయడం లేదు అని ఆయన అన్నారు. అంతేకాదు కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తోంది. కూలీలు అసంఘటితారంగా కార్మికుల బతుకులు దేనియంగా ఉన్నాయని అంతేకాదు కౌలు రైతులను గుర్తించడానికి ప్రభుత్వం సిద్ధపడలేదు వృత్తిదారుల సమస్యలు ఊబిలో కూరుకుపోయినారని ఆయన అన్నారు. ఒక్కరేమి రాష్ట్రంలోని అన్ని రంగాల ప్రజలు సంక్షోభంలో ఉన్నారని నిరంకుశ పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి ఆరు గ్యారెంటీలో అనేక వాగ్దానాలు నమ్మి ప్రజల్లో కాంగ్రెస్ను గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూ పోరాటం నడిపింది ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని తీసింది నిరాసితులకు అండగా నిలిచింది కేవలము సిపిఎం పార్టీని అని ఇది గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచుపెడుతుందని.అంబానీ ఆదానీల సర్కారుగా మోడీ సర్కార్ మారిందని ఆయన అన్నారు. కేంద్రంలో ఇప్పటివరకు పెట్రోల్ డీజిల్ గ్యాస్ పేద ప్రజలు బ్రతకలేని దుర్భారతిలోని కి



ప్రజలను విమర్శించారు.అంతేకాదు వికాసిత భారత్ అంటూ అందమైన పదాలు చెబుతూ ప్రజలను సమస్యల ఊబిలో ముంచేస్తుందని ఆయన న్నారు.ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, పొడి శెట్టి రాము, ఎం రాజు, పగడాల జయరాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆలేటి ఎల్లవ్వ తల్లి జాతర పనులు ప్రారంభం



పాలకుర్తి జనవరి 07(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో కొలువైవున్న శ్రీ ఆలేటి ఎల్లవ్వ తల్లి జాతర సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి జాతర పనులు మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

పాలకుర్తి,జనవరి 07 (తెలంగాణ పత్రిక)బీ మలంపల్లి గ్రామానికి చెందిన గర్వ%శీ%దుల అశోక్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం,కూరగాయలు,నిత్యావసరాలను ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన చిలకాని భాస్కర్ (టీచర్)కి ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబసభ్యులు మరియు ట్రస్ట్ ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు



# రైతు భరోసా అన్నదాతకు నిరాశ....

## - స్రవంతి మోహన్ రావు, బైరెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో రైతుల ధర్నా.





ఎలిగేడు, జనవరి07, (తెలంగాణ పత్రిక)– కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కోతలు, ఎగవేతలు, మోసాలు, అని టిఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. హామీల అమలులో కోతలు పెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి ఏ మాత్రం నైతిక విలువలు ఉన్న వెంటనే రైతులకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కోరారు. ఎలిగేడు మండల కేంద్రంలో మంగళవారం రోజున పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ రైతుబిడ్డ దాసరి మనోహర్ రెడ్డి ఆదేశానుసారం, ఈరోజు ఎలిగేడు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, తాజా మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు ఆధ్వర్యంలో, ఎలిగేడు మండల 12 గ్రామాల నాయకులు, కార్యకర్తలు, రైతులతో, పెద్ద ఎత్తున రైతుల పక్షాన దారుణ చేయడం జరిగిందని. ఇప్పటివరకు రైతుల కొరకు మూడుసార్లు ధర్నా చేయడం జరిగిందని అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి సంవత్సరం పూర్తి కావచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినంక కూడా ఆరు హామీలను కూడా అమలు చేయకపోవడం రైతులకు రుణమాఫీ అయితే నేమి, రైతు బంధు అయితేనేమి, వట్లకు బోనస్ ఇస్తానని చెప్పి సన్న రకం వడ్లకు మాత్రమే బోనస్ ఇవ్వడం ఇవన్నీ చూస్తుంటే రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని కోరారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే సంత గ్రామమైన శివపెల్లి గ్రామంలో రుణమాఫీ పూర్తి మొత్తంలో అయినా నేను రాజకీయాలకు దూరంగా ఉంటానని అలాగే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాన పదివేల రూపాయలు ఇస్తే, ఆ పదివేల రూపాయలు వద్దు 15వేల రూపాయలు ముద్దు అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా చూస్తే రూ. 12,000 రూపాయలు మాత్రమే ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్రవంతి మోహన్ రావు, బైరెడ్డి రామిరెడ్డి, తంగేళ్ల కుమార్, గోల లక్ష్మణ్, జల్లి రమేష్, బాబయ్య, తిరుపతి రెడ్డి, సాయి, అనిల్, కుమార్, నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన దమ్మన్నపేట్ మోడల్ స్కూల్ విద్యార్థిని




**- సోషల్ టాలెంట్ టెస్ట్ లో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 7గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మోడల్ స్కూల్ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని ఆర్ విష్ణుప్రియ తేదీ 04 01 2025 శనివారం రోజున జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించగా ఆర్ విష్ణుప్రియ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది తేదీ 21 01 2025 రోజున హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయిలో జరిగే సోషల్ టాలెంట్ టెస్ట్ లో ఆర్ విష్ణుప్రియ పాల్గొనబోతున్నారు రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపల్ ఏ శ్రీలత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుమలత బాబుజాన్ శ్రీనివాస్ అంజుమ్ చంద్రశేఖర్ రేణుక అబ్దుల్ రహూఫ్ సుహాసిని నరేష్ వెంకటేష్ ఆనంద్ లక్ష్మి జ్యోతి ప్రవీణ తదితరులు అభినందిస్తు రాష్ట్రస్థాయిలో జరగబోయే టెస్టులో విజయం సాధించేలా కృషి చేయాలని విద్యార్థినికి సూచించారు

# నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




జూలపల్లి,జనవరి–07 (తెలంగాణ పత్రిక) : పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సంపత్ కుమార్ ని మంగళవారం జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలపల్లి మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని అన్నారు. ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు మనమండ్ల శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్, మాజీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు జానప తిరుపతి, యూత్ కాంగ్రెస్ కోనరావుపేట గ్రామ శాఖ అధ్యక్షులు దాడి కుమార్, యూత్ కాంగ్రెస్ వర్కాపూర్ శాఖ ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, నేరువాట్ల మహేందర్, మనుమండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యంలో చిన్నారులకు గజ్జ పూజ....



పాలకుర్తి,జనవరి 07(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం పద్మనయన కూచిపూడి కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు గజ్జపూజ మహోత్సవం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువు కిరణ్ కుమార్ ఆచార్య ఆధ్వర్యంలో పాలకుర్తి ,జనగాం ,స్టేషన్ఘన్పూర్ విద్యార్థినిలు పాల్గొనగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల తల్లిదండ్రులతో పాటు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 07తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్,మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరిక్షలు అయిన గ్రూప్ -1 ప్రిలిమ్స్,గ్రూప్ -2, గ్రూప్ -3 మరియు గ్రూప్ -4 పరిక్షల కోసం కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ పోటీ పరిక్షలు,రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు పోటీ పరీక్షలు మరియు బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీస్ అభ్యర్థులకు జిల్లాలో ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించనుంది . ఆఫ్ లైన్ ద్వార డిగ్రీ పూర్తి చేసుకున్న మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడమైనది. ఇట్టి ఉచిత శిక్షణ 4 నెలలు ఇవ్వబడును. కావున అర్హత మరియు ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు(ముస్లిం,క్రైస్తవులు,సిక్కులు బద్దులు,జైనులు,పార్సికులు) తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం,కుల ధృవీకరణ పత్రం, డిగ్రీ మార్క్స్ మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు(2) జనవరి–16 వ తేదీ లోపు సంప్రదించ వలసినదిగా కోరనైనది. మరిన్ని వివరములకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము, నిజామాబాద్ జిల్లా,కొత్త కలెక్ట్ రేట్ 2వ అంతస్తు రూమ్ నెం.221 నందు మరియు ఫోన్ నెం: 9700351786 కు సంప్రదించ వలసినదిగా కోరనైనది. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోగలరని కె.కృష్ణ వేణి జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికాణి తెలియజేశారు.

# చైనా మాంజా విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరం...

## - చైనా మాంజా వినియోగిస్తే సమాచారం ఇవ్వండి - ఎస్సై అశోక్



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జనవరి 7 (తెలంగాణ పత్రిక): సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలను ఎగరవేయడానికి ఉపయోగించే చైనా మంజా వాడకాన్ని కేంద్ర పర్యావరణ చట్టం( నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్–2016) ప్రకారం నిషేధించడం జరిగిందని లోకేశ్వరం ఎస్ఐ అశోక్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం లోకేశ్వరం మండల కేంద్రంలోని పలు కిరాణా దుకాణాల సముదాయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజా వినియోగం వల్ల చిన్నపిల్లలతో పాటు ఎన్నో పక్షుల ప్రాణాలకు సంకటంగా మారుతుందన్నారు. అంతే కాకుండా నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ మాంజాలతో పర్యావరణానికి కూడా ఎంతో ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. అందుకే ఈ చైనా మాంజాలను ఎవరైనా విక్రయించినా, నిల్వ చేసినా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఈ మాన్జాలు వినియోగిస్తున్న వారి సమాచారం తెలిస్తే ఈ 8712659541 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆయనతో పాటు ఏఎస్సై దిగంబర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ...



**-పెండింగ్ , డిఏలు వెంటనే విడుదల చేయాలి**

పాలకుర్తి,జనవరి 07 (తెలంగాణ పత్రిక)డి టి ఎఫ్ పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల ఇన్చార్జ్ విద్యాశాఖ అధికారి పాయం శోభారాణి చేతులమీదుగా జరిగింది .ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు చిదురాల శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల, ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులతో పాటు పెండింగ్లో ఉన్న ఐదు విడుతల డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే డి టి ఎఫ్ కార్యకర్తలు వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యత కలిగి వృత్తిపరంగా కచ్చితత్వంతో విధులు నిర్వహిస్తారని తెలిపారు సత్వరమే పిఆర్సి కమిటీ నివేదికను తెప్పించి అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫ్ సీనియర్ నాయకులు వెంకటాచారి జిల్లా కౌన్సిల్ మెంబర్ పి కమలాకర్ రెడ్డి మండల బాధ్యులు ఎం శ్రీనివాస్ డి సూర్యప్రకాష్ మరియు అశోక్ మెహరున్నిసా బేగం పద్మజ ఎస్ విజయేందర్ జి ప్రణయ్ ఎన్ శ్రీనివాస్ తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూర్యాపేట డప్పుల కళా జాతాకు తరలిన మాదిగలు



మఠంపల్లి, జనవరి7(తెలంగాణ పత్రిక) జిల్లా కేంద్రమైన సూర్యాపేట లో మహాజననేత మంద కృష్ణ మాదిగ, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న మాదిగ ముఖ్య అతిథులు గా మంగళవారం జరుగుతున్న వేయి గొంతులు లక్ష డప్పుల కళాజాత కు మండల కేంద్రమైన మఠంపల్లి నుండి ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు ఆధ్వర్యంలో మాదిగ కళాకారులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో యం ఎస్ పి నియోజకవర్గ ఇంచార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ,సిహెచ్ కోటేశ్వరరావు, కడియం ఏసోబు, జోజి తదితరులు ఉన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం



గంగాధర జనవరి 7 (తెలంగాణ పత్రిక) : బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు మంగవారం గంగాధర కేంద్రంలోని మధుర నగర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం లో రైతులకు ఇచ్చిన హామీలను అధికారం లోకి రాగానే మరచి పోయాడని అన్నారు. రైతులకు రైతు భరోసా ద్వారా ఎకరానికి 15000 వేల రూపాయలు పెట్టుబడి సాయం కింద అందిస్తానని చెప్పి ఇప్పుడు 12000 వేల రూపాయలు మాత్రమే ఇస్తానని ప్రకటించి రైతులను మోసం చేసినట్లే ఆని అన్నారు. బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ చేసి పోలీసు బలగాల మధ్య పాలభిషేకాలు చేసుకోవడం సిగ్గు చేటు ఆని కొనియాడారు. రైతులకు ఋణమాఫీ పూర్తిగా చేయకుండా కొంత మందికి మాత్రమే చేసి ఋణమాఫీ చేసా అనడం రైతులను మోసం చేసినట్లే ఆని తెలిపారు. రైతులకు బోనస్ ఇస్తామని చెప్పి చివరికి బోగస్ చేసినందుకా , ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మహిళలను మోసం చేసినందుకా, మహిళకు కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తా ఆని ఇవ్వకుండా మాట తప్పినందుక,పెన్షన్ పెంచి ఇస్తామని ఇవ్వకుండా వికలాంగులను, వృద్ధులను వితంతువులను మోసం చేసినందుకు ఈ పాలాభిషేకాలు అని ప్రశ్నించారు. మార్పు పేరిట పేర్లు మార్చడం తప్ప పరిపాలన చేసింది ఏమి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కంకణాల విజేందర్ రెడ్డి, వేముల దామోదర్, మడ్లపేల్లి గంగాధర్, వడ్లూరి ఆదిమల్లు ముక్కెర మల్లేశం, రామిడి సురేందర్, ఆకుల మధుసూదన్, ఆకుల శంకర్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయం: ఎంపీ అర్వింద్..



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 07 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ త్వరలోనే జైలుకు వెళ్తాడని నిజామాబాద్ ఎంపీ ఆర్వింద్ ధర్మపురి వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం చాలా అభద్రత భావంలో ఉందన్నారు. చేసిన పాపాలు ఎక్కడికి పోవని, తిరిగి వాళ్లనే చేరతాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైతుల మీద కేసులు పెట్టి వేధించారని గుర్తు చేశారు. కవిత ఓడిపోయిందని డీజే పెట్టి డ్యాన్స్ చేసినందుకు కోరుట్ల నియోజకవర్గంలో 11 మందిపై పీడీ యాక్టు కింద కేసులు పెట్టి వేధించారన్నారు. కవిత ఎంత యాక్టివ్ గా ఉంటే.. ఇందూరు ప్రజలకు అంత మంచిదని తెలిపారు.

# అక్కడా ఇక్కడా అనేం లేదు అసలు నిర్మల్ జిల్లాలోనే చైనా మంజా కనిపించకూడదు

**-ఎస్పీ డా. జానకి షర్మిల**
**- నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా చట్టపరమైన చర్యలు..**
**- జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని షాపుల్లో తనిఖీలు ఉంటాయి**
**- చైనా మాంజా వాడడం వలన ప్రజలకు మరియు జంతువులకు ప్రాణాపాయం వాటిల్లే ప్రమాదం ఉంటుంది.**

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 7:- జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటన లో ఈ విధంగా తెలియజేసారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. విక్రయించిన మాంజా తో ఎదైనా ప్రమాదం జరిగినట్లయితే విక్రయదారులు కూడా ఆ కేసుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. మరియు ఎవ్వరయిన ఈ సూచనలకు విరుద్ధంగా చైనా మంజా నిలువచేసినా, అమ్మినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును. ఎవ్వరి వద్దనైనా అలాంటి చైనా మాంజా ఉన్నట్లయితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును. జిల్లా పరిదిలో అన్ని చోట్ల తనిఖీలు ప్రారంభం అయ్యాయి, ఎవరి షాపు లోనైనా ఉన్నట్లయితే ఆ షాపు యజమానిని మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో అప్ప చెప్పండి అని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్





# సివిల్ సప్లై హమాలీలకు సంఘీభావం తెలిపిన తాటికొండ సీతయ్య





తెలంగాణ పత్రిక జనవరి7. సివిల్ సప్లై హమాలీలకు సంఘీభావం తెలిపిన బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య.తుంగతుర్తి మండల పరిధిలోని బియ్యం గోదాము వద్ద తుంగతుర్తి మండలం నుండి ప్రతి మండలానికి ఎగుమతి దిగుమతి చేస్తున్న హమాలీలు గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ ఏఐటీయూసీ సంఘం ఏర్పరచుకొని వాళ్ళ హక్కుల కోసం ఈరోజు నూతన ప్రభుత్వం ఈ సివిల్ సప్లై హమాలీలకు బదులుగా వేరే ప్రైవేటు కాంట్రాక్టు హమాలీల ద్వారా పలు కేంద్రాల నుంచి వచ్చే బియ్యాన్ని దిగుమతి ఎగుమతి చేయుటకు ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రను తిప్పి కొట్టడానికి పలు సివిల్ సప్లై హామీలు వారి సివిల్ సప్లై కేంద్రాల వద్ద నిరసన తెలియ పరుస్తూ ఉండడంతో వారికి టిఆర్ఎస్ పార్టీ తరఫున మండల పార్టీ అధ్యక్షులు తాడికొండ సీతయ్య పత్రిక సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి వాళ్లు పని చేస్తున్న వాళ్లను తొలగించి వేరే కాంట్రాక్టు వాళ్లకు ఇవ్వడం అది సమంజసమని గత కొన్ని సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలోని హమాలీలంతా ఒక యూనియన్ గా ఏర్పడి వారికి పని దొరకకుండా ఉన్నప్పటికీ ఇక్కడనే స్థిరంగా ఉంటూ సివిల్ సప్లై బియ్యాన్ని ఎగుమతి దిగుమతి చేస్తూ వారి జీవనం పొందుతున్నారు అలాంటి వారిని తొలగించడం ఈ ప్రభుత్వానికి తగుణానని వారు సివిల్ సప్లై హమాలీలకు సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గుండ గాని రాములు తదితరులు హమాలీలు పాల్గొన్నారు.

# చెరువులను పాటించుకొని ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ...

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 07, (తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి,నియోజకవర్గం పరిధిలోని మసీద్బండ బీఆర్ఎస్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్, పిలుపు మెరుకు మంగళవారం గోపి చెరువు,మసీద్ బండ కుడికుంట చెరువు సందర్శించడం జరిగింది,రవి యాదవ్, మాట్లాడుతూ చెరువు లో ఉన్న పచ్చి,చెత్త తో చెరువు పక్కన ఉన్న ప్రజలు చాలా ఇబంది పడుతుందన్నారు,చెరువు లో ఉన్న కీటక పురుగులు,పాములు,కప్పలు, విషపూరితమైన కీటకాలు మరెన్నో ఎక్కడ లేని కొత్త రోగాలు,వ్యాధులు, వ్యాపిస్తున్నాయి,పొట్ట కూటి కోసం వచ్చిన ప్రజలు బతుకుతున్న కాలనీలో అంతుచిక్కని వ్యాధులు వ్యాపిస్తే వాళ్లు కష్టపడి సంపాదించిన సంపద మొత్తం ఆస్పత్రికే పెట్టవలసి వస్తుంది అన్నారు,ఈ చెరువులనీ పరిశుభ్రంగా ఉంచాలని అక్కడ ఉన్న ప్రజలు యువత వాకింగ్ కి నడిచేలా చెరువు పక్కన ఫుట్ పాత్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ ఈ చెరువుల విషయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవాలి ఎప్పుడు ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ తన వెంట తిరిగే నాయకులకు డబల్ బెడ్ రూమ్ ఇప్పిద్దామా , వాళ్ళని సెటిల్ చేద్దామా అనే ఉంటుంది కానీ ప్రజలకి మంచి చేద్దామని ఏ రోజు కూడా ఆలోచించని ఎమ్మెల్యే మనకి అవసరమా అంటున్న ప్రజలు బీ ఆర్ ఎస్ నాయకులు,యువతని చెడగొట్టేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, యువత ఎక్కువగా మత్తు పదార్థాలుకు బానిస కావడానికి గల కారణాలు చెరువులను పట్టించుకోకపోవడం తో అక్కడ ఉన్న కాళీ స్థలలో గంజాయి, మందు తాగడం, చెడు పనులకు అడ్డాగా మారింది దీనికి కారణం ప్రభుత్వమే అన్ని మండిపడ్డారు వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అంటున్న ప్రజలు ఏడాది దాటిన ఒక్కసారి కూడా ఎమ్మెల్యే గాంధీ కాలనీ లోకి వచ్చింది లేదు ప్రజల సమస్యలు తెలుసుకుంది లేదు అంటున్న ప్రజలు ఏదిఏమైనా ముందు ఈ చెరువులను బాగు చేయాల్సిందిగా ఎమ్మెల్యే గాంధీని కోరుతున్నాము, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది అండగా ఉండేది మన బీ ఆర్ ఎస్ పార్టీ ఏ అని మారబోయిన రవి యాదవ్, మాటలో చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్. రాములు, శ్రీకాంత్ యాదవ్,సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్,గడ్డం శ్రీనివాస్,గంగాధర్ గౌడ్, సతీష్ గౌడ్,సాయి నందన ముదిరాజ్, మల్లేష్ పోతురాజు,నవీన్ గౌడ్,కిట్టు, నర్సింహా రెడ్డి,రాజు, చారీ,శివాజీ, మల్లేష్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, నాగరాజు, వెంకటేష్, స్వామి, మధు ముదిరాజ్, ప్రవీణ్ యాదవ్ ,



శివాజీ యాదవ్, సతీష్, శివ యాదవ్, రాకేష్ యాదవ్, చంటి యాదవ్,రాము గౌడ్, దివ్య తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జనవరి 7 (తెలంగాణ పత్రిక): వాహనదారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు లోకేశ్వరం ఎస్సై అశోక్. మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లతో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు తమ వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా డ్రైవర్లు మద్యం తాగి ఆటో డ్రైవింగ్ చేయకూడదని మరియు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని హెచ్చరించారు. రోడ్డు భద్రత నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తాం మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి. పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 07,(తెలంగాణ పత్రిక) రూ. 4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న అండర్ బ్రిడ్జి కల్వర్ట్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ను జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి,డిప్యూటీ కమీషనర్ ముకుంద రెడ్డి, ల తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పర్యటించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు యుద్ధప్రాతిపధకన శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రూ. 4 కోట్ల అంచనావ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం వెజిటేబుల్ మార్కెట్ అభివృద్ధి, సుందరికరణ చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు, ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులతో అనతికాలంలోనే గోపి చెరువు రూపురేఖలు మార్చుకుని ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు సిద్ధం అయ్యేలా మేయర్ ఫోన్లో మాట్లాడి చర్యలు చేపట్టమని సంబంధిత అధికారులకు ఆదేశించారు, అదేవిధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు, పరిసరాల పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రోగాల బారిన పడకూడదని సూచించారు,అనంతరం గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనదారులు గుల్మోహర్ పార్క్ సిగ్నల్ వద్ద ఎదురుకుంటున్న ట్రాఫిక్ సమస్యను మేయర్ కి, ఎమ్మెల్యే కి కార్పొరేటర్ వివరించారు, రోడ్డు వైడ్నింగ్ చేసి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కోరారు, అనంతరం జోనల్ కార్యాలయం ఎదురుగ నూతనంగా చేపట్టిన ప్రధాన రహదారి రోడ్డు వైడ్నింగ్ పనులను పరిశీలించారు,ఈ కార్యక్రమంలో అల్ హెచ్ ఓ డీస్, ఈ ఎన్ సీ భాస్కర్, జిహెచ్ఎంసీ





ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు ఎస్ సీ శంకర్, ఈఈ దుర్గా ప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు హబీబ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, రాంచందర్, పవన్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజాపాషా, రాజు, లాల, మోహిద్, అజీమ్, రాంచందర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు..

# రేపటి డిమాండ్స్ డే ధర్నా కు తరలి రావాలి



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 7: జిల్లా కేంద్రం మానుకోటలో రేపు జనవరి 9న,నిర్వహించే ఆలిండియా డిమాండ్స్ డే ధర్నాకు తరలిరావాలని అఖిల భారత యునైటెడ్ రైతు సంఘం తొర్రూరు డివిజన్ కార్యదర్శి జక్కుల యాకయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని మేచరాజు పల్లి లో మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోడు భూములకు పట్టాలి వాళ్ళని, 10 ఎకరాల వరకు సాగు రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కర్యక్రమంలో కేశవులు, రవీందర్, కొమురయ్య, సాంబయ్య,యాకయ్య,వెంకన్న,వీరన్నపాల్గొన్నారు...

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ అమలు చేయాలి:భాజపా

పాలకుర్తి,జనవరి 07 (తెలంగాణ పత్రిక):కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా అధ్యక్షులు మామిళ్ళ వెంకన్న ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసోజు సమ్మయ్య చారిలు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్ను పెంచుతామని, స్థానిక సంస్థల్లో కూడా రిజర్వేషన్ ని పెంచుతామని, బీసీ సబ్ ప్లాన్ ని పక్కాగా అమలు చేసి బీసీలను ముందుకు తీసుకెళ్తామని, ముదిరాజులకు వాహనాలను, నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంటు తో పాటు 10 లక్షల రుణాన్ని, యాదవులకు ఉచితంగా గొర్ల పథకాన్ని, గౌడ కులస్తులకు 10 లక్షల రుణాలను అదేవిధంగా కులాల ప్రాతిపదికన కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ప్రతి కులానికి 100 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికలయ్యాక బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని అలా చేస్తే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని తుంగలో తొక్కడం ఖాయమని,కామారెడ్డిలో బీసీలకు





ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలుపరచాలని లేని ఎడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుంపల సంపత్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ ,జిల్లా అధికార ప్రతినిధి నిరంజన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు మారం రవికుమార్, దేవరాజు, పట్టణ అధ్యక్షులు సంతోష్ యువమోర్చా నాయకులు గణగోని రాజు తదీతరులు పాల్గొన్నారు

## ఏజెన్సీలోని గిరిజనేతరులు

# కటిక నిరు పేదలేనట..!



- అమాయక గిరిజనుల రుణగస్తులు 600పై మాటె...?
- 30 ఎకరాల భూముల్లో సాగు చేసుకుంటున్న నిరుపేదెనట ?
- మట్టి నుంచి బంగారం వరకు తాకట్లపై రుణాలు ఇచ్చేవారు నిరుపేదలేనా ?
- తెల్ల బంగారాన్నంతా ఆంధ్రకు తరలించి కోట్ల ఘటిస్తున్న లేనివారేనట.!
- రూపాయి కూడా ఆదాయపు పన్ను కట్టని కటికి పేదవారేనా..?
- కులాలతో గ్రామాలను ఏలుతున్న వారిపై సెక్షన్లో లేనట్టేనా..?
- ఏజెన్సీలోని చాప కింద నీరు లాగా వ్యవహరిస్తున్న గిరిజనేతరుల వ్యూహాలు
- ఏజెన్సీ ప్రాంతాలపై గిరిజలను పీకు తింటున్న వారిపై స్పెషల్ స్టోరీ...




**అశ్వారావుపేటజనవరి 7 (తెలంగాణ పత్రిక):** భద్రాద్రి జిల్లాలోని ఎక్కువ శాతంఏజెన్సీ ప్రాంతాల్లోనే కొందరుబడా బాబులు ఆంధ్ర నుంచి వలసలు వచ్చి పదుల సంఖ్యలో వ్యవసాయాలు కొనసాగిస్తూ వడ్డీలకు వ్యవసాయం పేరుతో రుణాలు ఇస్తూ మట్టి నుంచి బంగారం దాకా తాకట్టులతో నిరుపేద గిరిజనులను బంధిస్తూ తెల్లబంగారం అంతా ఆంధ్రకు తరలించి కోట్లుగడిస్తున్న ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి ఆదాయపు పన్ను కట్టకుండా కులాల పేరుతో గ్రామాలను ఏలుతున్న వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకునే పరిస్థితి లేక ఏజెన్సీ ప్రాంతాల్లో చాప కింద నీరు లాగా గిరిజనేతరుల వ్యూహాలు రచిస్తూ వాళ్లఉనికిని కాపాడుకునేందుకు పట్టణంలో ఉన్న కొందరు అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని మీడియా సోదరులను ఉపయోగించు కుంటూ దర్జాగా కోట్లు గడిస్తున్న పట్టించుకునే పరిస్థితి లేదు కదా మేము కటిక నిరుపేదలమే మాకు ప్రభుత్వం ఏమి ఆశలు కల్పిస్తుంది భూములుకొనుగోలు చేసిన మాకు పట్టాలి ఇచ్చే పరిస్థితి లేదు అంటూ మాటలు దాటేస్తున్న ఘటనలు అశ్వరావుపేట నియోజ కవర్గం లో ఏ గ్రామానికివెళ్లిన ఇదే మాట వినిపిస్తూనే ఉంటుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని నందిపాడు కుదువుల పాడు ఒడ్డు రంగాపురం గ్రామాలలో ఆంధ్ర నుంచి వలసలు వచ్చి గత15ఏళ్ల నుండి స్థానికైనా ఉంటున్న కొందరు గిరిజనేతరులు పదుల సంఖ్యలో గిరిజన భూములను కౌల రూపంలో వ్యవసాయం కొనసాగిస్తూ లక్షల గడిస్తున్నారు ఇటువంటి సందర్భంలో ప్రభుత్వ అధికారులు అటువైపు గిరిజనుల సమస్యలపై ప్రయాణం చేసిన సందర్భంలో మేముకటిక పేదవాలమని మాకు ఎటువంటి ఏజెన్సీ చట్టాలు వర్తించవనిమట్టి నుండి బంగారం వరకు అన్ని తాకట్టు పెట్టుకుంటున్న ఏమీలేనిఅమాయకుల వన్ను భారీ స్థాయిలో కిరాణా షాపులను సైతం నడుపుతూ వ్యాపారాలు లాస్ అవుతున్నాయి ప్రభుత్వం ఆదుకోవాలి సర్వేలు చేసిన ఫలితం లేదు కనీసం ఓ ఎకరం భూమి కొనుగోలు చేసిన పట్టాలు వచ్చే పరిస్థితి లేదు అంటూ అధికారులను ప్రశ్నించటం మండలం యావత్తు ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది నిజానికి ఏజెన్సీ ప్రాంతంలో 1/70 యాక్టు వాల్టా చట్టాలను కాలరాస్తూ 2006 ఫారెస్ట్ యాక్ట్ మరియు 1996 పీసా చట్టం తోట్లు పొడుస్తూ కుల వ్యవస్థతో చాప కింద నీరు లాగా ఐక్యతను చాటుకుంటూ గ్రామాలను ఏలుబడి చేసే గిరిజనేతరులకు ఏజెన్సీ చట్టాలు సైతం వర్తించాలంటూ అధికారులను ప్రశ్నించడం పలు విమర్శలకు దారితీస్తుంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏజెన్సీలోనే గిరిజనేతరులు ఎలాంటి వ్యాపారాలు గాని భూమి విక్రాయాలు గాని చేయటం నిషేధితం ఉన్నప్పటికీ కొందరు అధికారుల అత్యుత్సాహం ప్రోత్సహించటంతో గిరిజనేతరులు ఏజెన్సీలోని ఆడిందా ఆటపాడిన పాటనడుస్తున్న ఇంకా ఏమీ లేదన్నట్లుగా నటించడం గిరిజనుల దురదృష్టకరంగా మారిందని తేటతెలమవుతుందివడ్డీ వ్యాపారాలు సైతం ఒకే వర్ణానికి చెందినవారు భారీ స్థాయిలో నడిపి ప్లేన్ ఏరియా అయినా అశ్వరావుపేట పట్టణం వంటి నగరంలోప్లాట్లు భూములు బహులంతస్తులు కొనుగోలు చేస్తున్న ఏజెన్సీ ప్రాంతంలో మాత్రం కటిక పేదవారే నట! ఏమీలేని నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారట! పైసా ప్రభుత్వానికి ఆదాయ పన్ను కట్టని గిరిజనేతరులు కటిక నిరుపేదలేనట ! కోట్ల రూపాయలను కూడగట్టుకుని తెల్ల బంగారాన్ని సైతం భారీ వాహనాలలో ఆంధ్ర బడాబాబులకు తరలించి కోట్లు కూడా పెట్టుకుంటున్న కటిక నిరుపేదలేనటటా ! ఇటువంటి గిరిజనేతరులు ఏజెన్సీ గ్రామాలలో తమ వర్గానికి చెందిన వారు రాజ కీయ నాయకులు ఉన్నారు. మీడియాలో ఉన్నారు అధికార యంత్రంలో ఉన్నారు అంటూ నమ్మబలికి అమాయక గిరిజనులను మోసం చేస్తూ లక్షల గడిస్తున్న ప్రశ్నించే తత్వం లేకపోవడంతో ఏజెన్సీ ప్రాంతంలో నేటికీ అమాయకులు వాళ్ళ బానిసత్వం అవుతున్నారని గిరిజనసంఘాలు సైతం మండిపడుతున్నారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి వారిపై నిగా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా చట్టాలను తీసుకురావాలని అశ్వారావుపేట నియోజకవర్గం గిరిజన ప్రజలు కోరుకుంటున్నారు

# నాన్న అలా అంటాడనుకోలేదు : కీర్తిసురేష్



హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. "క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. "దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం. జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను" అని తెలిపారు. ఆంటోనీ, కీర్తి 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నారు. కీర్తి కంటే అతను ఏడేళ్ల పెద్దవాడు. అందరిలాగే రిలేషన్‌లో ఉన్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని కీర్తి చెప్పారు. కొవిడ్ సమయంలో కలిసి ఉన్నామని, 2022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని కీర్తి అన్నారు. పెద్దల అంగీకారంతో ఈ జంట డిసెంబర్‌లో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో గోవాలో పెళ్లి జరిగింది.

## 12 ఏళ్లకు థియేటర్లలోకి

# విశాల్ సినిమా..



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. బ్యాక్‌టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు.
అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. 2013 పొంగళ్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదాపడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది.
జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటించిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుకోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట. ఈ చిత్రానికి విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్ధం తర్వాత థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమాకు ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

# మావోయిస్టులు వనం వీడి జనజీవన స్రవంతిలో కలవాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 07: మావోయిస్టు లు వనం వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవితాన్ని గడపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. పోరుకన్న ఊరు మిన్న-మన ఊరికి తిరిగి రండికార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాల రావుపల్లికి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారాయణ కుటుంబ సభ్యులను కలిసి ఫ్రూట్స్ అందజేశారు. మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలిసేందుకు కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. అలాగే లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసంతో పాటు ఇతర సదుపాయాలు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై రామ్మోహన్ లు ఉన్నారు.

# ఎమ్మెల్యే ని కలిసిన కోకో ప్రపంచ కప్ టోర్నమెంట్ టెక్నికల్ ఆఫీసర్



సారంగాపూర్ మండల్ జనవరి 7(తెలంగాణ ప్రతిక): సారంగాపూర్‌లో విధులు నిర్వహిస్తున్న పి.డి రవీందర్ గారు మొట్టమొదటి కోకో ప్రపంచకప్ టోర్నమెంట్లో టెక్నికల్ ఆఫీసర్‌గా నియామకం కాగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్వార్టర్ లో మర్యాదపూర్వకంగా కలవగా రవీందర్ ను శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడువాల లక్ష్మణ్, చెట్పల్లి సుధాకర్, పి.డీలు భాస్కర్ రెడ్డి, విజ్ఞాన్ ,నాయక్, సామంత్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

### 11వ తెలంగాణ స్టేట్ లెవెల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ -

# 2025 పోటీలలో పతకాలను సాధించిన ఏఆర్ హెడ్కానిస్టేబుల్ వీరభద్రం

## - అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 7(తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : ఈనెల జనవరి 4,5 తారీఖులలో హైదరాబాద్ లోని గచ్చిబౌలి జి ఎం సి బాలయోగి స్టేడియం నందు జరిగిన 11వ తెలంగాణ స్టేట్ లెవెల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ – 2025 పోటీలలో ఒక బంగారు మరియు రెండు వెండి పతకాలను సాధించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం ని ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా సన్మానించారు. 50–55 సంవత్సరాల వయసు కలిగి 5%ఖఎ%,1500మీటర్స్,400 మీటర్స్ పరుగు పందెం విభాగాలలో పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం గారు 1500 మీటర్ల విభాగంలో బంగారు పతకాన్ని, 5%ఖఎ% మరియు 400 మీటర్ల విభాగాలలో వెండి పథకాలను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తూ 50 సంవత్సరాల వయసు పైబడి కూడా రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన వీరభద్రం గారు అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ఉద్యోగులతో పాటు సామాన్య ప్రజలు తమ శారీరక సామర్థ్యాన్ని చాటుకునే విధంగా కూడా ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొని తమకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించాలని తెలిపారు. త్వరలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో కూడా మరిన్ని పథకాలు సాధించి తనకు మరియు పోలీసులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం వీరభద్రం గారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాస్,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు,కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి క్యాలెండర్లను ఆవిష్కరించిన

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 7 (తెలంగాణ పత్రిక)సింగరేణి భవన్ : సింగరేణి క్యాలెండర్ను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.సింగరేణి సంస్థ గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా రూపొందించిన కొత్త క్యాలెండర్ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ సంస్థ విశిష్టతను మాత్రమే కాకుండా, ఉద్యోగుల శ్రేయస్సు కోసం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందరితో పంచుకోవాలనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ప్రజా భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోకి విస్తరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సంస్థ ఆధ్వర్యంలో అనేక వినూత్న కార్యాచరణలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేవలం బొగ్గు ఉత్పత్తుల వరకు మాత్రమే పరిమితం కాకుండా సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, థర్మల్ విద్యుత్ రంగం, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ తదితర రంగాల్లోకి విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సంక్షేమాన్ని, గత ఏడాదిగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో క్యాలెండర్ను రూపొందించినట్లు సీఎండీ ఎన్.బలరామ్ డిప్యూటీ సీఎంకు వివరించారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగులందరికీ ఈ క్యాలెండర్ను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి జీఎం కో ఆర్డినేషన్, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎస్డి.ఎం.సుభానీ, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎస్. శ్రీకాంత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసి ఉద్యమ యోధుడికి ఘన నివాళులు...



(తెలంగాణ పత్రిక)వెంకటాపురం,జనవరి 7ఆదివాసి సమాజం కోసం తన ఊపిరి ఉన్నంతవరకు నిరంత పోరాటం చేసిన ఉద్యమ యోధుడికి ఘన నివాళులు వెంకటాపురం మండల కేంద్రంలోని ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యాలయంలో ఆ సంఘ ఆధ్వర్యంలో ఆదివాసి నాయకుడు తాటి సాంబశివరావు గారి 14వ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు ఉయిక శంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆదివాసి స్వాభిమాన పోరాట యోధుడు తాటి సాంబశివరావు గారు ఆదివాసి సమాజం కోసం ఎంతో పాటుబడ్డారని,తన జీవితాన్ని ఆదివాసి సమాజ భవిష్యత్తు కోసం ఎనలేని ఉద్యమాలు చేసి అమరులయ్యారని గుర్తుచేశారు. ఆయన చేసిన ఉద్యమాలను ఈనాడు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రస్తావించారు. అలాగే ఆదివాసి విద్యావంతులు పడుతున్నా సమస్య జీవో నెంబర్ 3 చట్టం చెయ్యాలని,జనవరి 20న ఏటూరునాగారం ఐటీడీఏ ఆవరణంలో ధర్నా కార్యక్రమానికి ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే ఆదివాసి గూడేల నుంచి మరో కొమరం భీం,బీర్సా ముండా,లాంటి ఉద్యమ వీరులు ఉద్యమ బాట పట్టాల్సిన సమయం వచ్చిందని,ఆదివాసి విద్యావంతులు యువత రానున్న రోజుల్లో మన చట్టాల కోసం జీవోల కోసం ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్యామల వెంకటేశ్వర్లు,పూనెం అర్జున్, ఉయిక సమ్మయ్య,ఉయిక గోపి,ఉయిక జగన్,చిక్కుడు రజిని,పర్షిక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు...

### ఆలపల్లి మండల ప్రభుత్వ ఆసుపత్రిలో

# ఘనంగా ఆశా వర్కర్ల దినోత్సవం

## మండలంలోని ఆశా వర్కర్లకి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ వి సంఘమిత్ర



తెలంగాణ పత్రిక:జనవరి 7: ఆళ్లపల్లి మండలం: మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా వర్కర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ ఏజెన్సీలో ఆశ వర్కర్లు ఎంతో సేవ చేస్తున్నారని గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉన్నారంటే దానికి మూలం ఆశ వర్కర్లేనని కొనియాడారు ఏజెన్సీలో గ్రామాల్లో ప్రతిరోజు తిరుగుతూ ప్రజల ఆరోగ్య సమస్యను తెలుసుకొని వారికి అందుబాటులో ఉండి మాకు సమాచారం అందించి ఆరోగ్య సమస్యలు పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు హాస్పటల్లో రికార్డుల వెరిఫికేషన్ జరిగిందని తెలిపారు హెచ్ఎంపీవీ వైరస్ విజృంభించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని హాస్పటల్ సిబ్బందికి ఆశ వర్కర్లకు సూచించామని తెలిపారు ప్రజలు కూడా ఆరోగ్య సమస్యల మీద నిర్లక్ష్యం వహించవద్దని పరిశుభ్రత ఎంతో అవసరమని తెలిపారు ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన ఆలపల్లి మండలంలో ప్రభుత్వ హాస్పటల్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెల్త్ విజిటర్ సులోచన, హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ బాబు,నరేష్, ఎమ్మెల్ హెచ్ పి రేవతి, ఏఎన్ఎం సుగుణవతి,రమణ, సావిత్రి,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

### తలకొండపల్లి యువ నాయకుడు

### పెరుమాండ్ల సురేష్ బిఈడి మాట్లాడుతూ,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 7 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలసంస్థ, గురుకులపాఠశాలలో 5తరగతి చదువుటకై వి టి జి సెట్ –2025–26 విద్యాసంవత్సరానికి ఉమ్మడిప్రవేశ పరీక్ష ప్రకటన వెలువడిందికావున తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యనుఅందిస్తూ వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ ఆవిద్యార్థులకు 21శతాబ్దపు సవాలను ఎదుర్కోవడానికి సిద్ధంచేస్తుంది. ఈ లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ గురుకుల పాఠశాలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పింది. ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న ఈగురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశమునకై తేదీ 23–02–2025నాడు ఉదయం11గంటల నుండిమధ్యాహ్నం 1గంటల వరకుఅన్ని జిల్లాలలో ప్రవేశపరీక్ష నిర్వహించబడును కావునఅర్హులైనఅభ్యర్థులు తేదీ21–12–2024నుండి 01–02–2025వరకు ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోగలరని తెలియజేస్తూ మరింత సమాచారంకొరకై టీజీరెస్ వెబ్ సైట్ ను సంప్రదించగలరు ముఖ్యంగా గ్రామాలలో ఉండే నిరుపేద నిరక్షరాశులకుటుంబాలలో చదువుకునే పిల్లలకు ఈవిషయాన్ని తెలియజేయగలరు.

### అపోహలొద్దు..అభివృద్ధికోసమే

# కొత్తగూడెం 'కార్పోరేషన్'

**- ఆస్తుల విలువకు, జీవన ప్రమాణాల పెంపుకు కార్పోరేషన్ దోహదం.గిరిజనులకు, గిరిజన చట్టాలకు ఏ డోకా లేదు- మీడియా సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివారవు**



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 7(తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే కార్పోరేషన్ ఏర్పాటు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసి సాధించానని, కార్పోరేషన్ ఏర్పాటు వల్ల నష్టం జరుగుతుందని కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, కొద్ది రోజుల్లోనే కొత్తగూడెం ప్రాంతం నగరాలకు తీసిపోని విధంగా అన్ని రంగాల్లో అవృద్ధి సాధిస్తుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మిదేవిపల్లి మండల పరిధిలోని టూరిజం హోటల్లో మంగలశారం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పోరేషన్ ఏర్పాటు వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజల ఆస్తులకు సరైన విలువ పెరుగుతుందన్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తున్న కొత్తగూడెం ప్రాంతం మరిన్ని పరిశ్రమల ఏర్పాటు దారులు ఏర్పడతాయని తద్వారా ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగుపడతాయని, జిల్లాలో విస్తారంగా ఉన్న బొగ్గు, విద్యుత్, అటవీ, ఖనిజ సంపద ఆదారిత పరిశ్రమల ఏర్పాటు వేగవం తం కానుందన్నారు. మన పన్నులతోనే ఈప్రాంతంలో ప్రజల మౌలిక వసతులు కల్పిస్తున్న పరిస్థితిలో కార్పోరేషన్ ఏర్పాటు వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెద్ద మొత్తంలో అభివృద్ధి నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. గిరిజనులకు, గిరిజన చట్టాలకు, రిజర్వేషన్లకు, గిరిజనుల ఆస్తులకు ఎలాంటి నష్టం ఉండబోదని, మద్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, జార?ండ్ రాష్ట్రాలు పూర్తిగా గిరిజన రాష్ట్రాలని అయినప్పటికి కార్పోరేషన్ విధానం అమలు జరుగుతూనే ఈ రాష్ట్రాల్లో గిరిజన చట్టాలు భేషుగ్గా అమలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. పన్నులు పెరుగుతాయని, ఉపాదిహామీ పథకం అమల్లో పేదలకు అన్యాయం జరుగుతుందనే వాదనల్లో వాస్తవం లేదని, ఎలాంటి మార్పులు లేకుండానే కార్పోరేషన్ పాలనా విధానం కొనసాగుతుందని చెప్పారు. నియోజకవర్గానికి మరో వరంగా విమానాశ్రయం రానుందని, కొత్తగూడెం లోని రామవరం–గరీబీపేట ప్రాంతంలో విమానాశ్రయం నెలకొల్పేందుకు జరగాల్సిన సర్వేకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 38లక్షలు మంజూరు చేసిందని గుర్తుచేశారు. పురాతన భవనాల స్థానంలో కొత్త ప్రభుత్వ కార్యాలయాల భవనాలు నిర్మాణాలకు కృషి జరుగుతోందని, ఈఎఐ ఆస్పతి, నూతన భూగర్భగనులు, ఐటిహబ్, క్రీడామైదానాలు, జూలాజికల్ పార్కు, ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలను కార్పోరేషన్గా ఏర్పాటు చేయడం పాల్వంచ మున్సిపాలిటికి ఎన్నికలు జరిగేదు కు బాటలు పడ్డాయని, పాతికేళ్ళుగా ఎన్నికలకు నోచుకోని ఈ మున్సిపాలిటీలో పాలకవర్గం ఏర్పాటు కావడం ద్వారా ప్రజాసమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటుకు అంగికారం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన రాష్ట్ర మంత్రులు, బట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వర్రావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కొరిమి రాజ్ కుమార్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప పద్మ వెంకటేశ్వర్లు, వి.పూర్ణచంద్రరావు, భూక్య దస్రు, జి.వీరస్వామి, వంగ వెంకట్, భూక్య శ్రీనివాస్, దీటి లక్ష్మిపతి, పద్మజ, నాగరాజు, రాహుల్, ఫహీమ్, జక్కుల రాములు, నయిమ్ ఖురేషి, పల్లపోతు సాయి, కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్, కొత్వాల శ్రీనివాస్, ఆళ్ళ మురళి, నాగసీతారాములు, దేవి ప్రసన్న, ముత్తయ్య, ధర్మారావు, తూము చౌదరి, పెద్దబాబు, అంతోటి పాల్, శేఖర్, కె.వెంకన్న, పూనెం శ్రీను, వై.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 (తెలంగాణ పత్రిక)కాప్రా డివిజన్ పరిధిలోని హస్తిన పురం లో 17 లక్షల నిధులతో కాపౌండ్ వాల్ అండ్ ఆర్చ్ కి స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డి ఈ బాల కృష్ణ ఏ ఈ సూరజ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, ఇంద్రయ్యా, గిల్బర్ట్, రవీందర్ రావు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పేరుతో జనవరి 7 నుండి 11 వరకు

# ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం




హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 7 (తెలంగాణ పత్రిక) డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ నిట్ వరంగల్, సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ సహకారంతో "టీచ్ 2025: టీచింగ్ ఇంగ్లీష్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పేరుతో 7 నుండి 11 జనవరి 2025 వరకు ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ని నిర్వహిస్తోంది. ప్రారంభ సెషన్లో శ్రీలంకలోని డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ దర్శన సమరవీర ఆలోచింపజేసే కీలకోపన్యాసం చేస్తూ, 21వ సెంచరీ ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు అధ్యాపకులను సిద్ధం చేసేందుకు సమకాలీన బోధనా పద్ధతులతో ఏ ఐ ఆధారిత ఆవిష్కరణలకు చేయాల్సిన అవసరాన్ని ఎత్తి చూపారు. సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ హెడ్, ప్రొఫెసర్ టి. కిషోర్ కుమార్, ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి, ఎన్ ఈ పి 2020కి అనుగుణంగా బోధనా పద్ధతులను మెరుగు పరచడంలో మరియు డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని హ్యుమానిటీస్ మరియు సోషల్ సీక్నెస్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎం. రాజా విశ్వనాథన్ మరియు ప్రొఫెసర్ ఆర్. వెన్నెల సమన్వయం చేశారు. తన స్వాగత ప్రసంగంలో, ప్రొఫెసర్ రాజా విశ్వనాథన్ ఆధారిత బోధనా సాధనాలకు అనుగుణంగా ఉపాధ్యాయులకు సహాయం చేయడంలో ఎఫ్ డి పి యొక్క ఔచిత్యాన్ని హైలైట్ చేశారు. ప్రొఫెసర్ ఆర్. వెన్నెల భారతదేశంలోని వివిధ ప్రతిష్టాత్మక సంస్థల నుండి ప్రముఖ వక్తలను పరిచయం చేశారు మరియు ప్రోగ్రామ్ యొక్క థీమ్లను వివరించారు. హెచ్ మరియు ఎస్ ఎస్ విభాగానికి చెందిన అధ్యాపకులు మరియు పరిశోధకులు, ముఖ్యంగా గరిమా సుఖ్వాల్ మరియు శ్రీమతి కె. ఎస్. అహిమా, ఈవెంట్ యొక్క ప్రణాళిక, సంస్థ మరియు విజయవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించింది.

### భూమిలేని రైతులకు 12000 ఎలా సాధ్యం

### కొండపాక మండల సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్



కొండపాక, జనవరి 07, (తెలంగాణ పత్రిక):సర్వే లేకుండా భూమిలేని రైతులకు 12000 ఇవ్వటం ఎలా సాధ్యమని కొండపాక మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం ఆయన దుద్దెడలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులకు చెవిలో పువ్వు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ వ్యూహంతో పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని అనుకుంతున్నావా అని నిలదీశారు. అసలు భూమిలేని కౌలు రైతులకు 12000 రూపాయలు ఎలా ఇస్తారని, వాళ్ళ వివరాలు తెలియదని, వాళ్ళ ఖాతా సంఖ్య తెలియదని, అసలు మీ దగ్గర డబ్బులే లేవు అన్నోళ్లు ఒకేసారి రైతు రుణమాఫీ, డబుల్ బెడ్ రూమ్ కు ఐదు లక్షల వేలు అంటున్నారు, కానీ మీరు మహిళలకు 2500 రూపాయలు ఇవ్వటానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. ఐదు లక్షల రూపాయలు ఎలా ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాట మాట్లాడితే అతికినట్టు ఉండాలన్నారు.

# కండ్లకు గంతలు కట్టుకొని ప్రభుత్వానికి నిరసన తెలియ చేసిన బిఆర్ఎస్ శ్రేణులు





తుంగతుర్తి నియోజకవర్గం: ప్రతినిధి షేక్ జానీ. తెలంగాణ పత్రిక జనవరి 7:తుంగతుర్తి మండలం రామన్న గూడెం జి పి తండ లో కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు ని రసనగా కండ్లకు గంతలు కట్టుకొని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాటికొండ సీతయ్య మాట్లాడుతూ రైతుభరోసా 15000 వేలు వెంటనే రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు అబద్దాల తో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా రానున్న సర్పంచ్. ఎంపీటీసీ ఎన్నికల్లో టిఆర్ఎస్ నాయకులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్. మాజీ ఎంపీటీసీ లు గాజుల యాదగిరి, అంగోతు నరేష్. మాజీ సర్పంచ్ కాంతమ్మ, రాములు, విరా నాయక్, సేవ్య నాయక్, బుక్యా ధర్మ నాయక్, బాలు, రవి, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఇల్లు కాలిపోయిన విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 07:ప్రాథమికోన్నత పాఠశాల గాంధీ పార్క్ నందు 8వ తరగతి చదువుతున్న దాసరి సాత్విక్ అనే విద్యార్థి యొక్క ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయినది మాకు తెలిసిన వెంటనే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సందర్శించి వారికి ఉపాధ్యాయులందరి తరఫున ఆరువేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కురువ ఉపాధ్యాయులు ప్రవీణ్, రామ్ రెడ్డి, పార్వతి ,నిర్మల, వెంకటరమణ చారి, ఎలీషా, రమేష్, పద్మ ,సలీమా ,సరిత, రజిత, నిర్మల, సైదులు, వెంకన్న, సంధ్య, జ్యోతి, మధు, సౌమ్య, శ్రీనివాస్, కిరణ్ ,నాగమణి మరియుడా. బిఆర్. అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు. దైద శ్రీనివాస్,అవిరెండ్ల సందీప్ కుమార్ చిలుముల, చిన్న వెంకటి, కత్తుల,అవినాష్, దైద పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 (తెలంగాణ పత్రిక):కాప్రా మండల పరిధిలోని 75 మంది లబ్ధిదారులకు( 75 లక్షల రూపాయలు ) కాప్రా ఎమ్మార్వో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాప్రా మండల తహసిల్దార్ సుచరిత , కార్పొరేటర్లు స్వర్ణ రాజు శివమణి, శ్రీదేవి యాదవ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన మెదక్ ఎంపీ

నర్సాపూర్ ప్రతినిధి జనవరి:07( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని మంగళవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్లోరి బాలకిషన్,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# ఇండస్ట్రియల్ ద్వారా అమలయ్యే సబ్సిడీలు యధావిధిగా కొనసాగించాలి

## పాలడుగు నాగార్జున కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డిమాండ్



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 07'నిరుపేదలకు నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ ద్వారా వాహనాలు/పరిశ్రమలు/ స్వయం ఉపాధి పథకాలకు ఇచ్చే సబ్సిడీ యధావిధిగా అమలు చేయాలనీ కులావివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. నల్గొండ కేవీపీఎస్ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. పాలడుగు నాగార్జున రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడాలా పరుశరాములు కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 డిసెంబర్ 01 తేదీ నుండి టాక్సీ మోటారు క్యాబ్ సబ్సిడీలు ఎస్సీ ఎస్టీ పిహెచ్ లబ్దిదారులకు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఇప్పటికే గత మూడు సంవత్సరాలుగా సబ్సిడీలు రావడం లేదని తెలిపారు. బ్యాంకు లకు రుణాలు కట్టలేకపోవడం వలన జప్తు చేస్తున్న ఘటనలు జరిగాయాన్ని తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన పేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉండన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ రాజ్యం తెస్తున్నామని పేదరికం లేకుండా చేస్తామని వాగ్దానం చేసి నేడు పేదల పొట్టలు కొడుతున్నారని, నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. దళిత, గిరిజన, వికలాంగులతో కలిపి జిల్లా పరిశ్రమల ఆఫీస్ ముందు నిరసన దిక్షలు చేయమున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలను సమీకరించి ధర్నాలు, రాస్తా రోకోలు ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# పేద విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్,

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్‌జనవరి 7( తెలంగాణ పత్రిక)మంగళ వారం మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది. హబ్సిగూడ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ %డ% చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు. ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి ప్రభుత్వ పాఠ శాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు



# బీజేపీ ఆఫీస్ ని ముట్టడించిన ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 ( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి పిలుపుమేరకు మంగళవారం ఏఐసీసీ అగ్ర నాయకురాలు, వయానాడ్ ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ పై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీ ఎంపీ రమేష్ భిధురి ని వెంటనే క్షమాపణ చెప్పాలని అలాగే బీజేపీ నుండి సస్పెండ్ చేయాలని దిష్టిబొమ్మ దహనం బీజేపీ ఆఫీస్ ని ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముట్టడివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ యూత్ అధ్యక్షులు జయంత్,కాప్రా అధ్యక్షులు ప్రశాంత్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్,బాపి రెడ్డి,వినేష్,పాషా, మహేష్,తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సిద్దిపేట మున్సిపాలిటీని ప్రథమ స్థానంలో ఉంచాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 07 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట మున్సిపాలిటీ ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్ సిబ్బందిని ఆదేశించారు. సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ మరియు ట్రేడ్ లైసెన్స్ సిబ్బందితో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ డిసిబి (డిమాండ్ కలెక్షన్ బ్యాలెన్స్) వివరాలను పరిశీలించి, ఇంటి పన్ను వసూలు పైన ఆర్ఓ, ఆర్ఐ లతో మరియు ఒక్కొక్క బిల్ కలెక్టర్ తో వారికి ఉన్నటువంటి వసూలు చేయాల్సిన పన్ను డబ్బులు వివరాలు మరియు ప్రతిరోజు ఎంత వసూలు చేస్తున్నారని అడిగారు. ఇంకా మిగతా డిమాండ్ ఎందుకు మిగిలి ఉంది అని ప్రశ్నించారు. మార్చి 31వ తేదీ వరకు ఇంటి పన్ను వసూళ్లకు సమయం ఉన్నందున మనకు ఉన్న ఈ తక్కువ సమయంలోనే త్వరితగతిన పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు బిల్ కలెక్టర్ వారిగా చేసినటువంటి పన్ను వసూలు వివరాలను అందజేయాలన్నారు. ఇంకా మిగిలినటువంటి పన్ను వసూలును మార్చి 31 వరకు మిగిలి ఉన్న రోజులకు విభజించుకొని ప్రతిరోజు టార్గెట్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. మరియు పట్టణంలో వాణిజ్య వ్యాపారస్తుల వద్ద నుండి ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకునేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పాత బకాయిలు, ప్రస్తుత బకాయిలు తప్పనిసరిగా వసూలు చేయాలన్నారు. సిద్దిపేట పుర ప్రజలు మరియు వాణిజ్య వ్యాపారస్తులు సైతం అన్ని రకాల పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. సమావేశంలో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డిఈ ప్రేరణ, ఎఇఇ పృథ్వీ, ఆర్ఓ శ్రీకాంత్, ఆర్ఐలు బాలకృష్ణ, భారతీ, అజ్మత్ అలి, బిల్ కలెక్టర్ లు, ట్రేడ్ లైసెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి షేక్ జానీ.తెలంగాణ పత్రిక జనవరి 7.జై శ్రీమన్నారాయణ తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 08/01/2025 బుధవారం రోజున 24వ పాశురం (పోత్తి పాశురం ) సందర్భంగాఉదయం 7గంటలకు దీపోత్సవం ఉదయం 10:30 నిలకు శ్రీ గోదాదేవి అమ్మవారికి సమర్పించే సారే తో శోభాయాత్ర నిర్వహించి అమ్మవారికి సమర్పించడం మంగళాశాసనం తీర్థ ప్రసాద వినియోగం అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆండాళ్ గోష్టి సభ్యులందరికీ (ముత్యాల వెంకటేశ్వర్లు రత్నమాల గార్లు )తదియారాధన (అన్నప్రసాద వితరణ ) నిర్వహించడం జరుగుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలియజేస్తున్నాం జై శ్రీరామ్ జై జై శ్రీరామ్

# ప్రభుత్వ మాడల్ స్కూల్ లో యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



కోడిమ్యాల జనవరి 07.తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రం లోని ప్రభుత్వ మాడల్ స్కూల్ లో యుటిఎఫ్ క్యాలెండర్ ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ బి.లావణ్య, కొడిమ్యాల మండల టిఎస్ యూటీఎఫ్ మండల ప్రెసిడెంట్ నిషాని మహేందర్,,ఉపా ధ్యాయులు ప్రణిత,రమణ,విజయ్ కుమార్,మల్లేశం, తబస్సుమ్, భాగ్యలక్ష్మి,పద్మ ప్రియ,శిరీష,శరణ్య,ప్రమోద,రాజేశం, రోహిణి,శ్రీధర్, అరుణ,సుధారాణి లు పాల్గొన్నారు

# ఈ ఎస్ఎల్ 2024 ఆటల పోటీల్లో విజృంభించిన ఎస్. వి. జేసి ద్రోణాచార్యా విద్యార్థులు



కొడిమ్యాల జనవరి 7. తెలంగాణ పత్రిక..డిసెంబర్ నెలలో చివరి వారం నుండి జనవరి మొదటి వారం అంబేద్కర్ స్టేడియంలో ఈనాడు నిర్వహించిన క్రీడలు లీగ్ లో నగరంలోని శ్రీ వెంకటేశ్వర,ద్రోణాచార్య కళాశాల విద్యార్థులు పాల్గొని అత్యున్నత ప్రతిభ కనభరిచి వివిధ ఆటల్లో పోటీ పడి,ప్రథమ,ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. ఖోఖోలో మొదటి, కబడ్డీల్లో రెండవ వాలీబాల్లో మొదటి,100 మీటర్ల పరుగులో శ్రీహరి, శిరిరడినాథ్, షేక్ అఫాన్. 200 మీటర్ల పరుగులో ఎం సాయికృష్ణ, ఎస్ శివ ప్రసాద్ మొదటి, ద్వితీయకు బహుమతులను గెలుచుకున్నారు దీనికి కళాశాల యాజమాన్యం గెలుపొందిన విద్యార్థులను శాలువ మెమెంటోలతో సత్కరించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో ప్రతిభ కనబరిచినందుకు ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు షిక్షణ ఇచ్చిన ఉపాద్యాయులను అభినందించారు.

# కరాటే శిక్షణ ఆత్మ రక్షణ...

## - కరాటే శిక్షణ ఇస్తున్న మాస్టర్ జి. హనుమంత్ బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జనవరి 7 :నిత్యం ఎదో ఒక చోట మహిళలు, యువత, విద్యార్థుల పై దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో బాలికల్లో ఆత్మ స్థైర్యం పెంపొందించేదుకు ప్రభుత్వ పాఠశాల ల్లో కరాటే శిక్షణ అందిస్తున్నారు. జిల్లా లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, రెసిడెన్సీ యల్, కస్తూరిబా పాఠశాల లో విద్యార్థిని లకు కరాటే శిక్షణ అందిస్తున్నారు. పూర్తి స్థాయి లో బాలికలు ఉన్న పాఠశాల ల్లో కరాటే శిక్షణ నేర్పిస్తున్నారు. బ్లాక్ బెల్ట్ పొందిన అనుభవం ఉన్న శిక్షకుల ద్వారా కరాటే శిక్షణ నేర్పిస్తున్నారు. వెంకటాపురం మండల కేంద్రం లో ఉన్న ప్రతి పాఠశాలలో గొంది హనుమంత్ బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ పొందిన మాస్టర్ చే బాలికలకు కరాటే నేర్పిస్తున్నారు. దీనిని నవంబర్ నెలలో ప్రారంభించడం జరిగింది. కరాటే శిక్షణ వారానికి మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆరు నుండి తొమ్మిది తరగతుల విద్యార్థిని లకు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ ను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు తెలిపారు.



## సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ప్రిన్సిపాల్ సతీష్ కుమార్



కొండపాక, జనవరి 07, (తెలంగాణ పత్రిక):కొండపాక మండల పరిధిలోని కొండపాక బాలుర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలో 5వ తరగతిలో ప్రవేశాలకు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాయ్స్) కొండపాక ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ మంగళవారం దుద్దెడలో ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బోనఫైడ్, కులం, ఆదాయం, నివాసం, ఆధార్ కార్డు, ఫోటోలతో మీ–సేవలో వంద రూపాయల రుసుము చెల్లించి 01.02.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. టిజిఎస్డబ్ల్యుఆర్ఎస్ఐఎస్, ఎంజేపిటిబి, సిడబ్ల్యుఆర్ఎస్ఐఈఎస్, టిటిడబ్ల్యుఆర్ఈఎస్, టిఆర్ఐఎస్, సంస్థల కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష 23.2.2025 న ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు స్థానికంగా ఉన్న గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ ను నేరుగా కావాలని సూచించారు.

## ఉప్పల్ నియోజకవర్గానికి రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయండి

### జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ని కోరిన పరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం రూ.30 కోట్ల నిధులు కేటాయించాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కోరారు. పరమేశ్వర్ రెడ్డి మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో 10 డివిజన్లకు ఒక్కొక్క డివిజన్ కు మూడు కోట్ల చొప్పున మొత్తం రూ.30 కోట్ల నిధులను కేటాయించాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కోరడం జరిగింది.

## మల్లాపూర్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 7 ( తెలంగాణ పత్రిక)మల్లాపూర్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం ఓల్డ్ మల్లాపూర్ ఇదమ్మ టెంపుల్ వద్ద 60 లక్షల రూపాయలతో సీ సీ రోడ్ నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఈ ప్రవంతి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో చైనా మాంజా వాడకం నిషేదం

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 07:రాబోయే సంక్రాంతి సందర్భంగా జిల్లాలో చిన్నపిల్లలు,పెద్దలు సరద కొరకు ఎగరవేసే పతంగుల కు నైలాన్,సింథటిక్ తో తయారు చేసినా చైనా మంజా వాడి పడేయడం వలన ప్రజలకు, పక్షులకు ప్రమాదాల వాటిల్లే అవకాశాలు ఉన్నాయని జిల్లా ఎస్పి తెలిపారు. కావున జిల్లాలో చైనా మాంజా విక్రయాలు, వినియోగాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ, ఎవ్వరయిన నిలువ ఉంచిన, తయారుచేసిన, అమ్మిన, అమ్మడానికి ఎవ్వరయిన ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. చైనా మాంజను పతంగులకు వాడి బయట పడేసినట్లయితే అవి చెట్లకు, ఎలక్రిక్ తీగలకు తగిలి వేలాడి ప్రజలకు,జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఈ మాంజా తగిలి కొన్ని ప్రాంతాలలో ప్రమాద సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కావున విక్రయదారులు ఎవ్వరయిన చైనా మంజా నిలువచేసిన, అమ్మిన, వాడిన డయల్ 100 కి గాని సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగలరని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును.



# నిర్మల్ జిల్లా ఐకెపి వివోఏ ల ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 7:– ఐకెపి ఆధ్వర్యంలో వివోఏ లు ప్రతి గ్రామ గ్రామాన మహిళల అభ్యున్నతి కోసం పనిచేయాలని జిల్లా అధికారి విజయలక్ష్మి కోరారు. సోమవారం కలెక్టరేట్ సమీకృత సముదాయ భవనంలో ఉన్న జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయంలో నిర్మల్ జిల్లా అధికారి జిల్లాలో పనిచేస్తున్న వివోఏ లు మహిళల ఆర్థిక ఎదుగుదలకు గ్రామీణ ప్రాంతాల్లో వారి అభ్యున్నతికై పనిచేస్తూ సేవలందిస్తున్న వివోఏ లకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అందరూ సమిష్టి కృషితో పని చేస్తే తప్పకుండా నిర్మల్ జిల్లా అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. అందుకు అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న వివోఏలు మృతి ధర్మానికి న్యాయం చేసేలా పనిచేయాలని కోరారు అనంతరం నిర్మల్ జిల్లా ఐకెపి వివోఎలా అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లాలో పనిచేస్తున్న 505 మంది వివోఏ లకి క్యాలండర్ లను పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏల జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ కార్యదర్శి భోజన్న, ముత్యం, కోశాధికారి స్వప్న, సంపత్, సంగీత, గంగాధర్, లావణ్య లతోపాటు శివరామచంద్రే లు ఉన్నారు.





# చదువు,సంస్కారం పిల్లలకు రెండు కళ్ళు

### -కరస్పాండెంట్ కట్టయ్య.

( తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 7: చదువు, సంస్కారంతో కూడిన మంచి అలవాట్లు పిల్లలకు రెండు కళ్ళు లాంటివని వాగ్దేవి హై స్కూల్ కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య యాదవ్ అన్నారు. స్థానిక వాగ్దేవిలో మంగళవారం తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తమ పిల్లలకు సమయాన్ని కేటాయించి గడపాలని,విలువలతో కూడిన జీవితం ఎలాగో చెప్పాలన్నారు. పిల్లలు సెల్ ఫోన్స్,పాశ్చాత్య పోకడల వైపు మళ్ల కుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. ఎప్పుడూ చదివే కాకుండా అప్పుడప్పుడు బంధువులు,ఆత్మీయుల ఇళ్లకు పంపించాలన్నారు.పిల్లల ముందు తల్లిదండ్రులు తగాదాలు పెట్టుకోవద్దని చెప్పారు. పెద్దల పట్ల గౌరవ మర్యాదలు,లోకజ్ఞానం కలిగి ఉండేలాఅవగాహన కల్పించాలన్నారు.



కార్యక్రమం లో పేరెంట్స్ చెడుపాక రఘు, కవిత మానస మాధవి మాహాస్విన ఉమ సాబియా సలీం రజిని మురళి తదితరులతోపాటు టీచర్స్ శిరీష, సైనాజ్, అప్సర, నవ్య పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతాం కెసిఆర్ లాగా మోసం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదు

### -కవిత ఏ ముఖం పెట్టుకొని బీసీ జపం చేస్తున్నారు -జిల్లాకు మంత్రి పదవి తథ్యం..


నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 07 గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు చేసి తీరుతామని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కెసిఆర్ లాగా కాంగ్రెస్ మోసం చేసే పార్టీ కాదని అయినా వెల్లడించారు. డిచ్పల్లి నియోజకవర్గంలోని కె ఎన్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నిజామాబాద్ పార్లమెంట్ సమీక్ష సమావేశనికి అయిన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల మయంగా మార్చిన కెసిఆర్ వల్లే రాష్ట్రానికి వస్తున్న ఆదాయం వడ్డీల రూపంలో చెల్లిస్తున్నామన్నారు. ఏడున్నర లక్షల కోట్ల అప్పుచేసి మన నెత్తిన పెట్టారని ఆరోపించారు. టిఆర్ఎస్ వచ్చే నాలుగున్నర ఏళ్లలో టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో బీసీ కార్పొరేషన్ కి ఒక నయా పైసా ఇవ్వని కవిత ఎ ముఖం పెట్టుకొని బీసీల జపం పఠిస్తున్నారన్నారు. జిల్లాకు పుష్కలమైన నాయకత్వం ఉన్నదని మంత్రి పదవి కచ్చితంగా వచ్చి తీరుతుందని ఆయన అన్నారు. కార్యకర్తలు అధైర్య పడద్దని కష్టపడ్డ వారికి స్థానిక సంస్థల్లో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. నేను 30



ఏళ్లుగా పార్టీ కోసం శ్రమిస్తే ఇప్పుడు టిపిసిసి పదవి ఇచ్చి గౌరవించారన్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం పార్టీ కార్యకర్తల కృషి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలంటే కార్యకర్తలు అందరూ కిందిస్థాయి నుంచి గట్టిగా కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.

# ఆహారాన్ని ఎవ్వరూ వృథా చేయకూడదు: సృజన క్రాంతి రిపోర్టర్ కొత్తపల్లి సైదులు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 07:కి. శే. కొత్త పల్లి. మల్లయ్య (మునిసిపల్ కామాటి) పెద్ద కర్మ సందర్భంగా మిగిలిన ఆహారాన్ని వృథా చేయకూడదని,ఆకలితో ఉండే కడుపుకు ఒక ముద్ద అన్నం ఎంతో తృప్తిని ఇస్తుంది అని ఆయన కుమారుడు సామజిక కార్యకర్త,సృజన క్రాంతి మిర్యాలగూడ రిపోర్టర్ కొత్తపల్లి. సైదులు మిగిలిన ఆహారం, కూరలు అన్న వితరణచేయమని ఆటో కిరాయి కూడా తన సొంత ఖర్చులు ఇచ్చి స్థానిక స్వచ్ఛంద సేవకుల కు పురమయించగా వారు వెంటనే మిర్యాలగూడ పట్టణం లోని హౌసింగ్ బోర్డ్ లో రెల్లి పని చేసుకునే పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పేద కుటుంబాలు ఎంతో ఆనందం వ్యక్తం చేశాయి,ఈ కార్యక్రమంలో దైద శ్రీనివాస్, దైద సైదులు, అవి రెండ్ల సందీప్ కుమార్, దైద పవన్, కత్తుల అవినాష్, ఇరుగు యశ్వంత్, పెద్దమాం వినోద్, కొత్తపల్లి మనీ పాల్గొన్నారు.



# గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామము లోని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి.

### బిల్లులను సకాలంలో చెల్లించాలి-గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దాన కిషోర్.

ఏటూరునాగారం(ములుగు) జనవరి07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామము లోని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పూర్తయిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దాన కిషోర్ అన్నారు. మంగళవారం రాజ్ భవన్ నుండి గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల కు సంబంధించిన జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దాన కిషోర్ మాట్లాడుతూ గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ దివాకర్ టి.ఎస్. జిల్లాలోనీ తాడ్వాయి మండలము కొండపర్తి లో చేపట్టిన అభివృద్ధి పనుల పై మాట్లాడుతూ ఉన్నత శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన అందించడం జరుగుతుందని, పలు కంపెనీలు చెందిన సిబ్బంది నాణ్యమైన విద్య అందించడానికి సహకరిస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామమైన కొండపర్తి గ్రామంలో



పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయని ఈ నెల 28వ తేదీలోగా సివిల్ పనులు పూర్తి చేసి సంబంధిత కాంట్రాక్టర్ భవనాన్ని అప్పగించనున్నారని, అదే గ్రామంలో రెడ్ కో స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎల్ఈడి బల్బులను అమర్చడం జరిగిందని వివరించారు.

## పద్మశాలి టౌన్ షిప్ అభివృద్ధికి కృషి చేస్తా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 ( తెలంగాణ పత్రిక)పద్మశాలి టౌన్ షిప్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళ వారం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ లో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కాంపౌండ్ వాల్ కి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, డి ఇ బాల కృష్ణ ఏ ఇ కీర్తి పద్మశాలి టౌన్ షిప్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, భరత్, చంద్ర శేఖర్ రెడ్డి, మురాలి, గణేష్ శర్మ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 ( తెలంగాణ పత్రిక)కాప్రా మండల పరిధిలోని 75 మంది లబ్ధిదారులకు( 75 లక్షల రూపాయలు ) కాప్రా ఎం ఆర్ ఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాప్రా మండల తహసిల్దార్ సుచరిత , కార్పొరేటర్లు స్వర్ణ రాజు శివమణి, శ్రీదేవి యాదవ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ రింగ్ రోడ్డులో ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించా రు ఈ కార్యక్రమంలో భాగంగా కారు డోర్ అద్దాలకు బ్లాక్ స్టిక్కర్ ఉన్న వాహనాలను ఆపి తొలగిస్తున్న ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మి మాధవి, ఇతర సిబ్బంది,రూల్స్ కి విరుద్ధంగా ఉంటే చర్యలు తప్పవంటున్న ఇన్స్పెక్టర్ లక్ష్మి మాధవి

## హరి హర క్షేత్రం, చిలుకానగర్ లో శ్రీ చిలుకశ్వేర అంజనేయ గాయత్రి మాత దేవాలయం,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 ( తెలంగాణ పత్రిక) చిల్కానగర్ శివాలయం పునః నిర్మాణానికి చిలుకానగర్ వాస్తవ్యులు దేశిడి రంగయ్య లక్ష్మి వారి కూమారుడు శ్రీనివాస్ దంపతులు గారు రూ??లు 51,116/– (యాభైఒక వేయి ఒక వందల నూట పదహారు రూపాయలు)లను వారి వంతు విరాళంగా అందజేశారుఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారి కుటుంబ సభ్యుల దాతృత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తూ, ఆ పరమేశ్వరుడు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలను మరియు అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నాముఈకార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు,



# బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 7.కోటగిరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీసీ డిక్లేషన్ ను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్ బిజెపి ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నాగం సాయిలు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరుస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. శివశంకర్ జగదీష్ గంగాధర్ భాస్కర్ వాసు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చండూర్ మండలం పీవీసీ ఛానల్ న్యూస్ రిపోర్టర్గా తీగల చంద్రశేఖర్



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి షేర్ జానీ.తెలంగాణ పత్రిక జన వరి 7. నల్లగొండ జిల్లా చండూరు మండలంలోని గుండ్రేపల్లి గ్రామానికి చెందిన పీవీసీ న్యూస్ దమ్మున్న ఛానల్ మండల రిపోర్టర్ తీగల చంద్రశేఖర్ నీ పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా మంగళవారం రోజున అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్,అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి గూడెం మధు గౌడ్ గార్ల ఆదేశాలతో నల్గొండ జిల్లా అధ్యక్షులు చిరుమర్తి సైదులు అధికారికంగా నియమించటం జరిగిందనీ తెలిపారు.తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ సహకరించిన పెద్దలు టైగర్ పురం సంతోష్ కుమార్,గూడెం మధు గౌడ్ ,చిరుమర్తి సైదులు,మహ్మద్ గఫూర్,ఉమ్మడి నల్లగొండ జిల్లా నూతన కమిటీల ఛైర్మెన్ షేక్ జాని మరియు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు అసోసియేషన్ అభివృద్ధి కొరకు నా వంతుగా కృషి చేస్తానని చంద్రశేఖర్ విలేకరులకు తెలిపారు.

# విద్యుత్ తీగ తెగిపడి గేదే మృతి



నర్సాపూర్ ప్రతినిధి జనవరి:07( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా చిలిపి చేడ్ మండలం చిట్కుల్ గ్రామంలో విద్యుత్ ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామ శివారు కస్తూర్బా గాంధీ విద్యాలయం సమీపంలో 1100 కెవి విద్యుత్ వైర్ తెగిపడడంతో మల్లె గారి బాలమణి అనే రైతుకు చెందిన పాడి గేదే మృతి చెందింది. సుమారు 70000 విలువగల పాడి గేదె మృతి చెందిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాలమణి విజ్ఞప్తి చేశారు. విద్యుత్ తీగ తెగిపడిన సమయంలో ఎవరు లేకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పింది.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 7(తెలంగాణ పత్రిక) నిర్వహణ పనుల కారణంగా 08/01/2025న కింది ఫీడర్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని (బుధవారం) వినయ్ కుమార్ రెడ్డి ఏఈ తెలిపారు, 11కేవీ మల్లికార్జున్ నగర్ ఫీడర్ 33/11కేవీ నాచారం ఇండోర్ సబ్ స్టేషన్ నుండి ఉదయం 11:00 నుండి 12:00 వరకు ప్రభావిత ప్రాంతాలు: మల్లికార్జున్ నగర్ నైగూడజి కుమ్మరికుంటచిల్కానగర్జి కొత్త రామ్ నగర్ శివాలయం ప్రాంతం ప్రభుత్వ పాఠశాల ప్రాంతం లలో అంతరాయం ఉంటుందని అన్నారు

# వెంకటాపురం మండల పరిధిలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి!

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జనవరి 7ములుగు (జిల్లా) వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ ఏజెన్సీ ప్రాంత పరిధిలోని ఆదివాసులు నివసిస్తున్న రామచంద్రాపురం నుంచి ఏకన్నగూడెం వరకు రోడ్డు నిర్మాణం పనులు కొరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులను కేటాయించింది. కానీ నేటికి పూర్తి కాలేదు. గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ రోడ్డుపై రాకపోకలు సాగించటానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వెంకటాపురం మండల పరిధిలోని ఉద్యోగులు విధులకు వెళ్లే సమయంలో విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లే సమయం లో ఇసుక లారీల దుమ్ము, ధూళితో నానా తిప్పలు, పాట్లు, అస్వస్థతకు గురవుతున్నారని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. జిల్లా ఆర్ %డ% బి అధికారులకు ఎన్ని దరఖాస్తులు పెట్టిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏకన్న గూడెం రాళ్లవాగు బ్రిడ్జి పనులు చేపట్టాలి. రోడ్డు నిర్మాణం సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, తాటి సరస్వతి, తాటి అశోక్, కారం శైలజ, బొగ్గుల శిరీష, పూనెం అర్జున్, రాజ్ కుమార్,లక్ష్మయ్య నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగం చేస్తూనే

# ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలి

### - నిరుద్యోగులు కష్టంతోనే పైకి ఎదగాలి-రాష్ట్రంలోనే మొదటిసారి జిల్లాలో మెగా జాబ్ మేళా... మంత్రి దనసరి అనసూయ సీతక్క





ఏటూరునాగారం( చల్వాయి) జనవరి 07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పన కొనసాగిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని, అనేక కష్టాలు పడుతూనే పైకి ఎదగాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని పిఎస్ఆర్ గార్డెన్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఈజీ ఎంఎం సంస్థల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సి జి ఎం ఎం స్పెషల్ కమిషనర్ సీఈవో బి. షఫీ ఉల్లా, కలెక్టర్ దివాకర టి. ఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్ర, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పలు కంపెనీల సహకారంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగా ఉందని, ఇదే తరహాలో గత సంవత్సరం జూలై నెలలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఉపాధి జీవన ఉపాధి కోసం ప్రైవేటు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు నిరుద్యోగులు కష్టపడి సాధించాలని, జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే జిల్లా నుండి 250 మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని అన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు చేయడం అవమానంగా భావించవద్దని, ఆయా కంపెనీలలో కష్టపడుతూ ఉన్నత స్థాయికి ఎరిగి మరో నలుగురికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. కొంతమంది నిరుద్యోగులు ఉద్యోగ వేటలోనే ఉంటూ వ్యవసాయం వ్యాపార రంగాలపై దృష్టి సారిస్తున్నారని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయల రుణాలను మంజూరు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన వారు నేడు అదే కంపెనీలకు సీఈఓగా కొనసాగుతున్నారని, వేతనాలు తక్కువ ఇస్తున్నారని నిరాశ చెందకుండా ముందుకు సాగాలని సూచించారు. తాను చిన్నతనం నుండే అనేక కష్టాలు ఇబ్బందులు పడి నేడు ఈ స్థాయికి ఎదిగానని తనను ఆదర్శంగా తీసుకొని నిరుద్యోగులుముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 800 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేడు 12 వేల 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఉద్యోగ అవకాశాలు రాని పక్షంలో నిరుద్యోగులు నిరాశ చెందకుండా పుస్తక పట్టణ చేస్తూ వివిధ అంశాలపై అవగాహన కల్పించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. రానున్న రోజులలో ఇదే తరహాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వివిధ కంపెనీలలో సెలెక్ట్ అయిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ పాత్రలను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీలకు చెందిన సీఈఓ లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఎల్ డి ఎం జయప్రకాష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి

# అన్ని పనులు నాణ్యతతో శశ్వతంగా నిలిచే విధంగా ఉండాలి

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు:మంత్రి సీతక్క.



ఏటూరునాగారం (మేడారం) జనవరి07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 12 నుండి 15వ తేదీ వరకు జరగనున్న మినీ మేడారం జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మహా జాతర సందర్భంగా జరిగిన చిన్న చిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. రానున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మంగళవారం సాయంకాలం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న పనుల అంచనా వివరాలను మంత్రికి సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మినీ మేడం జాతరను పురస్కరించుకొని గత పక్షం రోజులుగా భక్తులు రాక పెరిగిపోయిందని, ఫిబ్రవరి మొదటి వారం నుండే భక్తుల తాకిడి అధికం కానున్న సందర్భంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారం జాతరకు వచ్చి అన్ని లింక్ రోడ్లను జనవరి 31 లోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అమ్మవార్ల ను భక్తులు దర్శించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుద్ధ్య లోపం జరగకుండా ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని డిపిఓను ఆదేశించారు. ఐదు రోజులపాటు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతోపాటు, పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు వద్ద మహిళా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక షెడ్యూల్ ఏర్పాటు చేయాలని, భక్తులకు అవసరమే పనులను త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లా అధికారులు సమర్పించిన అంచనాల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అవసరం కానున్న నిధులను మంజూరు చేయిస్తానని, జాతర విషయంలో జిల్లా యంతరంగంతో పాటు ఐటిడిఏ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో ఎండోమెంట్ ఈ ఓ రాజేందర్, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూక్య జంపన్న గారి ఆధ్వర్యంలో 9 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి శిబిరాలు



ఏటూరునాగారం (ములుగు) జనవరి07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: భూక్య జంపన్న మాట్లాడుతూ 9 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఇప్పటివరకు 6000 పైచిలుకు నిరుపేద ప్రజలు బీపీ షుగర్ వివిధ పరీక్షలు చేయించుకున్నారు అందులో భాగంగా 900 పైచిలుకు నిరుపేద కుటుంబాల ప్రజలకు ఒక రూపాయి ఖర్చు లేకుండా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది. అదేవిధంగా జంపన్న మాట్లాడుతూ ఇదే కంటి ఆపరేషన్ వివిధ హాస్పిటల్ లో నిరుపేద కుటుంబాలు చేయించుకుంటే ఒక్కొక్కరికి 30 వేల నుండి 40 వేల రూపాయలు వరకు ఖర్చు వస్తుంది. అలాంటిది ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచిత భోజనసదుపాయంతో పాటు నిరుపేద కుటుంబాలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఇందులో భాగంగా తొమ్మిదో విడతలో 36 మంది నిరుపేద కుటుంబాలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించి వారితో బస్సు ప్రయాణం చేసి వారి యోగక్షేమాలు తెలుసుకొని పాటించాల్సిన జాగ్రత్తలు చెప్పి ఈరోజు ములుగు చేర్చడం జరిగింది.అదేవిధంగా పెద్దలు వృద్ధులు ఆపరేషన్ చేయించుకున్న వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు కంటి సమస్యతో బాధపడుతున్న మాకు పెద్దకొడుకుల తోడుండి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆపరేషన్ చేయించిన భూక్య జంపన్నకు కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లు సంతోషంగా ఆర్థికంగా రాజకీయంగా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని నిండు మనసుతో ఆశీర్వదించారు.

## స్వర్గీయ అద్దంకి నాగేశ్వరావు జర్నలిజంలో

# పలువురు ఆదర్శప్రాయుడు:డాక్టర్ జె.రాజు




తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 07: జర్నలిస్టుల హక్కుల సాధన కోసం స్వర్గీయ నాగేశ్వరావు కృషి చేశారని ప్రముఖ వైద్యులు, సామాజికవేత్త డాక్టర్ జై రాజు అన్నారు. మంగళవారం నాగేశ్వరావు వర్ధంతి పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు లో గల ప్రెస్ క్లబ్లో ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. వర్ధంతి కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రెస్ క్లబ్ ఏర్పడడానికి ప్రధాన కారణం అద్దంకి నాగేశ్వరావు అని పేర్కొన్నారు. పేద జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ద్వారా చేయూతనిచ్చేవాడని సందర్భంగా వివరించారు. సీనియర్ జర్నలిస్టు హమీద్ మాట్లాడుతూ తన సహచరుడు అయిన అద్దంకి నాగేశ్వరావు మిర్యాలగూడ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. మరో సీనియర్ వాడపల్లి రమేష్ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం కోసం పని చేశామని . ఉమ్మడిగా ఉంటూ శాంతి సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ఆనాటి జర్నలిస్ట్ అద్దంకి నాగేశ్వరావు కు దక్కుతుందని పేర్కొన్నారు. మిర్యాలగూడ ప్రెస్ క్లబ్ ఏర్పడడానికి ప్రధాన కారణం అద్దంకి నాగేశ్వరావు అని పేర్కొన్నారు. పేద జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ద్వారా చేయూతనిచ్చేవాడని సందర్భంగా వివరించారు. సీనియర్ జర్నలిస్టు హమీద్ మాట్లాడుతూ తన సహచరుడు అయిన అన్వేషి ఎడిటర్ అన్నెబోయిన మట్టయ్య మాట్లాడుతూ నాగేశ్వరావు ఆంధ్రజ్యోతి మిర్యాలగూడ ఇన్చార్జిగా ఉన్న సమయంలో ఆయన సహకారంతో విశ్లేషత్మక కథనాలను ఇవ్వడం జరిగిందని చెప్పారు. ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగేశ్వరావు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఉన్న సమయంలో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించారని గుర్తు చేశారు. పయిలం ఎడిటర్ పేర్ల వెంకటయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం స్వర్గీయ నాగేశ్వరావు కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ లక్ష్మణ్ సాగర్, మన నేటి తెలంగాణ ఇంచార్జ్ అలుగుబెల్లి వెంకట్, ఉమామహేశ్వర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

### - బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జనవరి 7( తెలంగాణ పత్రిక ప్రతినిధి) హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాస్త ప్రజా రోదనగా మారిందని, ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ పాతాళంలోకి పాతేస్తారని హెచ్చరించారు. రేవంత్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలం చెందిందని,దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసి,బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం.

కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 7 .కోటగిరి మండలంలోని వివేకానంద హై స్కూల్ ఆవరణలో శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విగ్రహదాత జహీరాబాద్ మాజీ ఎంపీ. బీబీ పాటిల్ స్వామి బోధయానందాజి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వామి వివేకనంద అడుగుజాడలలో నడవాలని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. లవ్ ఇండియా లవ్ ఇండియా అనే పదాన్ని ఒక సన్యాసి చెప్పటం భారతదేశ ప్రజల్లో చాలాసంతోషాన్నిచ్చిందన్నారు. విశ్వ వివేకానందునిగా విద్యార్థులకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తయారు చేయాలని సూచించారు. భారతదేశంలో 20 కోట్ల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. దేశంలో భారతీయ శతాబ్దంలో రామకృష్ణ పుట్టిన దేశంగా భారతదేశాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత సామాజిక సమర సత కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ పివి సుబ్బారావు కోటగిరి వివేకానంద హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు రజిని శ్రీనివాస్, గోగినేని హనుమంతరావు ఇందూర్ హై స్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్ విద్యా వికాస్ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, కొత్తపల్లి కోటగిరి సహకార సంఘాల చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి సిద్దు యశశ్రీ, శ్రీవేద పాఠశాలల ప్రిన్సిపాల్ అనిల్ , తెల్ల అక్షర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ కు ఘన సన్మానం..
## యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్..

హుజురాబాద్ జనవరి 07 (తెలంగాణ పత్రిక) : ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్‌ను యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్ ఘనంగా సన్మానించారు. డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, ఆదేశాలతో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఇంచార్జ్ ఒడితల ప్రణవ్ నాయకత్వంలో, ఇటీవల మండల పార్టీ అధ్యక్షులను నియమించడం జరిగినది. అందులో భాగంగా ఇల్లం దకుంట మండల పార్టీ అధ్యక్షులుగాపెద్ది కుమార్ ను నియమించిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా సన్మానం చేశారు.

ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు, సూచనలు, సలహాలతో ఇల్లందకుంట మండలంలో పార్టీ నూతన ఒరవడి సృష్టించాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషిచేయాలని పెద్ది కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో:- యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది శివ, జమ్మికుంట అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, ఇల్లందకుంట ఉపాధ్యక్షులు గైకోటి రాజు, యువజన నాయకులు కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్,ఏబూషీ అజయ్, పచ్చిమట్ల భాను, గూడెపు ఓదెలు, తదితరులు పాల్గొన్నారు..

## డ్రంకన్ డ్రైవ్ కేసులో నలుగురికి జైలు.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 07 మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో నలుగురికి జైలుశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. నవీపేట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నవీపేటలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కెతావత్ సంతోష్, షేక్ జైనుద్దీన్,విస్లావత్ శివరాం, తోకల సంజీవ్ మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా నలుగురికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.

## మా జోలికి వస్తే ప్రాణాలు కూడా
# తీయడానికి సిద్ధం..?

- దళిత జర్నలిస్టును చంపేస్తాం అంటూ బెదిరిస్తున్న బిఆర్ఎస్ నాయకుడు..?
- ఇంకా ఎన్నాళ్ళు బిఆర్ఎస్ నాయకుల అక్రమ దందాలు..?
- ప్రభుత్వం మారిన మారని బిఆర్ఎస్ నాయకుల అక్రమ దందాలు..!?
- ఉన్న వాస్తవాలను రాస్తే విలేకరులను సైతం బెదిరిస్తున్న మట్టి మాఫియా నాయకులు
- మట్టి మాఫియా నాయకుల తీరు మారేది ఎప్పుడు
- ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు
- ప్రభుత్వ భూములను అన్యాక్రంతం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి7: ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని తార్ధాన్ పల్లి గొంగులూరు. గంగోజీపేట్ శివారు నుండి రాత్రి వేళల్లో ప్రభుత్వ భూముల్లో నుంచి తమ స్వార్ధ ప్రయోజనాల కోసంసంగారెడ్డి. ఎమ్మెన్నార్ ఆసుపత్రి పక్కనగల ఇటుక బట్టీలకు పుల్కల్ ఉమ్మడి మండలం నుండి కొందరు దళారులు స్వార్ధ ప్రయోజనాల కోసం విలువైన ప్రభుత్వ భూముల్లో నుంచి భారీ ఎత్తున రాత్రి వేళల్లో సుమారు 50 నుండి 90 దంపర్ల ద్వారా అట్టి ఇటుక బట్టీలకు మట్టినిసరఫరా చేస్తున్నారు ఒక్కొక్క డంపర్ కు సుమారు 8వేల నుండిపదివేల వరకు విక్రయించి ఇక్కడి దళారులు అనునిత్యం లక్షల రూపాయలను సంపాదిస్తున్నారు ఇదేంటని ఎవరైనా విలేకరి ప్రశ్నిస్తే నీవు ఎవరవు మా బండ్లను ఆపే అర్హత లేదు మీరు ఎక్కువ మాట్లాడితే అదేడంపర్లా టైర్ల కిందవేసి తొక్కిస్తాం అధికారులకు మముళ్ళు ఇస్తున్నాం వల్లేఅపరు అంటూ విలేకరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఇట్టి అక్రమ మట్టి వ్యాపారాన్ని నిలిపేందుకు పాత్రికేయులు ఉన్న నిజాలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు ఆరోపిస్తున్నారు అంతేకాకుండా నిజాలను నిర్భయంగా రాసే విలేకరులను బెదిరించడం సరికాదన్నారు అంతేకాకుండా ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి స్పందించి పాత్రికేయులను బెదిరిస్తున్న అక్రమ మట్టి దారులపై కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు లేనియెడల పాత్రికేయులపై ఎలాంటి ఘటనలు జరిగినా ఈ మట్టి మాఫియా నాయకులే పూర్తి బాధ్యత వహించాలని వారన్నారు కావున సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ అక్రమా మట్టి రవణాను అరికట్టాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో వందలాది మంది బోరు బావులు ఉన్న తమ రైతులు తమ బోర్లు నీరు పోయాక తమ కుటుంబ పోషణ ఎలా కొనసాగించాలని పలు గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున అధికారులు వెంటనే అప్రమత్తమై అక్రమ మట్టి వ్యాపారాన్ని నిలిపివేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు లేనియెడల అన్ని గ్రామాల రైతులము ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయా గ్రామాల రైతులు గ్రామస్తులు అన్నారు కావునజిల్లా కలెక్టర్ ఇట్టి అక్రమ మట్టి వ్యాపారంపైఉక్కు పాదం మోపాలని రైతులు కోరుతున్నారు లేనియెడల తమకు మరణమే శరణ్యమని పలు గ్రామాల రైతులు కన్నీరు పెట్టుకున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరి ఈఅక్రమ మట్టి వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవడమేకాకుండా వారిపై కేసులు నమోదు చేసి వారికి కర్మగారాలకు పంపించాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు..

## హుజూర్ నగర్ లోవైభవంగా హనుమాన్ చాలీసా

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోకవర్గ ఇన్చార్జి జనవరి 07: హుజూర్ నగర్ పట్టణం లోని అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా మంగళవారం 108 మంది మహిళలు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. దేవాలయంలో ఉన్న ఆంజనేయ స్వామి వారి ఉత్సవమూర్తులను మండపంలో భద్ర పీఠంపై వేంచేసి, తమల పాకులతో అరటి పండ్లతో పూజ నిర్వహించారు.

హనుమాన్ చాలీసాను మహిళలు సామూహికంగా పఠించారు. జైశ్రీరామ్, జై శ్రీమన్నారాయణ నామస్మరణతో దేవాలయం మార్మోగింది. పాల్గొన్న మహిళలందరికీ స్థానిక బార్అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి,విజయలక్ష్మి దంపతులు హనుమాన్ కండువాలను అందించారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయం ఈ.ఓ గుజ్జుల కొండా రెడ్డి,



మహిళలు వంకాయల పద్మ, మాధవరావు, సువర్ణ, గర్రేభారతమ్మ, కృష్ణవేణి, తమ్మన సుజాత, పశ్య పిచ్చమ్మ, విజయలక్ష్మి, వెన్న పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సీటు బెల్టు పెట్టే వాహనాలు నడపాలి

### - సీటు బెల్టు పెట్టుకోకుంటే బెలూన్స్ ఓపెన్ కావు.!
### - గులాబీ పువ్వులు ఇచ్చి.. సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించిన పోలీసులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 07 (తెలంగాణ పత్రిక): రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రాజీవ్ రహదారి పొన్నాల చౌరస్తా వద్ద సీట్ బెల్ట్ గురించి సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ అవగాహన కల్పించారు. ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తో కలిసి సీట్ బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయుచున్న వారికి గులాబీ పువ్వులు ఇచ్చి సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించుకొని వాహనాలు డ్రైవ్ చేయాలని సూచించారు. సీట్ బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేసేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే బెలూన్స్ ఓపెన్ కావని.. అప్పుడు తీవ్ర గాయాలు లేదా చనిపోయే అవకాశం ఉంటుందని చెప్పారు. సీట్ బెల్ట్ పెట్టుకుని డ్రైవ్ చేయాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. డ్రైవర్ మాత్రమే కాదు, పక్కన కూర్చున్న వారు కూడా సీటు బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. డ్రైవ్ చేసేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడవద్దని తెలిపారు రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, అధిక వేగంగా వాహనాలు నడపవద్దని మితిమీరన వేగం చాలా ప్రమాదమని తెలిపారు. ఏదైనా అత్యవసర పనిమీద బయటకు వెళ్లేటప్పుడు మీరు అనుకున్న సమయం కంటే



అరగంట ముందు బయలుదేరి క్షేమంగా గమ్యస్థానాల చేరుకోవాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు డిఫాల్ట్ వాహనం యొక్క డిఫాల్ట్ ద్వారా రోజు ప్రమాదాలు జరగడంలేదని కేవలం మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని ఎంత కృంగదీస్తుందో రోడ్డు ప్రమాదం జరిగిన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐ సదాశివరావు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు ముకేశ్ చంద్ర హత్య హేయం
## కిరాతకులను కఠినంగా శిక్షించాలి : డిఎంజెయు అశోక్



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 7: చత్తీస్గడ్ లో అవినీతిపై వార్తలు రాసిన జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్య అత్యంత హేయమైన చర్య అని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ అన్నారు. ఆయన మంగళవారం నెల్లికుదురులో మీడియాతో మాట్లాడుతూ హత్యను యూనియన్ రాష్ట్ర కమిటీ ఖండిస్తోందన్నారు.కిరాతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల భద్రత కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల న్నారు.జర్నలిస్ట్ లు,ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,మేధావులు తీవ్రంగా ఖండించాలని కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం గజ్వేల్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ వంటేరు ప్రతాప్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గజ్వేల్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులైన అంజమ్మ, పద్మ, చంద్రశేఖర్, ప్రవీణ్, కృష్ణారెడ్డి, నవీన్ కుమార్, ఎల్లయ్య, ఉప్మా, సత్తయ్య, పోచయ్య, అలీముద్దీన్, స్వామి, యాదమ్మ తదితరులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వంలో లక్షలాదిమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జకీయోద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, ఎంపీపీ పాండుగౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాస వారోత్సవాలు

### విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన
### ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య

వెల్దుర్తి మండలం జనవరి 07 తెలంగాణ పత్రిక: మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు నిర్వహించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల గ్రౌండ్ లో విద్యార్థుల ముగ్గుల పోటీ నిర్వహించారు. రంగురంగుల ముగ్గులతో ట్రాఫిక్ నిబంధనలను తెలియజేసే విధంగా విద్యార్థులు ముగ్గులు వేసి



అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవనీత, అమూల్య, రాధిక, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలలో సౌండ్ సిస్టం కొనుగోలుకు విరాళం

### - దాతలను సన్మానించిన ఉపాధ్యాయులు

గంగాధర జనవరి 7 (తెలంగాణ పత్రిక): గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల అవసర నిమిత్తం సౌండ్ సిస్టం కొనుగోలుకు 28 వేల రూపాయలను దాతలు విరాళంగా అందించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కంకణాల కిషన్ రెడ్డి, చిందం ఆంజనేయులు, కత్తి శంకర్ గౌడ్ కలిసి 28 వేల రూపాయలను విరాళంగా అందించారు. ఉధార స్వభావంతో విద్యార్థుల అవసర నిమిత్తం పాఠశాలకు విరాళం అందించిన దాతలను ఆ పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు శశికాంత్ రెడ్డి, కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో సింగరేణి రిటైర్డ్ కార్మికుల రాస్తారో



బెల్లంపల్లి జనపరి 7 తెలంగాణ పత్రిక: మార్కెట్ ఏరియా మెయిన్ రోడ్ పై సింగరేణి రిటైర్డ్ కార్మికులు, కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి క్వార్టర్స్లో ఉంటూ జీవనం సాగిస్తున్న తమకు కరెంట్ నిలిపివేయడం సరికాదని మండిపడ్డారు. వెంటనే సింగరేణి యాజమాన్యం కలగజేసుకొని కరెంట్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా కన్నాల బస్తికి చెందిన మల్లమ్మ మాట్లాడుతూ, తన భర్త సింగరేణి లో పనిచేసే రిటైర్డ్ అయ్యారని ఇప్పుడేమో, రిటైర్ అయిన కార్మికుని ఇంటికి కరెంటు కట్ కట్ చేయడంతో చీకటితో ఇబ్బందులు పడుతున్నామన్నారు తాము ఓట్లేసి గెలిపించిన

ఎమ్మెల్యే తమ సమస్యలను తీర్చాలని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి కరెంట్ మళ్లీ తమకు ఇప్పించాలని వారు ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ప్రజలు వివిధ పార్టీకి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## తొర్రూర్ లో జీఎంపీఎస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) : గొల్ల కురుమలు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో గొల్ల కురుమలు ముందుండాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. మంగళవారం తొర్రూర్ మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సంఘం మండల గౌరవ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకన్న అధ్యక్షతన గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను విస్మరించకుండా ప్రోత్సాహం అందిస్తూ గొల్ల కురుమలను ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడాలని వారు కోరారు. గొల్ల కురుమలు ఉద్యోగ, వ్యాపార రంగాలతోపాటు రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నారని... రానున్న రోజుల్లో గొల్ల కురుమలు అన్ని రంగాలతో పాటు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎన్నికల ముందు ప్రభుత్వం గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయలతో గొర్రెల పంపిణీ చేస్తానని హామీ ఇచ్చింది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని ఆ హామీని వెంటనే అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గొర్రెలు మేకలకు నట్టల మందులు మరియు పశువైద్యశాలలకు సరిపోను మందుల కోసం ప్రభుత్వం నిధులు పూర్తిస్థాయిలో కేటాయించాలని వారు ఈ సందర్భంగా కోరారు 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ప్రభుత్వం నుండి 5వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ నరసయ్య, సీనియర్ అడ్వకేట్ బొల్లం వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎద్దు ఐలయ్య, చేను రామకృష్ణ ,సర్వ నాగరాజు ,బసనబోయిన మహేష్, వల్లపు అశోక్, జమ్ముల శ్రీను, బొల్లు మురళి,బొమ్మరబోయిన రాజేష్, గజ్జి యాకయ్య, నాగులబోయిన అశోక్, సూరిబాబు, కుమార్, సూకల మని , చందు మల్లయ్య, సర్వీ రవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగి మున్సిపాలిటీ పరిధిలో 5 కోట్లు 60 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో: నార్సింగ్ మున్సిపాలిటీలో మంగళవారం ఉదయం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సింగి మున్సిపాలిటీ పరిధిలో జరిగింది. మున్సి పాలిటీ సాధారణ నిధులతో 5 కోట్లు 60 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు నర్సింగి పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి, స్థానిక ప్రజలకు మరింత సౌకర్యాలు కల్పించడానికి, పర్యాటకులతో పాటు సమాజానికి సేవలు అందించేలా చేయడం లక్ష్యంగా,చేపట్టబడినవి.ప్రధాన అభివృద్ధి పనులు..ఇందిరమ్మ కాలనీలో (మంచిరేవుల) 1 కోటితో తోయూజడి %...% విడి సిసి రోడ్ నిర్మాణం. ఇందిరమ్మ కాలనీలో 30 లక్షలతో స్మశాన వాటిక,అభివృద్ధి. మంచిరేవు లలో 30 లక్షలతో బిజెఆర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం. మంచిరేవులలో 30 లక్షలతో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం. నర్సింగ్ బాలాజీ నగర్లో 2 కోట్లతో డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణం.నిసార్ హోటల్‌వద్ద 15 లక్షలతో వీడీసీసీ రోడ్ నిర్మాణం.మంచిరేవుల 10వ వార్డులో 1 కోటి వ్యయంతో స్మశాన వాటిక అభివృద్ధి.సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి %...% విగ్రహం వరకు 40 లక్షలతో డివైడర్ నిర్మాణం.గండిపేట్ సర్కిల్ నుండి హెచ్ డిఎఫ్‌సి బ్యాంక్ వరకు 15 లక్షలతో వీధి దీపాలు ఏర్పాటు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కమిషనర్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయం పైన దాడి చేయడం హేయమైన చర్య

**దాడికి పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది**

**.బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్**



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో బీజేపీ రాష్ట్ర కార్యాలయం పైన కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి రాళ్లు రువ్వడం అనేది హేయమైన చర్య అని తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ అన్నారు. ఈ దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కి ఇలాంటి దాడులకు పాల్పడటం రౌడీ ఇజాన్ని తలపిస్తో ందని ఆయన అన్నారు. ఈ చర్యలు పునరావృతం అయితే, తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.



హైదరాబాద్ జనవరి 07 (తెలంగాణ పత్రిక) హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కరీంనగర్ లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయబోతున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కరీంనగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు.కార్య కర్తలు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు కిరణ్,పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి,గంట కిరణ్ రెడ్డి, ఎండి అఫ్జల్,విజేందర్,ఉమాపతి రావు.తో కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున సంఖ్యలో పాల్గొన్నారు..

## వ్యవసాయ క్షేత్రాన్నిసందర్శించి రైతులకు అవగాహన కల్పించిన నాగార్జున



తొగుట, జనవరి07 (తెలంగాణ పత్రిక) తొగుట మండలం పెద్ద మాసాన్ పల్లి గ్రామంలో రైతు దాసరి దశరథం వరి సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని మంగళ వారం వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాస్వరం మొక్క వేరు వ్యవస్థ పెరుగుదలకు సహాయపడు తుందనిభాస్వరాన్ని చివరి దుక్కిలో, నాటిన 5 రోజుల లోపు వేయాలన్నారు.కాంప్లెక్స్ డిఏపి ఎరువులకు నెమ్మదిగా కరిగే స్వభావం ఉ ంటుంది. వీటిని పై పాటు గా అందించడంతో కావలసిన సమయంలో పోషకాలు మొక్కలకు అందే అవకాశం ఉండదు.పంటకు ఎటువంటి ప్రయోజనం ఉండదు పైగా భూమిలో భాస్వరం శాతం పెరగడం ద్వారా జింక్ పోషక లోపం ఏర్పడుతుందని పంట కాలాన్ని బట్టి యూరియాని మూడు లేదా నాలుగు దఫాలుగా వెయ్యాలని దుక్కిలో ఎకరాకు 50 కిలోల డిఏపి, వేసుకోవాలి నాటిన 12-15 రోజుల లోపు 35కిలోల యూరియాను, 15కిలోల పొటాష్ కలిపి వేయాలి. మొక్క పిలకలు వేసే దశలో 35కిలోల యూరియా, అంకురం తొడిగే దశలో 35 కిలోల యూరియా ,15కిలోల పొటాష్ వేసుకో వాలి.యూరియాతో శ్రీ జి, ఫోర్టి గుళికలు కలపడంతో గుళికల యొక్క సామర్థ్యం తగ్గిపోతుంది.యూరియాతో పురుగుల మందు మరియు కలుపు మందులు కలిపి వాడరాదని తెలిపారు.

# రేకొండలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో రైతు మృతి

**- యువకుడికి త్రుటిలో తప్పిన ప్రాణాపాయం...**

**- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై బండి రాజేష్..**



చిగురుమామిడి,జనవరి07 (తెలంగాణ పత్రిక):ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే పోలీసులు గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.రేకొండ గ్రామానికి చెందిన గంగ్రత్ భీమయ్య(55) అనే రైతు తన వ్యవసాయ పనుల నిమిత్తం తీసుకువచ్చిన ట్రాక్టర్ డబ్బాను రేకొండ పరిధిలోని బందారిపల్లెకు చెందిన వెంకటయ్య అనే రైతుకు అప్పగించి తిరిగి ట్రాక్టర్ ఇంజన్ తో వస్తుండగా శివారులోని రాయిని చెరువు మత్తడి వద్ద ప్రమాదవశత్తు అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది.ఈ ఘటనలో భీమయ్య అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతి చెందాడు.ట్రాక్టర్ పై ఉన్న పక్క గ్రామానికి చెందిన వలస వచ్చిన మరో పిల్లాడికి త్రుటిలో ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.ట్రాక్టర్ బోల్తా పడుతుండగా ట్రాక్టర్ పైనుంచి దూకడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే ఉన్న రైతులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.హుటా హుటానా అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి, స్థానికుల నుండి వివరాలు అడిగి తెలుసుకొన్నారు.మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.మృతుడికి భార్య,వివాహము అయిన ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నారు.

# విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేత



పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక) : నెహ్రూ యువ కేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు బహుమతులను అందజేయడం జరిగింది బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి హరిపిరాల గ్రామ బాలికలు మరియు ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ పాఠశాల బాలికలు, బాలికల బ్యాడ్మింటన్ విభాగంలో మొదటి బహుమతి ఈ స్వాతి కంటయపాలెం, ద్వితీయ బహుమతి ఏ ఐశ్వర్య హరిపిరాల 200 మీటర్స్ రన్నింగ్ విభాగంలో మొదటి బహుమతి ఎస్ది అసిఫా జిల్లా పరిషత్ హరిపిరాల మరియు ద్వితీయ బహుమతి జె నిఖిత జిల్లా పరిషత్ తొర్రూర్‌బాలుర వాలీబాల్ విభాగంలో తొర్రూర్ హై స్కూల్ విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకున్నారు ద్వితీయ బహుమతి కంటయపాలెం పాఠశాల విద్యార్థులు, బ్యాడ్మింటన్ విభాగంలో మొదటి బహుమతి వివేక్, ద్వితీయ బహుమతి సాయి ప్రకాష్ మరియు రన్నింగ్ విభాగంలో మొదటి బహుమతి ఏ నీలేష్ జడ్.పి.హెచ్.ఎస్ కంటేపాలెం, ద్వితీయ బహుమతి ఎం సాయి కృష్ణ జడ్పీహెచ్ఎస్ తొర్రూర్ లను ముఖ్యఅతిథిగా తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ పాల్గొని బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పి ఈ టి లు మరియు నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి లునావత్ అఖిల్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు

# దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం**

**గత పది ఏళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిన బిఆర్ఎస్**

**రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే టిఆర్ఎస్ నాయకుల అబద్ధపు ప్రచారం**

**మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి 07 తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది. గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి.ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారు. ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలుపనా ముంచారని నరేందర్ రెడ్డి అన్నారు. రైతుకు చేదోడు వాదోడుగా ఉ ండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచింది. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేస్తోంది.రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలోనిప్పులు పోసుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దు. అని నరేందర్ రెడ్డి అన్నారు రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాల రూప కల్పనకు కృషి చేస్తోంది.జిల్లా కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి తెలిపారు

# ఇ-కుబేర్ లో పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలి

## - కె.కిషన్ రెడ్డి డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్



గంగాధర జనవరి 7 (తెలంగాణ పత్రిక) : ఉపాధ్యాయుల జిపిఎఫ్, ప్రభుత్వ జీవితభీమా (టిఎస్ జి ఎల్ ఐ) ఫైనల్ పేమెంట్, పాక్షిక ఉ పసంహరణ, లోన్లు, సరెండర్ లీవ్, మెడికల్ బిల్లులు, సెలవు వేతనాలు ఇ-కుబేర్ లో సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్నాయని అంతేగాక ఇటీవల డిఎస్సీ ద్వారా నియామితులైన ఉపాధ్యాయుల రెగ్యులర్ వేతనానికి సంబంధించి సప్లిమెంటరీ బిల్స్ కూడా ఇ-కుబేర్లో పెండింగ్లో ఉండడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గర్శకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 2025 సంవత్సర క్యాలెండర్ గర్శకుర్తి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు కె.శశికాంత్ రెడ్డి మరియు డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.కిషన్ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇ-కుబేర్ లో పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులు , పెండింగ్లో ఉన్న డిఏలు విడుదల చేయుటతో పాటు , పిఆర్సీ కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2025 డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.కిషన్ రెడ్డి తో పాటు , గంగాధర మండల ప్రధాన కార్యదర్శి యం.శ్రీనివాస్ , గర్శకుర్తి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.శశికాంత్ రెడ్డి , ఉ పాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగరి రవి



దుబ్బాకప్రతినిధి, జనవరి07(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం సిఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన బాలయ్యకు 20,000/- రూపాయల చెక్కును, దుంపలపల్లి వార్డుకు చెందిన ధర్మారెడ్డి, హైమావతి 50.000/-రూపాయల చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగరి రవి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మాజీ ఆత్మకమిటీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్, 20వ వార్డు ఇంచార్జి బరన్ సాయితేజగౌడ్, భూపతి, రాజేష్, , జోగురాజు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల పక్షాన మంత్రి ఉత్తమ్ నిలిచినందుకు ధన్యవాదాలు

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 07 హుజూర్ నగర్ నియోకవర్గ కేంద్రంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఏఐటియూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ సివిల్ సప్లై హమాలీల పక్షాన సమ్మె చేస్తున్న తరుణంలో వారికి బాసటగా నిలిచిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ లు ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచుతూ ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయగా సమ్మెను విరమించారు. హుజూర్ నగర్ లోని సమ్మె దీక్ష శిబిరం వద్ద స్వీట్లు పంపిణీ చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జరిపిన చర్చలకు అనుగుణంగా సివిల్ సప్లై హమాలీలకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, జక్కుల శ్రీనివాస్,హమాలీ సంఘం నాయకులు భానోత్ సైదులు, పందుగ వెంకన్న, జక్కుల మల్లయ్య, బాలాజీ, శీలం వెంకన్న, తోట లక్ష్మయ్య, చింతకాయల పిచ్చయ్య, చింతకాయల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్ మురళీధర్



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): పట్టణ ఆరోగ్య కేంద్రం తొర్రూరు లో (యూపీ హెచ్ సి) తొర్రూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత ఆధ్వర్యంలో ఆశా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్ మురళీధర్ హాజరై అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు.ముఖ్యంగా ప్రభుత్వ డెలివరీలను పెంచడానికి మరియు ప్రైవేట్ సంస్థలలో సి-సెక్షన్ల రేటును తగ్గించడానికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుగునాకర్ రాజు, డాక్టర్ మీరాజ్, డాక్టర్ ప్రియాంక,డాక్టర్ నందన డాక్టర్ మానస, పిడిఎమ్ఓ ఎస్, ఎంఎల్పిహెచ్, ఎస్, పిహెచ్ఎన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# నర్సింగి మున్సిపాలిటీ పరిధిలో 5కోట్ల 60 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు...



రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 07, తెలంగాణ పత్రిక.. నర్సింగి మున్సిపాలిటీ పరిధిలో 5కోట్ల 60 లక్షలతో మున్సిపాలిటీ సాధారణ నిధులతో పూర్తి గావించిన పనులకు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ ప్రారంభోత్సవాలు చేశారు...మంచిరేవుల లోని ఇందిరమ్మ కాలనీ లో రూ.1 కోటి తో యూ జి డి %డ%వీడీసీసీ రోడ్ , మంచిరేవుల లోని ఇంద్రమ్మ కాలనీ లో రూ.30 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి , మంచిరేవుల లో రూ.30లక్షలతో రోడ్డు బిజెర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం , మంచిరేవుల లో రూ.30లక్షలతో అంబేత్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ,నర్సింగ్ లోని బాలాజీ నగర్ లో రూ . 2 కోట్లతో డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం,

నిసార్ హొటల్ వద్ద వీడీసీసీ రోడ్ నిర్మాణం కొరకు రూ .15 లక్షలు , మంచిరేవుల లోని 10వ వార్డ్ లో స్మశాన వాటిక అభివృద్ధి కొరకు రూ. 1 కోటి , సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి వైస్సార్ విగ్రహం వరకు డివైడర్ నిర్మాణ పనులకు రూ. 40 లక్షలు, గండిపేట్ సర్కిల్ నుండి హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వరకు వీధి దీపాల కొరకు రూ. 15 లక్షల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కమిషనర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు..

# హైదరాబాద్ లో జరిగే బీసీ విద్యార్థుల సమర భేరి సభను విజయవంతం చేద్దాం

## వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట జనవరి 7( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నేడు హైదరాబాద్ లో జరిగే బీసీ విద్యార్థుల సమర భేరి సభ గోడ పత్రికలను బీసీ విధ్యార్ధి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి గోపగాని నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట పట్టణంలోని ఆచార్య డిగ్రీ మరియు పిజీ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజుమెంట్ ఫీజు రియేంబర్స్ మెంట్ బకాయిల విడుదల తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు నర్సంపేట లోని ఆచార్య డిగ్రీ కళాశాల ఆవరణలో బీసీ విద్యార్థుల సమర శంఖారావం వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ సకాలంలో నిధులు విడుదల చేయకుండా ఆటలు ఆడుకుందని అన్నారు. అదే తరహాలో ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సర కాలంగా విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని సూచించారు. ఇప్పటికీ నాలుగు సంవత్సరాలుగా 12 లక్షల మంది ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కోర్సులు చేస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్పులు 12 లక్షల మందికి 4 వేల కోట్ల రూపాయలు చెల్లించక పోవడంతో విద్యార్థులు హరిగోసలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజుల నిధులు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు చేతిలో లేక ఎటు పాలిపోని స్థితిలో ఉన్న విద్యార్థులు ఆందోళనకు గురవుతుండడం చూస్తుంటే చాలా బాధాకరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించిన పాత బకాయిల నిధులు విడుదల చేసి పేద విద్యార్థుల మొత్తం ఫీజులు ప్రభుత్వమే భరించి విద్యా, వైద్యాన్ని జాతీయం చేయడంతో పాటు ప్రైవేటు యూనివర్సిటీలలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేసి విద్యార్థుల పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేద విద్యార్థులతో కలిసి సచివాలయం ముట్టడి కార్యక్రమం తప్పదని హెచ్చరించారు. జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన నేడు హైదరాబాద్ లో జరిగే బీసీ విద్యార్థుల సమర భేరి సభను వరంగల్ జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, నాయకులు పిట్టల సురేందర్ ముదిరాజ్, మండల కార్యదర్శి బేతి భాస్కర్, విధ్యార్థి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి గోపగాని నాగరాజు గౌడ్, కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, బీసీ సంఘం నాయకులు సలేంద్ర సునీల్ యాదవ్, ములుక రాజు, నూకల అశోక్, రమేష్ లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7: మంగళవారం కామారెడ్డి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గంప గోవర్ధన్ ఆదేశానుసారం మండల శాఖ ఆధ్వర్యంలో రైతులకు రైతు భరోసా 15000 ఇస్తామని హామీని మరియు అనేక ఆంక్షలు పెట్టిన ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజం సాగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ యువజన విభాగం కామారెడ్డి పట్టణ అధ్యక్షులు చెలిమెల భానుప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వరంగల్ లో రైతు డిక్లరేషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగలో తొక్కుతూ ఆ డిక్లరేషన్ వ్యతిరేకంగా రైతులకు 12,000 మాత్రమే రైతు భరోసా ఇస్తామని అది కూడా సాగు చేసే భూములకు ఇస్తామని రైతు భరోసా కు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా ఆంక్షలు పెట్టడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు ఇప్పటికే యాసంగి వాసన కాలం పంటలకు రైతు భరోసా ను ఇవ్వకుండా రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. అధికారం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తూ అభివృద్ధి ఉందని అన్నారు వరంగల్లో రైతు డిక్లరేషన్ తూచా తప్పకుండా అమలు చేసి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వం అయిన బాగుపడ్డట్టు చరిత్ర లేదని అన్నారు ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలన్నిటిని తూచా తప్పకుండా అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు రైతులకు అన్యాయం చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకు రావాల్సిన హక్కుల కోసం బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తున్న అని హెచ్చరించారు అదేవిధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ నేటికీ పట్టాలు పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటు ఇప్పటికైనా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి మండల అధ్యక్షులు ఇప్పిరి ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్ లు ఆఫీస్ నజీర్, బిఆర్ఎస్ నాయకులు గోపి గౌడ్, మాసుల లక్ష్మీనారాయణ, గరిగంటి లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ యాదవ్, బలవంతరావు, వెంకట్రావు, వెంకటి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే ఇందూర్ మార్కెట్‌యార్డ్ ను అగ్రగామి గా నిలబెడతాం

## మార్కెట్ కు వచ్చే మహిళా రైతులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తాం -అధిక లాభాల కోసం ఎండిన పసుపు నే మార్కెట్ కు తరలించండి : బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..





నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 07 : దేశంలోనే నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కు ఎంతో ప్రత్యేకత ఉందని తమ ప్రభుత్వం లో నిజామాబాద్ మార్కెట్ యార్డును దేశంలోని ఉత్తమమైన మార్కెట్ యార్డ్ గా నెలకొల్పే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని బోధన్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ రెడ్డి తో పాటు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి,నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముప్ప గంగారెడ్డి తో సహా పలువురు కాంగ్రెస్ నేతలు, వ్యవసాయ మార్కెట్ అధికారులు మార్కెట్కు వచ్చే రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు.

అతిగా ఆశపడి పూర్తిగా ఎండని పసుపును మార్కెట్ యార్డ్ కు తరలించవద్దని రైతులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సూచించారు. దానివల్ల రైతులే నష్టపోతారని ఆయన అన్నారు. దేశంలోనే ప్రముఖమైన మార్కెట్ యార్డుగా పేరొందిన నిజామాబాద్ మార్కెట్ యార్డ్ కు ఈ నామ్ పేరు వచ్చిందని ఇక్కడ రైతులు వారు పండించిన ధాన్యాన్ని విక్రయిస్తే అధిక లాభాలతో పాటు వ్యవసాయం పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు.గతంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం రైతులకు లబ్ధి చేకూరే విధంగా ఈ నామ్ వ్యవస్థను ప్రవేశపెడితే గత రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మార్కెట్ యార్డుకు వారు తెచ్చిన ధాన్యానికి ఎలాంటి గిట్టుబాటు లేకుండా నష్టం

చేకూర్చారని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా తమ ప్రభుత్వంలో త్వరలోనే గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం చేసి, కూరగాయలు పండించే మహిళా రైతుల కోసం అన్ని వస్తువులతో కూడిన ప్రత్యేక షెడ్యూల్ నిర్మించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, ఐ సి డి సి ఎం ఎస్ చైర్మన్ తారచంద్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

### రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట ప్రభుత్వ ధ్యేయం

### గత పది ఏళ్లలో తెలంగాణ రాష్టాన్ని ఆర్థికంగా దివాలా తీయించిన బిఆర్ఎస్

### రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే టిఆర్ఎస్ నాయకుల అబద్ధపు ప్రచారం

### మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి 07 తెలంగాణ పత్రిక తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ.12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిం చారు. రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది. గత పది ఏళ్ళ తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారు. ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని నరేందర్ రెడ్డి అన్నారు. రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచింది. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేస్తోంది.రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలోనిప్పులు పోసుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దు. అని నరేందర్ రెడ్డి అన్నారు రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాల రూప కల్పనకు కృషి చేస్తోంది.జిల్లా కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి తెలిపారు

# కుంగ్ - పూ కరాటే బెస్ట్ ట్రైనర్ అవార్డుగ్రహీత,విజయ్



పెబ్బేరు, జసనవరి 07(తెలంగాణ పత్రిక ) .

పెబ్బేరు కు చెందిన కుంగ్ – పూ కరాటే మాస్టర్ నలవాల విజయ్ బెస్ట్ ట్రైనర్ అవార్డు అందుకోవడం జరిగిందని తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి టెన్త్ బెటాలియన్ లో TGSP SCTPCs 2024 బ్యాచ్ కి 9 నెలల కరాటే ట్రైనింగ్ ఇచ్చినందుకు అవార్డు మెమొంటో తో పాటు సర్టిఫికెట్ ను బెటాలియన్ కమాండెంట్ ఎన్ వి సాంబయ్య చేతుల మీదుగా అందుకోవడం జరిగిందన్నారు.ట్రైనింగ్ లో ఉన్న ట్రైనీ పోలీసులకు గెస్ట్ ఫ్యాకల్టీ గా 9 నెలలు యుద్ధకళ నేర్పడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, అభినందించారని తెలిపారు.

# విస్డం హైస్కూల్ 2025క్యాలెండర్ ను ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని పిలుపు...

## క్రమశిక్షణతో చదివితేనే ఉన్నత శిఖరాలకు..

చిగురుమామిడి,జనవరి 07(తెలంగాణ పత్రిక): విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 2025నూతన సంవత్సర క్యాలెండర్ ను పాఠశాల యజమాన్యంతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని చెప్పారు.విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూనే క్యాలెండర్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థిని,విద్యార్థులందరు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ,రోజువారీ కార్యక్రమాలను విధిగా నిర్వర్తించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలి శ్రీనివాస్,హుస్నాబాద్ నియోజక వర్గ స్పోర్ట్స్ ఇంచార్జ్ వెన్న రాజు,స్పోర్ట్స్ కోచ్ క్రిష్ణ,ఓపెన్ జిమ్ సప్లయర్ కొడముంజ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది: ఎస్సై దూలం పవన్ కుమార్




పాలకుర్తి జనవరి 07 (తెలంగాణ పత్రిక):వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగ పడుతుందని పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ అన్నారు. పాలకుర్తి పట్టణ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఆయన వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి అంటూ ప్రతి ఒక్క వాహనదారునికి గులాబీ పువ్వులు ఇచ్చి హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి రాజ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైనా మాంజ అమ్మితే కఠిన చర్యలు తప్పవు..

### - హుజురాబాద్ పట్టణ సీఐ తిరుమల గౌడ్



హుజురాబాద్ జనవరి 07 (తెలంగాణ పత్రిక)గాలిపటాల విక్రయదారులు చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం పలు కిరాణాల్లో తనిఖీ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగ సమీపిస్తుండడంతో చాలామంది గాలిపటాలను ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుండడంతో ముందస్తుగా తనిఖీలు నిర్వహి స్తున్నామన్నారు. చైనా మాంజలు ఉపయోగించడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతాయన్నారు. కొన్ని సందర్భాల్లో మాంజాతో ప్రజలతో పాటు పక్షుల ప్రాణానికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా గాలిపటాలు ఎగరవేసే సమయంలో పక్షులు గాలిపటం సమీపంలోకి వచ్చినప్పుడు మాంజాలు వాటికి తాకి మరణించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన మాంజాను హుజురాబాద్ లో అమ్మకం చేస్తే వారిపై కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యునస్ అహ్మద్ అలీ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాఘవపురం గ్రామ పంచాయతీ నూతన బంగ్లాకు భూమి పరిశీలన

### నూతన పంచాయతీ బంగ్లాకు నాలుగు గుంటల భూమి పరిశీలన చేయాలని గ్రామసభ తీర్మానం



తెలంగాణ పత్రిక: జనవరి 7: ఆళ్లపల్లి మండలం: మండల పరిధిలోని రాఘవపురం గ్రామపంచాయతీలో పంచాయతీ బంగ్లాకు భూమి పరిశీలన చేయాలని గ్రామ సభ తీర్మానం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధారావత్ శ్రీను మాట్లాడుతూ రాఘవపురం గ్రామపంచాయతీలో ఇవ్వాల గ్రామసభ ప్రజల సమక్షంలో నిర్వహించి నూతనంగా ఏర్పాటు చేసే గ్రామపంచాయతీ బంగ్లాకు నాలుగు గుంటల భూమిని ఏర్పాటు చేసి పనులు వెంటనే ప్రారంభించాలని గ్రామసభ తీర్మానించిందని తెలిపారు పంచాయతీ సెక్రెటరీ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు గ్రామ సభకు అన్ని పార్టీల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చినందుకు సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమానికి. డిసిసిబి చైర్మన్ గోగ్గల రామయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాయం రామ నరసయ్య, అసిస్టెంట్ లైన్మెన్ జి శివకుమార్,పంచాయతీ సెక్రెటరీ ఫణీంద్ర,గ్రామ పెద్దలు ప్రజలు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆర్ & బి రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట జనవరి 7( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట మండలం నాగూర్లపల్లె గ్రామం నుండి పర్శనాయక్ తండ నారాయణ తండా వరకు ఆర్ %డ%బీ నిధులతో ( ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధులు 2 కోట్ల 50 లక్షల) రోడ్డు శంకుస్థాపన శిలపలకాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ ఎఫ్ ఎల్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను

# నోడల్ అధికారులుగా నియమించాలి

### -పి ఎస్ హెచ్ ఎం ఎ జిల్లా అధ్యక్షులు ఇందూరి రమేష్ కుమార్ గౌడ్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7:ఎల్ ఎఫ్ ఎల్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పిస్తూ మండల నోడల్ అధికారులుగా నియమించాలనిపి ఎస్ హెచ్ ఎం ఎ జిల్లా అధ్యక్షులు ఇందూరి రమేష్ కుమార్ గౌడ్ కోరారు. జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యా వనరుల కేంద్రంలో డిఇఓ రాజును కలిసి వినతి పత్రం అందజేశారుఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల యొక్క జీతభత్యాల పే సెంటర్ ను ఏర్పాటు చేసి డిడిఓ అధికారాలు అప్పగించాలన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం నిర్వహణ బాధ్యతలను సీనియర్ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు అప్పగించి పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించాలన్నారు. ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని నియమిస్తూ పిఎస్ హెచ్ఎంలు కేవలం బోధనేతర విధులు నిర్వహించే విధంగా చూడాలన్నారు. మరియు నిర్దిష్ట జాబ్ కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి రాజేష్, లక్ష్మి, శ్రీహరి, నాంపల్లి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పాలనలో పూర్తిగా విఫలం

### - బీజేపీ నేతలు దారం గురువారెడ్డి, వెంకటరమణ



గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతినిధి, జనవరి 07, (తెలంగాణ పత్రిక):రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ సర్కార్ మోసపూరిత హామీలతో గద్దెనెక్కి హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీజేపీ సీనియర్ నాయకుడు దారం గురువారెడ్డి, వెంకటరమణలు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలనలో పూర్తిగా విఫలమైందని, రైతులకు రైతుబంధు 15000 ఇస్తామని, మోసం చేస్తుందని, కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ధరణిలో సమూల మార్పులు చేసి అసైన్ ల్యాండ్, లావని భూమి పట్టా చేసి రైతులకు ఇస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీని తుంగలో తొక్కిందని అన్నారు. మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో ప్రభుత్వం గతంలో తీసుకున్న రైతుల భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్ ఐఐసికి దారాదత్తంచేసి బడా కంపెనీలకు వంత పాడిందని, మత్తడి మైసమ్మ దేవాలయం ఉదంతం ఇటీవల మనం చూసామని, మత్తడి మైసమ్మ దేవాలయానికి చెందిన భూమి అన్యాక్రాంతమైందని, ఇలా రాష్ట్ర మొత్తం చాలా చోట్ల దేవాలయాల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, వెంటనే రైతులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, దేవాలయాల భూములు పరిరక్షించాలని, లేనిచో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. బీజేపీ నాయకులు వెంకట్ రెడ్డి, మహేందర్, బారు అరవింద్, సందీప్, రాజు, మల్లేశం తదితరులు

## ప్రమాదాల నివారణ కోసమే రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు

### - వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్



హుజరాబాద్ జనవరి 07 (తెలంగాణ పత్రిక)ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని హుజురాబాద్ లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి రంబుల్ ట్రిప్స్ ఏర్పాటు చేస్తున్నామని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ లోని సైదాపూర్ మూల మలుపు వద్ద రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు లో భాగంగా ఆయన మాట్లాడారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని ఆయన అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఎంతో జాగ్రత్తగా నడపాలని, ముఖ్యంగా మత్తు పదార్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదల సంఖ్య చాలావరకు తగ్గించవచ్చని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీటు బెల్టు వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే వెహికిల్స్ సీజ్ చేయడంతోపాటు వారి లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సీఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, ఎస్సై యునెస్ అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## గజ్యానాయక్ తండా చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7:కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి 15000 ఇస్తానని చెప్పి మాయమాటలు చెప్పి అధికారంలో వచ్చి ఇప్పుడు రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి 12000 అంటూ రైతులకు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఎండగడుతూ మంగళవారం బిఆరెఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు కామారెడ్డి మాజీ శాసన సభ్యులు గంపగోవర్ధన్ ఆదేశాల మేరకు బిఆరెఎస్ పార్టీ మాచారెడ్డి మండల అధ్యక్షుడు పగడాల బాలచంద్రం, ఆధ్వర్యంలో గజ్యానాయక్ తండా చౌరస్తా లో ఇచ్చిన ప్రతి మాట తప్పుతూ ప్రతి హామీని విస్మరిస్తూ కాంగ్రెస్ అంటేనే మోసం, దగా నయవంచన అని మళ్ళీ మళ్ళీ నిరుపించుకుంటుంది, రాష్ట్రం అప్పులపాలు అయిందని అబద్దాలు చెప్పి తప్పించునే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎండగడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చెయ్యడం జరిగింది కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ రాజగౌడ్, మాజీ మండల అధ్యక్షుడు భూక్యా హోంజి నాయక్, మాజీ మండల కోప్షన్ అబ్దుల్ ఖాన్, మాజీ ఉప సర్పంచ్ తోకల కిషన్, గజ్యానాయక్ తండా గ్రామ జనరల్ సెక్రటరీ భూక్యా భాస్కర్, ఎజాజ్, గజ్యా నాయక్ తండా మాజీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డ్, మాజీ ఎంపీటీసీ బుస శ్రీనివాస్, గోవింద్ రెడ్డి,లింగారెడ్డి, శ్రీశైలం, ఘన్పూర్ మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, దయాకర్ రావు, అక్కపూర్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్, దేవరాజు, మాచారెడ్డి మాజీ సర్పంచ్ నారాయణ చల్ల కృష్ణ మధు తదితరులు పాల్గొన్నారు.

## ధర్నా చేసే ముందు బిఆర్ఎస్ ఆత్మ పరిశీలన చేసుకుంటే బాగుండేది

### - దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరు వెంకటస్వామి గౌడ్.- జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్



దుబ్బాక ప్రతినిధి, జనవరి07(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామిగౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ధర్నా చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకుంటే బాగుండేదని తెలిపారు. రైతులకు ముఖ్యమంత్రి రైతు భరోసాతో ఎకరానికి 12,000 ఇవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు.భూమిలేని ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఇవ్వడం హర్షించేదగ్గ విషయమన్నారు.బిఆర్ఎస్ పార్టీ చేసిన ఆర్థిక విధ్వంసంతోనే నేడు రైతులకు 15000 కాకుండా 12000 రూపాయలు ఇస్తున్నామని రాబోయే రోజుల్లో సంపదను సృష్టించి పేదలకు పంచడానికి ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు.దుబ్బాక నియోజకవర్గంలోని రైతుల భాగస్వామ్యంతో మల్లన్న సాగర్ ను నిర్మిస్తే ఇక్కడి ప్రాంత రైతులకు నీళ్లు ఇవ్వడానికి గత ప్రభుత్వం కాలువలు తీయలేని అసమర్థులని, పక్కనున్న సిద్దిపేట, సిరిసిల్ల నియో జకవర్గాలకు ప్రధాన కాలువలద్వారా నీళ్లు తీసుకెళ్ళి అక్కడ పిల్ల కాలువ లను పూర్తిచేసి నీరు అందించిన చరిత్ర మరిచిపోయిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక పిల్ల కాలువలు గుర్తుకు రావడం హాస్యాస్పదమన్నారు.రైతులు ఎవరు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాలు యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాగరి నవీన్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పుద్దుజి ప్రభాకర్ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, కడవెరుగు నాగరాజు, ఉప్పరి యాదగిరి, మధుగని వెంకట్ యాదవ్, బోయిని పరశురాములు, ధ్యావర మైపాల్ యాదవ్, గౌరిమిండ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు రౌడీల పాలన



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా) ప్రతినిధి జనవరి 07తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లా వ్యవహరిస్తూ రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు కేరాఫ్ అడ్రస్గా నిలిచిన కాంగ్రెస్ పార్టీ తన తీరును వెంటనే మార్చుకోవాల్సిన అవసరం ఉందని,ఈ రకమైన హింసతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ తమ నిరాధారమైన ఆరోపణలకు భౌతిక దాడులను జోడించడం అత్యంత దిగజారిన రాజకీయ పద్ధతి అన్నారు.తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై కుట్రపూరిత దాడిని ప్రోత్సహించినందుకు ముఖ్యమంత్రి భారతీయ జనతా పార్టీకి భహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.

## శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరిదేవి ఉత్సవాల లో,మూన్ వాక్ ఎట్ ది రేట్ ప్రోగామ్

### -గోడపత్రిక, సిడి ఆవిష్కరణ, ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి




పెబ్బేరు జనవరి 07 (తెలంగాణ పత్రిక )పెబ్బేరు పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి జాతర సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా మున్ వాక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి డాన్స్ కాంపిటీషన్ పురస్కరించుకొని మున్ వాక్ ఆర్గనైజర్ నవీన్ కుమార్ ఈ సందర్భంగా ఒక పోస్టర్ ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా గోడ పత్రిక,సీడీ ఆవిష్కరణ కార్యమాన్ని మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మా వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం పెబ్బేరు మున్సిపాలిటీ పట్టణంలో జనవరి 30 తేదీన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఇతర వివరాల కొరకు ఈ కార్యక్రమానికి సంబంధించి నవీన్ మాస్టర్ 915438 3484 ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమాలలో సాయి చరణ్,అక్కి శ్రీనివాస్ గౌడ్,విజయ్ వర్ధన్ రెడ్డి,గంధం రంజిత్,యుగంధర్ రెడ్డి,శివకుమార్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంచార చేపల వంటకాల వాహనం ప్రారంభించినఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట జనవరి 7( తెలంగాణ పత్రిక ప్రతినిధి)సంచార చేపల వంటకాల అమ్మకాల వాహనాన్ని ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఇందిరా మహిళా శక్తి ప్రధాన మంత్రి ఈ మత్స్య సంపద యోజన పథకం ( పి ఎం ఎం ఎస్ వై)లో భాగంగా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన (స్వాతి లబ్ధిదారు) సంచార చేపల వంటకాల అమ్మకాల వాహనంను ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ,డి ఎఫ్ ఓ ,డి ఆర్ ఓ, ఏఎం ఎస్ చైర్మన్ , ఎం ఎస్, ఎస్ , వివో ఓబి ఎస్, వివో ఏ , ఎం ఎస్ ఎ సీసీ'ఎస్, ఏపీఎం ఎఫ్ ఏ ఆర్ ఎం, ఏపిఎం నర్సంపేట,మండల సమాఖ్య ఈసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన సదస్సు

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జనవరి 7సారంగాపూర్ మండలంలోని రైతు వేదికలో మొక్క జొన్న పంట పై వీడియో కాన్ఫరెన్స్ ద్వార రైతులకు అవగాహన సదస్సుకి హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి.ఈ సందర్భంగా మండలం పరిధిలోని ఎరువుల దుకాణాలు తనికీ చేసారు.ఈ కార్యక్రమంలో డీ.ఏ.వో రామ్ చందర్,ఏ.వో ప్రదీప్ రెడ్డి, ఏ.ఈ.వో లు ఆంజనేయులు , వెంకటేష్ పాల్గొన్నారు.



## ఫ్రీ లాంచ్ ఆఫర్ పేరుతో సుమారు
# 70 కోట్ల దోపిడీ కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 7 ( తెలంగాణ పత్రిక ): మంగళవారం ఉదయం ఉప్పల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర ధర్నాకు దిగిన కృతిక ఇన్ఫ్రా బాధితులు, సర్వేనెంబర్ 215లో 14 వేల గజాల ల్యాండ్ లో 8000 గజాల ల్యాండ్ ను కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్స్ ధూబావత్ శ్రీకాంత్ శశికాంత్ ధూమావత్ భూక్య ఖరీదు చేసి ఫ్రీ లాంచింగ్ పేరుతో 2020 –2024 వరకు అపార్ట్మెంట్లో ఫ్లాట్స్ కట్టిస్తామని 170 మంది బాధితుల దగ్గర 40 నుండి 60 లక్షల వరకు వసూలు చేసిన క్రీతిక ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ నాలుగు సంవత్సరాల నుండి ఫ్లాట్స్ కట్టకుండా కాలయాపన చేస్తున్న కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ మా డబ్బులు మా కన్నా ఇవ్వండి, లేదా ఫ్లాట్స్ అన్న కట్టేయండి అని బాధితుల ఆందోళన.డబుల్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఉప్పల్ సబ్ రిజిస్టర్



ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్న 170 మంది బాధితులు ఫ్రీ లాంచింగ్ పేరుతో క్రీతిక ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ సుమారు 70 కోట్ల వరకు మోసం చేసిందంటూ బాధితుల ఆందోళన...

# రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు ఈతాప రాములు కురుమ.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం, జనవరి 07 తెలంగాణ పత్రిక. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈతాప రాములు కురుమ, వలిగొండ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది. గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారు. ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని,ఈతాప రాములు అన్నారు. రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచింది. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా



ఇవ్వలేదని. జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేస్తోంది. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలోనిప్పులు పోసుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని,ఈతాప రాములు కురుమ అన్నారు. రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాల రూప కల్పనకు కృషి చేస్తుందని . జిల్లా నాయకులు ఈతప రాములు కురుమ తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లోఇద్దరికీ జైలు శిక్ష- రూ.19 వేలు జరిమానా

### - సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 07 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందికి రూ.19 వేల రూపాయల జరిమానా, ఇద్దరికీ జైలు శిక్ష విధించినట్లు సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మంగళవారం తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేయగా 9 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు వచ్చింది. కాగా మంగళవారం సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 మందికి 19,000/–వేల రూపాయల జరిమాన విధించారు. కాగా మమ్మద్ యూసుఫ్ ఉర్ రహిమాన్ జకుర్ ఉర్ రెహ్మాన్ కు మూడు రోజుల జైలు శిక్ష.. తుమ్మ అఖిల్ కు ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పెంచిన ఓపి మత్తు డాక్టర్ల ఫీజులను వెంటనే విరమించుకోవాలి
## - సిపిఐ (ఎం-ఎల్) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోడెం మల్లేశం

నర్సంపేట జనవరి 7( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం లోని సిపిఐ (ఎం–ఎల్) పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ (ఎం–ఎల్) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోడెం మల్లేశం,నర్సంపేట పట్టణంలోని ఐఎంఏ డాక్టర్లు గత రెండు రోజుల క్రితం సమావేశమై ఓ పి సేవలకు 300 రూపాయల నుండి 400కు రూపాయలకు మత్తు డాక్టర్ల ఫీజు 2000 రూపాయల నుండి 2500 రూపాయలకు పెంచాలని నిర్ణయం చేయడం జరిగినది. ఇది నర్సంపేట ప్రాంత ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఉన్నది. ప్పటికే నర్సంపేట పట్టణంలోని డాక్టర్లు హాస్పిటల్ యాజమాన్యాలు ఆర్ఎంపీ డాక్టర్లతో రహస్య ఒప్పందాలు చేసుకొని వైద్యం కోసం వచ్చిన పేషంట్ల నుండి ఓ పి ఫీజు కింద 300 రూపాయలు టెస్టుల పేరుతో ఒక పేషెంట్ నుండి 1500 నుండి 2000 రూపాయలు ఒకవేల పేషంటును గనుక హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకుంటే ఒక రోజుకు బెడ్ చార్జ్ కింద 3000 నుండి 5000 రూపాయలు డాక్టర్ ఫీజు నర్స్ ఫీజు మెయింటెనెన్స్ ఫీజు ఇలా అనేక రకాలుగా చార్జీలు వేసి రోగి నుండి ఒక రోజుకు వేళల్లో గుంజు వేయడం జరుగుతున్నది. దానికి తోడు తమకు నచ్చిన మెడికల్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని, తమ ఇష్టానుసారమైన ఎమ్మార్పీ రేట్లను మందులపై ముద్రించుకొని, సుమారుగా ఒక పేషెంట్ నుండి మందులపైన మూడు వేల నుండి 5వేల ఐదువేల రూపాయల వరకు లాగటం జరుగుతున్నది. అలాగే చిన్న ఆపరేషన్ నుండి మొదలుకొని డెలివరీ గర్భసంచి ఆపరేషన్లకు 30 నుండి 50, 60 వేల వరకు రూపాయలు పేషెంట్ నుంచి లాగేసుకోవడం జరుగుచున్నది. నర్సంపేట పట్టణంలోని హాస్పిటల్స్లలోఎలాంటి కనీస సౌకర్యములు లేకుండానే కార్పోరేట్ స్థాయిలో ఫీజులను లాగి వేస్తూ ఉన్నప్పటికీ దీనిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం జరుగుచున్నది. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వం నుండి



తీసుకున్న పర్మిషన్ కు విరుద్ధంగా తమ నర్సింగ్ హోమ్ లను నడుపుతూ రోగుల నుండి లక్షల రూపాయల్ని సొమ్ము చేసుకోవడం జరుగుచున్నది. మరోవైపున ఇప్పటికే నర్సంపేట పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లలో హాస్పిటల్లో తీసుకుంటున్న ఫీజులు ఆకాశాన్ని అంటి ఉన్నప్పటికీ, మరోవైపున మళ్లీ ఓపి తదితర చార్జీలను పెంచి పేషంట్ల నుండి ఇష్టానుసారంగా దోపిడి చేయుటకు నర్సంపేట ఐఎంఏ డాక్టర్లు సిద్ధపడుతున్నారు. కావున నర్సంపేట ఐఎంఏ డాక్టర్లు ఇప్పటికైనను పునరాలోచన చేసి ఓపి మత్తు డాక్టర్ల మరియు తదితర సేవల కోసం పెంచే ఫీజులను విరమించుకోవాలని కోరుతున్నాము. అలాగే సంబంధిత అధికారులు నర్సంపేటలోని నర్సింగ్ హోమ్ లలో తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న హాస్పిటల్స్ పైన, డాక్టర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ సమావేశం లో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి, జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్, కామ్రేడ్ రామచందర్, కామ్రేడ్ గౌరయ్య పాల్గొన్నారు. విప్లవాభివందనాలతో..కామ్రేడ్ మోడెం మల్లేశం

# అనినాష్ కుటుంబానికి న్యాయం చేయాలి

### విద్యార్థి మృతికి కారణం హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యమే: ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్

నర్సంపేట జనవరి 7( తెలంగాణ పత్రిక ప్రతినిధి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని జయముకి కళాశాల ముందున్న ప్రైవేట్ హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వల్ల విద్యుత్ ఘాతానికి గురై జయముఖి కళాశాలకు చెందిన ఫార్మ్ డి చదువుతున్న నిర్మల్ జిల్లాకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థి కొండేల్వాడి అవినాష్ రెడ్డి మృతి చెందడంతో విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ఆస్తులు నిర్వాహకులకు పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట మార్చురీ ముందు నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లడుతూ.. యజమాన్యం నిర్లక్ష్యం వల్ల మరణించిన అవినాష్ రెడ్డి కుటుంబానికి సత్వరమే న్యాయం చేయాలని, ప్రైవేట్ హాస్టల్ యాజమాన్యంపై చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని, ఎలాంటి అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్న వార్డెన్ వివేక్ ను అరెస్టు చేసి హాస్టల్ ను సీజ్ చేయాలని డిమాండ్



చేస్తూ నాచారంలో ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకం రాకేష్,కార్యకర్తలు :శశి,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన
# నమ్మి నాన పోస్తే పుచ్చి బుర్రలైనట్టుంది

### గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 07, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పరిపాలన నమ్మి నానపోస్తే పుచ్చి బుర్రలైనట్లుందని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ పై అక్రమంగా బనాయించిన ఏసీబీ, ఈడీ కేసులలో పసలేదని ఆ కేసులలో అసలు విషయమే లేదని ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఫార్ములా ఈ రేస్ తో హైదరాబాద్ నగరాన్ని విశ్వవ్యాప్తంగా వినిపించేలా చేసిన కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడం, అరెస్టులతో బెదిరించడం దురదృష్టకరమని, ఇది హైదరాబాద్ ఇమేజ్ ను డామేజ్ చేసే విధంగా రేవంత్ రెడ్డి విధానాలు ఉన్నాయని ఆయన తెలిపారు. బ్లాక్మెయిల్ రాజకీయాలతోనో, అక్రమ అరెస్టులతోనో తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ రెడ్డి ఆడుతున్న డ్రామాగా ఈ చర్యలని ఆయన పేర్కొన్నారు. అక్రమ అరెస్టులతో అక్రమ కేసులతో మానసిక ధైర్యాన్ని దెబ్బ తీస్తానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడేమో కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇలాంటి ఎన్నో అక్రమ అరెస్టులను అక్రమ కేసులను బ్లాక్మెయిల్ రాజకీయాలను ఉద్యమం నడుస్తున్నప్పుడు ఎన్నో చూసినామని రేవంత్ రెడ్డి తాటాకు చప్పులకు ఎవరు భయపడరనీ ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచుతూనే ప్రజల పక్షన బిఆర్ఎస్ ఎప్పటికి పోరాడుతూనే ఉంటుందని ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఏసీబీ విచారణకు తన న్యాయవాదితో వెళ్లిన బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని పోలీసులు అడ్డుకోవడం రాజ్యాంగాన్ని హక్కులను కాలరాయడమేనని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాజ్యాంగం నడుస్తుందని ఎద్దేవా చేశారు. పరిపాలన చేతకాక ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై రేవంత్ రెడ్డిని అడుగడుగున నిలదీస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులపై రేవంత్ రెడ్డి పైచాచికంగా వ్యవహరిస్తున్నారని, ఆరు గ్యారంటీలు అమలు చేయడం చేతకాక ప్రతిపక్ష నాయకులపై పోలీసులను అడ్డుపెట్టుకొని తప్పుడు కేసులు బనాయిస్తూ రాక్షసంగా వ్యవహరిస్తున్నారని ప్రతాప్ రెడ్డి తెలిపారు. రైతుల ఆగ్రహాన్ని మరల్చేందుకే కేటీఆర్ పై తప్పుడు కేసులను బనాయించారని ప్రతాప్



రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాక్షస ప్రభుత్వం రాజ్యమేలుతుందని, పౌర హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతుందని, చట్టబద్ధ సంస్థలను ఇష్టాను రాజ్యంగా దుర్వినియోగం చేస్తుందని దుయ్యబట్టారు. విచారణ సంస్థలు సైతం రేవంత్ రెడ్డి ఆడే రాజకీయ క్రీడలలో పావులుగా మారడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ప్రతి ఎకరానికి పోయిన యాసంగితో పాటు ఈ సీజన్ కు కూడా 15000 రూపాయలు రైతులకు, 12 వేల రూపాయలు కౌలు రైతులకు ఇవ్వాలని ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు 2500 తక్షణమే ఇవ్వాలని, చదువుకున్న ప్రతి నిరుద్యోగ యువతీ యువకునికి 4000 రూపాయలు ఇవ్వాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వికలాంగులకు 6000, పెన్షన్ వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత, గీత కార్మికులకు 4000 పెన్షన్ ప్రభుత్వం ఏర్పడిన నుండి పూర్తిస్థాయిలో వారి ఖాతాలో జమ చేయాలని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పిఆర్సి, డిఎ, రిటైర్ అయిన ఉద్యోగులకు ప్రయోజనాలు, అంగన్వాడి, ఆశా వర్కర్, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల జీతాలు పెంపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, జగదేవ్పూర్ పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, జయం అర్జున్ గౌడ్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, నూనె కుమార్ యాదవ్, రాష్ట్ర నాయకులు కాజా విరాసత్ అలీ, కౌన్సిలర్లు మరికంటి కనకయ్య బొగ్గుల చందు, మామిడి శ్రీధర్ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కో ఆప్షన్ ఉమర్, సీనియర్ నాయకులు నర్సింగరావు, ఆకుల దేవేందర్, కటిక శీను, భూపాల్ రెడ్డి, పొన్నాల కుమార్, మద్ది నరేందర్, కనకరాజు, ఆంజనేయులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## వైరా లో టియుడబ్ల్యూజే (ఐజేయు)
# జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ

లితెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (జనవరి 7): వైరాలో ఫిబ్రవరి నెలలో టియుడబ్ల్యూజేఐజేయు ఖమ్మం జిల్లా మహాసభలు నిర్వహించేందుకు ఆ సంఘం జిల్లా కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా మంగళవారం వైరాలో జరిగిన సన్నాహక సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి ఏపూరి రాజారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూజర్నలిస్టుల ప్రధాన సమస్యలను పరిష్కారం చేసేందుకు పరిస్థితులు సానుకూలంగా ఉన్నాయని టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు హెల్త్ కార్డు ,ఇండ్ల స్థలాలు ,అక్రిడిటేషన్ కార్డులు వంటి సమస్యలు పరిష్కారం కోసం తమ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ తో కలిసి ముఖ్యమంత్రితో, ఇతర మంత్రులతోను మాట్లాడామని అన్నారు. హెల్త్ కార్డుల విషయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను కలిసి మాట్లాడినట్లు తెలిపారు ఉద్యోగులకు ఇచ్చిన విధంగానే కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు . ఇక అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి మీడియా అకాడమీ చైర్మన్ నేతృత్వంలో కొత్త ప్రతిపాదనలు సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు . గత ప్రభుత్వంతో పోల్చితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల గురించి చెబితే వింటుందని , సమస్యల పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తామని హామీ ఇస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో సహా కొంతమంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేశారని ,వారందరికీ ఐజ యు రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల కొన్ని హౌస్ బిల్డింగ్ సొసైటీల కు కేటాయించిన స్థలాలు కూడా పంపిణీ కాకుండా ఆగాయి అన్న విషయాన్ని ఆయన తెలియజేశారు. అయితే ఇతర జిల్లాల్లో ఏ విధంగా ఇళ్లస్థలాలు కేటాయిస్తున్నారో ఖమ్మం జిల్లాలో కూడా అదే విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఐజెయు మహాసభలు వైరాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు



వైరా జర్నలిస్టులు ముందుకు రావడం పట్ల ఆయన వారికి ధన్యవాదాలు ,శుభాకాంక్షలు తెలియజేశారు. మహాసభల నిర్వహణకు ఏ విధంగా కార్యాచరణ తయారు చేసుకోవాలి, ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలను ఆయన వైరా జర్నలిస్టులకు వివరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైరాలో జిల్లా మహాసభల నిర్వహణకు జిల్లా కమిటీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఒక ప్రణాళిక ప్రకారం సభ నిర్వహణకు కార్యచరణ రూపొందించుకొని సభ విజయవంతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు మాట్లాడుతూ జిల్లా మహాసభల నిర్వహణకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు ఉద్యమ నాయకులు ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిరామ్ నారాయణ నిర్దేశకత్వంలో ఖమ్మంలో రాష్ట్ర మహాసభలు విజయవంతంగా జరిగాయని జిల్లా మహాసభలు కూడా ఆయననిర్దేశకత్వంలో విజయవంతం అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాసరావు, ఎం . బాబురావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు ఎక్కిరాల శ్రీనివాసరావు ప్రసంగించగా, ఖమ్మం నగరకార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాల్, జనార్ధనా చారి, కళ్యాణ్,జర్నలిస్టులు సూతకాని శ్రీకాంత్, గద్వాల రవీందర్ ఎస్ కే అతావుల్లా, హరిబాబు, లక్ష్మణాచారి, సామినేని శ్రీనివాసరావు, మురళి, ప్రశాంత్, ఎం శ్రీనివాసరావు, మహేష్ పాల్గొన్నారు.సమావేశ అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు తీసుకొని తొలిసారిగా వైరా వచ్చిన రామ్ నారాయణను వైరా డివిజన్ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు అదేవిధంగా జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు ను సత్కరించారు.

# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### బి: జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జ్యోతి

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 7:ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జ్యోతి అన్నారు మంగళవారం నాడు పుల్కల్ ఉమ్మడి మండలంలో నీ పలు గ్రామాలైన గొంగులూరు. చోటాకూర్. పెద్ద రెడ్డి పేట గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క రైతు తమ మూగజీవాలైన బర్రెల షెడ్లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం రాయితీ ద్వారా డబ్బులను అందిస్తుందని అట్టి డబ్బులతో బర్రెలకు షెడ్లు నిర్మాణం చేసుకోవాలని ఆమె అన్నారు అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమ గ్రామాలలో ఫామ్ ఫౌండ్ నిర్మాణాలను చేపట్టాలని దాని ద్వారా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు కావున రైతులు తమ బర్రెల షెడ్లతోపాటు ఫామ్ ఫౌండ్ నిర్మాణాలు చేసుకోవాలని ఆమె సూచించారు అనంతరం సింగూరు రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలను తనిఖీ చేశారు అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు పాఠశాల బాగోగులు ఎలా ఉన్నాయని విద్యా బోధన పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తున్నారా అని అంతేకాకుండా మెనూ ప్రకారం నాణ్యమైన



భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు దీంతో విద్యార్థులు తమకు నాన్యమైన విద్యతోపాటు భోజనం కూడా అందిస్తున్నారని విద్యార్థులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిబాలరాజు. అసిస్టెంట్ పీడీ రాజు ఏపీవో. సంతోష్ కుమార్. ఈసీ మహేశ్వర్ రెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్. త్రీలోక్ మరియు ఆయా గ్రామాల కార్యదర్శులు సందీప్ సుమన్. మంజ రేకర్. మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు అనురాధ మల్లేశం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు